


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM




నల్లగొండ fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 99 పేజీలు : 10+4 వెల : 6.50

# ఫస్టియర్‌లో మేడ్చల్ టాప్
## సెకండియర్‌లో ములుగు

## ఇంటర్‌లో బాలికలదే ఆధిక్యం

### ఫలితాలు విడుదల చేసిన విద్యామంత్రి సబిత

### అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రెండువారాల్లోనే

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో ఈ ఏడాది కూడా బాలికలే టాప్‌లో ఉన్నారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణతా శాతం ఎక్కువగా ఉంది. ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలను విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్, సీఈవో జయప్రదబాయి, జాయింట్ సెక్రటరీ (ఎగ్జామ్స్) వై శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ(అడ్మినిస్ట్రేషన్) భీంసింగ్, జాయింట్ సెక్రటరీ(అకడమిక్స్) వసుంధర, సీజీజీ డైరక్టర్ జనరల్ రాజేంద్ర నిమ్జే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో 61.68 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ద్వితీయ సంవత్సరంలో 63.49 శాతం మంది పాసయ్యారు. రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు 9,48,153 మంది హాజరయ్యారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. 26000 మంది ఇన్విజిలేటర్లను పరీక్షలకు వినియోగించారు. జవాబు పత్రాల మూల్యాంకనంను 15 కేంద్రాల్లో 13000 మందితో నిర్వహించారు. జూన్ 4 నుంచి ఇంటర్ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను రెండు సెషన్స్‌లలో నిర్వహించనున్నట్టు తెలిపారు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఈ నెల 10 నుంచి 16లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ≫2


మంగళవారం హైదరాబాద్‌లో ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి సబిత

## నేడు టెన్త్ ఫలితాలు 2లో

## నదిలో పడిన ప్రైవేటుబస్సు

### మధ్య ప్రదేశ్‌లో విషాదం

### 22 మంది మృతి, 20మందికిపైగా గాయాలు

**ఇండోర్, మే 9:** మధ్యప్రదేశ్‌లో ఘోరమైన రోడ్డుప్రమాదం జరిగింది. ఖర్గోన్ జిల్లాలోని ఓ నదీ వంతెనపైనుంచి ప్రైవేటు బస్సు ఒకటి అదుపు తప్పి నదిలో పడింది. ఈ ≫2





## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టు 5లో

## నేటి నుంచి ఎంసెట్ పరీక్షలు

### నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్న నిబంధన

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 పరీక్షలు నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. 14 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. అయితే నేడు(బుధవారం), రేపు(గురువారం)అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో ≫2

## యధావిధిగా పంచాయతీ కార్యదర్శుల సమ్మె 2లో

## సిఎం కెసిఆర్ ముఖ్య సలహాదారుగా సోమేశ్ 3లో

# 'ఉగ్ర' కలకలం!

### హైదరాబాద్‌లో ఐదుగురు, భోపాల్‌లో 11 మంది అరెస్టు

### పట్టుబడిన వారంతా హెచ్‌యుటి మద్దతుదారులే

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్రకలకలం రేగింది. తెలంగాణరాష్ట్రం ఏర్పాటయ్యాక రెండవసారి హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు వెలుగు చూశాయి. హైదరాబాద్‌లో పాటు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన టెర్రరిస్టులు కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, యువతను జిహాదీ వైపు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర నిఘా వర్గాలు అందించిన సమాచారంతో మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిస్టు వింగ్ (ఎటిఎస్), తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ పోలీసులు శివార్లలోని జగద్గిరిగుట్టతో పాటు నగరంలోని దక్షిణ, పశ్చిమ మండల పరిధుల్లో దాడులు నిర్వహించి ఐదుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. ఇదే సమయంలో భోపాల్‌లో అక్కడి ఎటిఎస్ పోలీసులు దాడులు చేసి ఇదే సంస్థకు చెందిన మరో 11 మందిని అరెస్టు చేశారు. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ వారిలో మధ్య మండలంలోని ఓ రాజకీయ నేతకు చెందిన వైద్య కళాశాలలో హెచ్ఓడిగా వున్న మహమ్మద్ సలీంతో పాటు దక్షిణ మండల పరిధిలో డెంటిస్ట్‌గా వున్న షేక్ జునైద్, మరో బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్న అబ్దుల్ రహమాన్, రోజువారి ≫2



## బిజెపి, కాంగ్రెస్‌కు అగ్ని పరీక్ష నేడే

### పోలింగ్‌కు కర్ణాటక రెడీ

**బెంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలవరకూ పోలింగ్‌నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లుచేసారు. 224 స్థానాలకుగాను ఒకే విడతలో బుధవారం పోలింగ్ జరుగుతుంది. గతంలో 113 స్థానాలు గెలిచిన పార్టీ అధికారంకోసం మరోసారి పట్టుబిగిస్తోంది. ఇప్పటికే ఎన్నికల పోలింగ్‌కుసంబంధించి అన్ని రకాల ఏర్పాట్లుపూర్తిచేసిన యంత్రాంగం ఇవిఎంలను పోలింగ్‌కేంద్రాలకు తరలించారు. బెంగళూరులోని ప్యాలెస్ రోడ్డులోని పోలింగ్‌కేంద్రాల్లో ముఖగుర్తింపును సైతం అమలుచేస్తున్నారు. మొత్తం 5.21 కోట్లమంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 2.59కోట్లమంది మహిళా ఓటర్లు కాగా 2.62 కోట్ల మంది పురుషులున్నారు. కర్ణాటకలో తొలిసారి 9.17 లక్షలమంది ఈసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58,282 పోలింగ్‌స్టేషన్లను సిద్ధంచేసింది. వీటిలో 1320 ≫2

## కన్నడ ఎన్నికలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్ 7లో



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Maruti Suzuki Subscribe is available in Hyderabad only. Above offer is valid till 31st May 2023.



కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న సిఎం బొమ్మై, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జోషి, మాజీ సిఎంలు యెడ్యూరప్ప, షెట్టర్, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు, శివకుమార్

# పోలింగ్ ప్రశాంతం

≫ వారంతా ఓటు హక్కువినియోగించుకున్నారు. చివరకు బరిలో 2615 మంది అభ్యర్థులునిలిచారు. ఓటర్లలో 2,67,28,053 మందిపురుషులు, 2,64,00,074 మంది మహిళలున్నారు. 4927 మంది ఇతరులున్నారు.పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 2430 మంది పురుషులు, 184 మంది మహిళలు ఉన్నారు. మరొకరు హిజ్రాకూడా పోటీలో నిలిచారు. మొత్తం 11,71,558 మంది యువ ఓటర్లు ఉంటే 5,71,281 మంది దివ్యాంగులున్నారు. 12,15,920 మంది 80ఏళ్లకుపైబడిన వారు కూడా ఉన్నారు. కెపిసిసి చీఫ్ డికె శివకుమార్, కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్‌జోషి,మాజీ సిఎం బిఎస్ యెడియూరప్ప, డివ ఇసదానంద గౌడ, కాంగ్రెస్ వైపునుంచి మాజీ సిఎం సిద్ధరామయ్య, జగదీష్ షెట్టార్, ఐటి రంగ నిపుణులు ఎన్ఆర్ నారాయణమూర్తి, ఆయన భార్య సుధామూర్తిలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా పోలింగ్‌కు సంబంధించి అనేకచోట్ల అర్ధరాత్రివేళల్లో బిజెపి కార్యకర్తలు ఓటర్లకు డబ్బులు పంచుతుండగా విడియోచిత్రీకరించి మరీ అరెస్టుచేసారు. గంగావతి, బళ్లారి రూరల్ నియోజకవర్గాల్లో అధికార విపక్షాలమధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసి ఉద్రిక్తతలకు తావిచ్చిఇంది. చిట్టాపూర్‌నియోజకవర్గంలో ఒక మహిళ ఓటును బోగస్ ఓటరు ప్రత్యర్థికి ఓటుచేసాడన్న ఫిర్యాదులపై విచారణజరిపి పోలింగ్ అధికారిని మార్చివేసారు. ప్రధాని మోడీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, కర్ణాటక ఓటర్లకు సందేశం ఇస్తూ విడియో విడుదలచేసారని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులుచేసింది. కాగా పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 50శాతానికి చేరింది. రామనగర నియోజకవర్గంలోనే 63.36శాతం పోలింగ్ అత్యధికంగా నమోదయింది. బెంగళూరు నగరంలో మాత్రం 40.28శాతంగా ఉందని ఎన్నికల అధికారులు చెప్పారు. కొన్ని చోట్ల మధ్యాహ్నం మూడు గంటలు దాటేసరికి 52.03శాతం పోలింగ్‌నమోదయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

**ఎన్నికల అధికారిపై దాడి 23 మంది అరెస్టు**

ఇదిలా ఉంటే విజయపుర జిల్లాలోని మాసాబినాలా గ్రామంలో ఎన్నికల విదులకు వెళుతున్న వాహనాన్ని అడ్డగించి దౌర్జన్యానికి దిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈవిఎంలను తీసుకువెళుతున్న వాహనాన్ని అడ్డగించి పోలింగ్ అధికారిపై చేయిచేసుకున్నారని బ్యాలట్ యూనిట్లను ధ్వంసంచేసారని పోలీసులకు ఫిర్యాదుచేయడంతో హుటాహుటిన వెళ్లిన పోలీస్ బృందాలు 23 మందిని అరెస్టుచేసారు. ఈమేరకు నివేదికను ఎన్నికల కమిషన్‌కుకూడా పంపించారు. గ్రామస్తులు ఇవిఎంలు తీసుకువెళుతున్న సెక్షన్ ఆఫీసర్ వాహనాన్ని అడ్డగించి రెండు బ్యాలట్ యూనిట్లను ధ్వంసంచేసారని, మరో మూడు వివిపాట్‌లు కూడా ఉన్నాయని ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పద్మనాభనగర్ నియోజకవర్గంలో కొందరు యువకులు కర్రలు, రాడ్లతో వారి రాజకీయ ప్రత్యర్థులపై దాడికి దిగారు. పాపయ్య గార్డెన్‌లోని పోలింగ్‌బూత్‌లో ప్రత్యర్థులపై దాడిచేసారు. యువకులు వీరంగంచేయడంతో ఓటువేసేందుకు క్యూలో నిలుచున్న కొందరు మహిళలు కూడా గాయపడ్డారు. బళ్లారి జిల్లాలోని సంజీవరాయనకోటే వద్ద కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు తీవ్రస్థాయి ఘర్షణకు దిగితే పోలీసులు చెల్లాచెదురుచేసారు.

# ఏపిలో ఇంటి అద్దె అలవెన్స్ పెంపు

**విజయవాడ, మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం జగన్ మంచి కబురు తెలిపారు.సుదీర్ఘకాలం నుంచి వారు డిమాండ్ చేస్తున్నట్లుగానే జిల్లా హెడ్ క్వార్టర్‌లో పనిచేసే ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు (హెచ్‌ఆర్‌ఏ)ను పెంచారు.ఆ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్ల పార్వతీపురం, పాడేరు, అమలాపురం, బాపట్ల, రాజమండ్రి,భీమవరం,నరసరావుపేట, పుట్టపర్తి, రాయచోటిల్లో ఉద్యోగులకు కుడా పెంచిన హెచ్‌ఆర్‌ఏ వర్తింపచేయనున్నారు. పెంచి హెచ్‌ఆర్‌ఏ ఇకపై 16శాతం ఉంటుంది. ఇప్పటి వరకు 12శాతం మాత్రమే హెచ్‌ఆర్‌ఏ ఇస్తున్నారు.గత కొంత కాలం నుంచి ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతున్నారు.అయితే ఈనెల 1 నుంచి డిమాండ్లన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రి వర్గ ఉపసంఘం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2020 జనవరి నుంచి ఇవ్వాల్సిన డీఏను 2.73శాతం మంజూరు చేసింది.ఇందుకు సంబంధించిన జీవోను జారీ చేసింది.ఇదే రీతిలో పలు సమస్యలను పరిష్కరిస్త వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరిస్తున్న విషయంలో కొన్ని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుంటే, మరి కొన్ని ఉద్యోగ సంఘాలు దశల వారిగా ఆందోళన చేస్తున్నాయి.తమ సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ, ఉత్తర్వులు జారీ అయినప్పుడే ఆందోళన విరమిస్తాయని ప్రకటించాయి.

# కాంగ్రెస్‌కే కన్నడిగుల మొగ్గు?

≫ రెండోస్థానంలో నిలిచింది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లు ఈ పోలింగ్ సరళి స్పష్టంచేస్తోంది. 40 రోజులుగా కొనసాగిన హోరా హోరీప్రచారంలో రెండు జాతీయ పార్టీలు ఓ ప్రాంతీయ పార్టీ అగ్రనేతలు సుడిగాలిపర్యటనలు రోడ్‌షోలునిర్వహించారు. మొత్తం 224 నియోజకవర్గాల్లో 2615 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలో కాంగ్రెస్‌పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి. అధికారంలోకి రావాలంటే మ్యాజిక్‌ఫిగర్ ఏపార్టీకయినా 113 స్థానాలు అవసరం అవుతాయి. వివిధ సంస్థలునిర్వహించిన సర్వేలు అన్నింటిలోనూ కూడా కాంగ్రెస్ పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి.

# 13 ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** 10వ తరగతి వార్షిక పరీక్షల్లో జీరో ఫలితాలతోపాటు.. 100శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఉన్నాయి.రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో జీరో ఫలితాలతోపాటు.. 100శాతం ఫలితాలు కూడా వచ్చాయి. అయితే జీరో ఉత్తీర్ణత పాఠశాలలు ఇటు ప్రభుత్వంతోపాటు.. అటు ప్రైవేటులోనూ ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జీరో ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు మొత్తం 25 ఉన్నాయి. వాటిలో 13 ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. 3ఎయిడెడ్ స్కూల్స్.. 13ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. 9 జిల్లా పరిషత్ స్కూల్స్ ఉన్నాయి. ఇక 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు రాష్ట్రంలో 2793 ఉన్నాయి. వాటిలో ఎయిడెడ్ స్కూల్స్ 16, ఆశ్రమ పాఠశాలలు 38, బీసీ గురుకులాల్లో 89, కేజీబీవీల్లో 91, మోడల్ స్కూల్స్‌లో 38, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 21, మైనారిటీ గురుకులాల్లో 55, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 73, గిరిజన గురుకులాల్లో 24, ప్రైవేటు స్కూల్స్‌లో 1410, ప్రభుత్వ పాఠశాలలు 23, జిల్లా పరిషత్ పాఠశాలలు 915 ఉన్నాయి.

**మీడియంల వారీగా ఉత్తీర్ణత:** మీడియం వారిగా చూస్తే తెలుగు- 72.58 శాతం, ఇంగ్లీష్ - 90.50 శాతం, ఉర్దూ - 73.45 శాతం, ఇతర మీడియాల వారు 94.39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**సబ్జెక్టుల వారీగా:** సబ్జెక్టుల వారిగా చూస్తే ఫస్ట్‌లాంగ్వేజ్ -98.17 శాతం, సెకండ్‌లాంగ్వేజ్ -99.70 శాతం, థర్డ్‌లాంగ్వేజ్ - 98.45 శాతం, గణితం - 91.65 శాతం, జనరల్ సైన్స్- 93.91 శాతం, సోషల్ స్టడీస్ - 98.83 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# బాలికలే టాప్

≫ ఏప్రిల్ 3 నుంచి 13 వరకు వార్షిక పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 11,458 పాఠశాలల నుంచి 5,04,398 మంది దరఖాస్తు చేసుకున్నారని.. వారిలో 4,91,862 మంది హాజరయ్యారని మంత్రి తెలిపారు. పరీక్షలకు హాజరైన వారిలో రెగ్యులర్ విద్యార్థులు 4,84,370 మంది ఉండగా.. వారిలో 4,19,460 మంది పాసయ్యారని చెప్పారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలికలు 88.53 శాతం మంది.. బాలురు 84.68 శాతం మంది పాసైనట్టు తెలిపారు.

ప్రైవేటు విద్యార్థులు 7492 మంది హాజరు కాగా వారిలో 3335 మంది ఉత్తీర్ణత సాధించారని.. వీరిలో బాలికలు 47.73 శాతం కాగా.. బాలురు 43.06 శాతం ఉన్నారని చెప్పారు. జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

ఫెయిలైన విద్యార్థులు రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 2793 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించారని.. 25 స్కూల్స్‌లో జీరో పాస్ పర్సంటేజ్ వచ్చినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవగా.. సిద్ధిపేట జిల్లా రెండో స్థానంలో ఉంది. వికారాబాద్ చివరి స్థానంలో ఉందన్నారు.

**ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు కలచి వేస్తున్నాయి: మంత్రి సబిత**

ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వార్తలను చూస్తుంటే మనసు కలచి వేస్తోందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి గద్గద స్వరంతో చెప్పారు. తొందరపడి అటువంటి నిర్ణయం తీసుకోవద్దని పిల్లలకు సూచించారు. భవిష్యత్ చాలా ఉందని.. ఇటువంటి నిర్ణయాలు తీసుకునే ముందు మిమ్మల్ని కని, పెంచి, ఇంత పెద్దచేసిన మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించుకోవాలని మంత్రి సూచించారు. టెన్త్‌లో ఫెయిలైన విద్యార్థులను గుర్తించి వెంటనే వారిని అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకుతోడుగా ఉండి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీపరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా వారిని తయారు చేయాలని మంత్రి సబిత సూచించారు. ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలల్లోని విద్యార్థులు కూడా గురుకుల స్థాయికి తీసుకుని వెళ్లేలా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని మంత్రి సబిత సూచించారు.

# ఇక కేంద్రం వంతు!

≫ తొమ్మిదేళ్లుగా ఉన్న 66:34 నిష్పత్తిని కొనసాగించాలని ఏపీ కోరింది. ఆ నిష్పత్తికి ప్రాతిపదిక ఉందని వాదించింది. ట్రిబ్యునల్ తప్ప కేటాయింపులు మార్చే అధికారం ఎవరికీ లేదని పేర్కొంది. తమకు ఈ నిష్పత్తి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని తెలంగాణ ప్రతివాదన చేసింది. తాత్కాలిక కేటాయింపును గత ఏడాది కూడా తాము వ్యతిరేకించినట్లు తెలిపింది. కల్వకుర్తి,నెట్టెంపాడు,ఎస్ఎల్‌బీసీ కలిపితే 105 టిఎంసీలు వస్తుందని... మొత్తంగా తమకు 811 టిఎంసీల్లో సగం వాటా కావాల్సిందేనని తెలిపింది. అయితే ఎప్పటికప్పుడు అవసరాల ఆధారంగా త్రిసభ్య కమిటీ ద్వారా నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేస్తూ వాటా తేల్చే అంశాన్ని కేంద్రల జలశక్తిశాఖకు నివేదించాలని బోర్డు నిర్ణయించింది. సుంకిశాల ఇన్‌టేక్ వెల్‌కు తమ కేటాయింపుల్లో నుంచే నీటిని తీసుకుంటామని,దీనిపై ఏపీ అభ్యంతరాలు తగవని తెలంగాణ పేర్కొంది. అందుకు సంబంధించిన డిపిఆర్, తదితరాలు ఇవ్వాలని కెఆర్ఎంబీ సూచించింది. కల్వకుర్తి ఎత్తిపోతలకు అదనంగా కేటాయించిన 15 టిఎంసీలపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు గతంలో ఇచ్చిన తప్పుడు నివేదిక కారణంగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారని వివరించింది. అభ్యంతరాలను కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు... ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

జల విద్యుత్ ఉత్పత్తి,పోలవరం నుంచి గోదావరి జలాల మళ్లింపుతో ఎగువన ఇవ్వాల్సిన 45టిఎంసీల కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించాయి. విభజన చట్టం ప్రకారం బోర్డును తరలించాల్సి ఉందని, విశాఖలో ఉచితంగా కార్యాలయం వసతి కోసం ఓ ప్రభుత్వ భవనాన్ని గుర్తించినట్లు ఏపీ అధికారులు తెలిపారు.

బోర్డు తరఫున వచ్చి పరిశీలిస్తే త్వరలోనే తరలింపు సాధ్యమవుతుందన్నారు. ఇదిలా ఉండగా, కృష్ణా జలాలలో నీటి కేటాయింపులు 66:34 శాతం వాటాకు ఒప్పుకునేది లేదని తెలంగాణ నీటిపారుదల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ మరోసారి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఉండాలని, కేంద్ర విభజన చట్టం ప్రకారం నడుచుకోవాలని కేంద్ర జల్‌శక్తి శాఖ చెబోతుందని, కచ్చితంగా ప్రత్యేక ట్రిబ్యునల్ ఉండాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# సెప్టెంబరు 17న కాంగ్రెస్ మేనిఫెస్టో

≫ అవినీతిపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఫర్ ఇంటర్నేషనల్ పాలసీ తీసుకుని వస్తామన్నారు. ప్రభుత్వ కాలం ఉన్నది ఆరు నెలలు, సోమేష్‌కుమార్‌ను కెసిఆర్ మూడు సంవత్సరాలు ఎలా నియమిస్తారనిన ప్రశ్నించారు. సలహాదారుకు కేబినెట్ హోదా ఇవ్వడానికి అవకాశం లేదన్నారు. 15శాతం మించి కేబినెట్ హోదా ఇవ్వడానికి అవకాశం లేదన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 138682
2nd Prize Rs.7000/- 94839
3rd Prize Rs.3500/-
02124 06627 23604 46382 52556
58590 68373 83189 88684 93902
4th Prize Rs.200/-
1347 1527 2142 3057 3745 3819 5017
5307 7302 9097
5th Prize Rs.100/-
0248 0848 3028 4689 5136 6241 6467
8547 8914 9994
6th Prize Rs.50/-
0010 1621 3797 4751 5914 7784 8891
0199 1637 3857 4826 5952 7790 9019
0251 1698 3880 4914 6011 7795 9100
0315 1782 3956 5031 6099 7802 9287
0359 1804 3991 5078 6379 7961 9355
0635 1810 4085 5103 6447 8027 9584
0805 2156 4086 5179 6454 8091 9611
0946 2158 4110 5189 6529 8213 9727
1106 2270 4288 5191 6531 8242 9866
1248 2466 4435 5250 6708 8249 9937
1336 2529 4581 5551 6791 8352
1349 2670 4582 5567 6843 8357
1400 2989 4636 5572 7145 8553
1429 3212 4665 5716 7239 8671
1511 3242 4704 5813 7377 8872

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 494268
2nd Prize Rs.7000/- 12537
3rd Prize Rs.3500/-
06959 17196 27433 36844 40135
40611 64806 75189 83654 95954
4th Prize Rs.200/-
0658 1503 1692 2580 2793 3669 4392
5472 5787 8741
5th Prize Rs.100/-
0999 1306 2449 3836 4344 5385 6339
6791 6977 7519
6th Prize Rs.50/-
0087 1795 3472 4730 6246 7744 9360
0432 1824 3502 5026 6418 7916 9394
0464 1961 3574 5039 6616 8214 9419
0492 2064 3695 5145 6626 8409 9435
0531 2117 3839 5149 6720 8435 9527
0655 2250 3854 5168 6980 8522 9562
0797 2453 4028 5255 7152 8659 9699
0889 2639 4282 5398 7239 8797 9874
1077 2689 4284 5446 7250 8923 9890
1285 2811 4312 5718 7256 9014 9914
1392 2838 4436 5726 7335 9018
1510 2888 4446 5881 7349 9045
1534 2890 4559 5951 7547 9295
1594 3183 4692 5964 7631 9324
1712 3413 4716 6159 7691 9353

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 685326
2nd Prize Rs.7000/- 23788
3rd Prize Rs.3500/-
10340 17260 20125 26550 46136
55988 56269 56409 75719 97236
4th Prize Rs.200/-
1575 1651 4184 5076 6264 6648 7920
8954 9432 9893
5th Prize Rs.100/-
0072 0629 0828 0830 1329 1376 1664
1809 2445 6767
6th Prize Rs.50/-
0080 1752 3989 4850 6321 7775 8905
0260 1821 4047 4971 6463 7843 8914
0298 2069 4050 5019 6526 7846 8981
0458 2076 4213 5278 6675 7887 9051
0501 2270 4224 5319 6827 8015 9384
0513 2518 4227 5334 6887 8017 9587
0536 2553 4252 5383 6978 8142 9836
0696 2662 4360 5781 6993 8185 9849
0819 2733 4438 5784 7323 8271 9944
0893 3048 4497 5928 7324 8309 9963
0971 3094 4501 5976 7366 8315
1140 3162 4554 6071 7451 8485
1701 3255 4577 6082 7524 8568
1728 3542 4713 6135 7597 8593
1739 3889 4784 6315 7673 8881

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 353295
2nd Prize Rs.7000/- 17232
3rd Prize Rs.3500/-
01057 01723 13039 42385 44084
49561 56817 56859 61008 76609
4th Prize Rs.200/-
0978 1224 1609 2389 3086 3314 5580
5763 6795 9220
5th Prize Rs.100/-
1758 3160 3822 5245 5524 5546 6478
7205 7568 9159
6th Prize Rs.50/-
0064 2234 3389 4575 5866 7375 8918
0181 2307 3418 4613 5984 7540 9125
0696 2343 3457 4641 6143 7576 9217
0704 2430 3531 4784 6377 8242 9278
0781 2488 3634 4791 6555 8293 9475
0921 2711 3953 4871 6577 8402 9529
1236 2755 4027 4873 6796 8421 9669
1482 2807 4110 4975 6868 8482 9760
1570 2996 4176 5113 6982 8494 9773
1619 3017 4191 5161 7061 8547 9972
1725 3136 4200 5251 7197 8563
1776 3138 4281 5350 7226 8662
1818 3158 4320 5593 7286 8689
1839 3237 4508 5603 7314 8771
1875 3250 4562 5731 7368 8837

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 589174
2nd Prize Rs.7000/- 86415
3rd Prize Rs.3500/-
06270 12816 36604 39924 55620
59326 74423 78383 82884 92719
4th Prize Rs.200/-
0014 1789 3055 3507 3610 5306 5857
6069 7855 8704
5th Prize Rs.100/-
1162 2360 2821 3442 3718 3939 6856
7024 7715 7993
6th Prize Rs.50/-
0108 1598 2515 4370 5684 7169 8549
0162 1611 2552 4593 5753 7349 8709
0473 1704 2696 4598 5881 7560 8749
0519 1713 2882 4618 5965 7719 8840
0553 1770 2892 4850 6103 7814 9164
0569 1916 3032 4955 6117 8105 9489
0582 1936 3079 5057 6135 8119 9504
0628 1957 3138 5096 6143 8187 9684
0765 1980 3412 5239 6202 8276 9804
0898 2156 3558 5274 6278 8312 9992
1072 2194 3642 5297 6342 8314
1201 2309 3886 5449 6893 8317
1224 2341 4070 5502 7099 8344
1289 2395 4175 5573 7116 8356
1534 2407 4242 5645 7144 8390

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 864649
2nd Prize Rs.7000/- 49771
3rd Prize Rs.3500/-
05593 27653 30528 32691 35492
46273 60277 60318 61151 91404
4th Prize Rs.200/-
0333 1678 2335 5670 6016 6509 7969
8856 9287 9930
5th Prize Rs.100/-
0713 2887 4847 5434 5604 5972 6267
6295 7286 9604
6th Prize Rs.50/-
0001 2209 3520 4771 6093 7853 9013
0095 2407 3521 4867 6106 7860 9101
0136 2470 3668 4886 6374 8178 9235
0823 2534 3687 4995 6483 8432 9392
0993 2683 3691 4998 6522 8454 9447
1209 2891 3783 5013 6613 8478 9495
1213 2964 3966 5124 7081 8496 9514
1355 2975 4150 5206 7098 8634 9596
1393 3040 4184 5284 7196 8649 9694
1460 3043 4478 5369 7222 8655 9816
1629 3097 4518 5464 7318 8662
1641 3155 4523 5502 7457 8770
1776 3169 4538 5582 7475 8965
1972 3425 4610 5854 7553 8970
2083 3432 4662 5983 7804 9012

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 166148
2nd Prize Rs.7000/- 99311
3rd Prize Rs.3500/-
08566 12157 39190 55005 60958
70740 76957 79273 91445 96512
4th Prize Rs.200/-
0150 1832 2749 3890 4570 6023 6579
7389 7542 9352
5th Prize Rs.100/-
0704 1541 2184 4192 5142 5290 5615
8440 8780 9983
6th Prize Rs.50/-
0162 1667 2490 4402 5502 6847 9008
0207 1669 2761 4445 5799 6969 9115
0363 1674 2811 4461 5810 7049 9136
0488 1770 2920 4500 5856 7095 9204
0565 1906 2993 4507 5862 7300 9246
0833 1919 3356 4551 6012 7490 9296
0840 1936 3401 4599 6053 7769 9331
0906 1951 3821 4888 6265 7808 9456
0917 2023 3837 4903 6285 8031 9745
1084 2024 3992 5100 6375 8120 9777
1140 2107 4011 5182 6384 8377
1170 2229 4049 5282 6457 8379
1339 2248 4135 5356 6559 8416
1409 2355 4205 5378 6619 8737
1493 2382 4309 5488 6828 8738

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 499838
2nd Prize Rs.7000/- 51103
3rd Prize Rs.3500/-
08829 11335 22841 32549 54146
64024 64045 73746 82097 89280
4th Prize Rs.200/-
1809 1889 2075 3697 4743 5839 6434
6621 7077 7210
5th Prize Rs.100/-
0045 1067 1888 2744 5066 5109 5616
6042 8993 9353
6th Prize Rs.50/-
0017 1317 3236 5037 7081 7695 9020
0121 1605 3351 5266 7344 7699 9038
0214 1685 3425 5369 7352 7744 9098
0227 2073 3449 5739 7374 7950 9204
0259 2236 3565 5752 7376 8083 9267
0661 2284 3749 5831 7398 8157 9269
0663 2445 3758 5876 7436 8198 9324
0743 2460 3787 6032 7440 8318 9725
0770 2671 3831 6301 7535 8376 9760
0797 2698 3949 6312 7543 8541 9777
1101 2731 3968 6576 7580 8585
1187 2753 4264 6642 7605 8828
1204 2811 4521 6728 7612 8963
1206 3216 4663 7048 7630 8999
1217 3220 4770 7073 7646 9011

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 165838
2nd Prize Rs.7000/- 62524
3rd Prize Rs.3500/-
03394 09022 11691 15258 18405
19029 45913 61535 87303 97085
4th Prize Rs.200/-
3422 5470 6563 7144 8402 8578 8742
9303 9436 9760
5th Prize Rs.100/-
1799 3024 3721 4911 5651 6215 8123
8305 8429 9922
6th Prize Rs.50/-
0214 2010 3358 4981 6534 7873 9406
0224 2025 3410 5012 6623 7919 9423
0523 2105 3432 5171 6697 7979 9473
0564 2264 3534 5301 6700 8238 9573
0791 2305 3802 5348 6871 8277 9641
0991 2357 4062 5387 6999 8290 9851
1181 2401 4071 5468 7095 8359 9868
1207 2410 4263 5613 7183 8503 9932
1264 2466 4293 5848 7408 8712 9941
1480 2545 4363 5995 7429 8733 9950
1533 2706 4367 6113 7435 8793
1565 2833 4594 6250 7481 8841
1627 2878 4851 6389 7638 9203
1769 2887 4872 6407 7649 9223
1879 3072 4953 6514 7709 9224

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 246619
2nd Prize Rs.7000/- 65406
3rd Prize Rs.3500/-
13227 24318 24345 25312 50474
73652 75246 80789 84192 97460
4th Prize Rs.200/-
0183 1296 3061 5758 5986 6775 6887
7409 8572 9159
5th Prize Rs.100/-
0034 0111 0823 1003 1036 4189 4733
6857 7012 7275
6th Prize Rs.50/-
0018 1743 3150 4246 5597 6839 9398
0187 1950 3202 4417 5732 7018 9428
0273 1959 3239 4436 5757 7249 9458
0303 1995 3330 4486 5788 7483 9529
0689 2082 3364 4541 5838 7765 9552
0713 2231 3408 4564 5848 8000 9601
0732 2410 3443 4662 5949 8111 9646
0756 2476 3572 4705 6093 8115 9681
1002 2480 3725 4732 6095 8121 9735
1050 2656 3739 4750 6199 8199 9942
1181 2757 3774 4786 6440 8474
1594 2787 3848 4868 6441 8557
1664 2803 4062 4887 6574 8562
1700 2955 4108 5233 6683 8570
1737 3058 4156 5423 6826 9294

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 514238
2nd Prize Rs.7000/- 47632
3rd Prize Rs.3500/-
14745 25619 36473 36930 58132
69226 71373 82134 82605 93547
4th Prize Rs.200/-
0343 1721 1828 1961 2612 2667 5475
5951 6515 9068
5th Prize Rs.100/-
0217 0332 1100 1660 2755 2775 5076
7108 8298 8954
6th Prize Rs.50/-
0004 1612 3715 4632 6041 7304 9166
0145 1987 3818 4683 6205 7465 9307
0233 2172 3829 4826 6238 7773 9332
0297 2178 3831 4972 6301 7811 9432
0509 2510 3869 4973 6328 7815 9499
0548 2512 4100 4998 6364 7825 9563
0662 2525 4173 5145 6403 7922 9628
0696 2736 4204 5395 6416 7969 9761
0749 2749 4261 5555 6448 8016 9828
1226 2930 4289 5679 6828 8024 9852
1255 2976 4353 5824 6962 8308
1352 3061 4436 5890 7019 8415
1371 3184 4459 5922 7180 8806
1512 3214 4505 6007 7206 8821
1550 3692 4580 6027 7253 8864

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 681460
2nd Prize Rs.7000/- 46106
3rd Prize Rs.3500/-
13748 24324 35119 46419 46662
57549 68641 79306 81291 92231
4th Prize Rs.200/-
1217 1989 2074 4163 4407 5993 6948
9512 9835 9855
5th Prize Rs.100/-
0628 1996 3034 3599 4305 5878 7074
8926 8940 9832
6th Prize Rs.50/-
0029 1461 2570 4702 6166 7761 9080
0089 1535 2591 4764 6787 7764 9184
0091 1647 2648 4796 6806 7903 9187
0235 1697 2743 4925 6867 7946 9327
0313 1824 2809 4940 6898 8089 9546
0435 1836 2841 5248 7030 8093 9599
0479 1899 3357 5341 7075 8167 9859
0750 2043 3594 5415 7196 8235 9870
0856 2069 3657 5552 7270 8463 9996
0896 2185 3943 5686 7336 8621 9997
0954 2207 4171 5755 7377 8645
1213 2219 4427 5842 7401 8897
1248 2509 4458 5914 7643 8935
1391 2512 4646 5964 7738 9024
1395 2528 4686 6124 7741 9036

## వారం - వర్జ్యం

**11-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
షష్ఠి మ.12-58; ఉత్తరాషాఢ సా.04-15
వర్జ్యం రా.07-58 ల 09-27
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** రుణాలు లభిస్తాయి. సంతాన సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచన లున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విలాస వంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. సమస్యలు పరిష్కారం.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మొదలైన ఎంసెట్..

≫ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన పరీక్షలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఒక కేంద్రంలో పరిశీలించారు. ఎంసెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరును తీసుకున్నారు. కొన్ని చోట్ల నిమిషం ఆలస్యంతో విద్యార్థులు రావడంతో అధికారులు వారిని పరీక్షకు అనుమతించక పోవడంతో.. ఏడ్చుకుంటూ వెనుతిరిగారు. అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షను నేడు కూడా కొనసాగించనున్నట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించనున్నారు. విద్యార్థులు ఆలస్యం కాకుండా త్వరగా పరీక్ష కేంద్రాలకు వచ్చేలా చూసుకోవాలన్నారు.

# 'పంచాయతి' సమ్మె

≫ ప్రకటిస్తుంది. తెలంగాణ నూతన పంచాయతీరాజ్ చట్టం గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శులు నియమించింది. 2019 సప్రిల్ 12న 9355 మందిని నియమించారు. మొదట 3సంవత్సరాల ప్రొబేషనరీ పిరియడ్‌గా టైమ్ విధించారు. ఆ తరువాత మరోక యేదాది పెంచుతున్నట్లు, ఆ తరువాత క్రమబద్దీకరణ చేస్తామని సిఎం అసెంబ్లీలో ప్రకటించారు. ఈ యేదాది ఆ సమయం కూడా పూర్తికావడంతో తమను క్రమబద్దీకరణ చేయాలని సమ్మెకు దిగారు. అయితే తమను క్రమబద్దీకరణ చేసే వరకు విధుల్లోకి చేరేది లేదని స్పష్టం చేస్తూ సమ్మెను కొనసాగిస్తున్నారు.

# 'ఉగ్ర' అడ్డాగా హైదరాబాద్!

≫ కార్యదర్శులంతా కష్టపడి పరీక్ష రాసి ఉద్యోగం తెచ్చుకున్నారన్నారు. న్యాయ బద్దమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. కరీంగనర్ పోలీసు కమిషనర్ సమ్మె చేస్తుంటే పోలీసులు బెదిరిస్తున్నారన్నారు. టెంట్ వేయనీయకుండా అరెస్టు చేస్తాం, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని, సిపి సంగతి చూస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు చేసి పోరాటాలను మరవద్దన్నారు.

ఓఆర్ఆర్ 30 సంవత్సరాల లీజుపై అవినీతి లేదు, సిబిఐ విచారణకు సిద్దమన్న సుధీర్‌రెడ్డి వాఖ్యలపై మాట్లాడారు. దమ్ముంటే సిబిఐ విచారణ జరపాలని ప్రభుత్వానిక ఇలేఖ రాయాలన్నారు. చిత్తశుద్ది ఉంటే నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని, ఈ సారి ఫెయిల్ అయితే వచ్చేసారి ఎందుకు పాస్ కాకూడదనే పట్టుదలతో ముందుకు పోవాలని సూచించారు.

## ప్రమాద స్థలాలను పరిశీలించిన ఎస్ఐ లోకేష్

*మునగాల, మే 10 (ప్రభాతవార్త)*



మండలంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై గల రోడ్డు ప్రమాద స్థలాలను ఎస్ఐ లోకేష్ యాదవ్ బుధవారం పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ప్రమాద స్థలాల్లో నివారణ చర్యల్లో భాగంగా ఆకుపాముల, ముకుందాపురం వద్ద ప్రమాద స్థలాలను పరిశీలించారు. ఆకుపాముల వద్ద జీఎంఆర్, దాతల సహకారంతో బారికేడ్లు, లైటింగ్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాలను పునఃప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల సర్పంచ్ వెంకటేశ్వర్లు, జీఎంఆర్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ జన్మదిన వేడుకలు

*మునగాల, మే 10 (ప్రభాతవార్త)*



బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ జన్మదిన వేడుకలను బుధవారం మండల పరిధిలోని రేపాల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, వికలాంగులు, వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గండు హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాముల రాఘవేందర్, పానుగోటి రంగా, సారిక పెద్దరామయ్య, రావులపెంట కిరణ్, గుండు దేవదాసు, మొగిలిచర్ల నరేష్, వాసిమేకల వెంకన్న, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా చెరువు నీటిని తరలిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

*మునగాల, మే 10 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని తాడువాయి గ్రామంలోని ఎర్ర చెరువు, ముద్దులచెరువులో నీటిని అక్రమంగా బయటకు మోటార్ల ద్వారా తోడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు భద్రరాజు కృష్ణప్రసాద్ బుధవారం మండల ఇంచార్జి తహసీల్దార్ జవహర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచెరువు, ముద్దులచెరువులలో చేపలను పట్టుకోవడం కోసం కాంట్రాక్టర్లు చెరువులో ఉన్న నీటిని అక్రమంగా మోటార్ల ద్వారా తూములను పగులకొట్టి బయటకు పంపిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. ఎండా కాలంలో తాగు నీటికి ఇబ్బంది కలగకుండా నీటి వసతి ఎర్ర చెరువు నుండి గ్రామ ప్రజలకు తాగు నీటిని అందిస్తున్న పరిస్థితి. అదే విధంగా పశువులకు తాగు నీటి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉన్నందున అక్రమంగా బయటకు పంపిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, లొడంగి మహేష్ పాల్గొన్నారు.

## వెంకట్రాంపురం మాజీ సర్పంచ్ లచ్చమ్మ మృతి బాధాకరం

*మునగాల, మే 10 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని వెంకట్రాపురం గ్రామానికి మాజీ సర్పంచ్, సిపిఎం నాయకురాలు జిల్లేపల్లి లచ్చమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు ఆమె పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ లచ్చమ్మ సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో గ్రామాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన గొప్ప మానవతావాది అన్నారు. లచ్చమ్మ మృతి గ్రామానికి తీరని లోటన్నారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, యలకా నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిణె కోటేశ్వరరావు, కోల ఉపేందర్, దొంగరి శ్రీనివాస్, బచ్చలకూరి స్వరాజ్యం, సుందరయ్య, అంది సాంబయ్య, సోమపంగు గోపి, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఉత్తీర్ణత

*నడిగూడెం, మే 10 (ప్రభాతవార్త)*

మండలంలోని రత్నవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. 11 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులైనట్లు ఆయన పేర్కొన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 78 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 77 మంది ఉత్తీర్ణులై 99 శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 91.43 శాతం, సిరిపురం ఉన్నత పాఠశాలలో 88.46 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో తెలిపారు. తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో 82.78 శాతం, కరివిరాల మోడల్ స్కూల్‌లో 77.94 శాతం ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. ఇద్దరు విద్యార్థులు 9.5 జీపిఏ సాధించినట్లు పేర్కొన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థిని డి. ప్రసన్న, సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థిని సిహెచ్. వరలక్ష్మి 9.5 జీపిఏ సాధించారన్నారు. ఫలితాలు ఆశాజనకంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. 9.5 జీపిఏ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు యలమర్తి శౌరి, ఉపాధ్యాయులు అభినందించారు.

## నర్సరీలను పరిశీలించిన ఆర్డీవో

*నడిగూడెం, మే 10 (ప్రభాతవార్త)*



మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలను బుధవారం కోదాడ ఆర్డీవో కిషోర్‌కుమార్ పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మెలో ఉన్నందున ఇంచార్జిలుగా నియమించిన కార్యదర్శులు నర్సరీలు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు నీళ్లు పోసి మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు పడగానే 9వ విడత హరితహారం ప్రారంభం కానున్నందున మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. వేణుగోపాలపురంలో హెల్త్ సబ్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బెల్లంకొండ హనుమయ్య, గండమల్ల స్వరూపా వెంకన్న, ఎంపీడీవో యర్రయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, మండల పరిషత్ సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో కట్టా శ్రీ సాయిభవాని పాఠశాల విద్యార్థుల ప్రతిభ

*కోదాడ టౌన్, మే 10 (ప్రభాతవార్త)*

తెలంగాణ ఎస్ఎస్‌సి బోర్డు బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక కట్టా శ్రీసాయిభవాని మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి తెలిపారు. 132 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 117 మంది ఉత్తీర్ణులైనట్లు ఆమె తెలిపారు. పాఠశాలకు చెందిన నక్క అక్షర 9.8, కొండ రమ్య 9.8, మద్దిశెట్టి గౌతమి 9.7 జీపిఏ సాధించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో 89 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక గ్రేడ్లు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు అభినందించారు.

## నిరుపయోగంగా నల్లా కనెక్షన్లు

*నడిగూడెం, మే 10 (ప్రభాతవార్త)*



మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నల్లా కనెక్షన్లు నిరుపయోగంగా ఉన్నాయని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో నల్లా కనెక్షన్‌లను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. కనెక్షన్‌లు ఇచ్చి నల్లాలు బిగించలేదని, కొన్ని చోట్ల నల్లా కనెక్షన్లు ఇచ్చినప్పటికీ నీళ్లు రావడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ కనెక్షన్‌ల ఏర్పాటుకు సీసీ రోడ్లను సైతం తవ్వి తిరిగి మరమ్మత్తులు చేపట్టకపోవడంతో జనం ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా సరఫరా అయ్యేలా, నల్లా కనెక్షన్లు వినియోగంలోకి వచ్చేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కష్టాలు, కన్నీళ్లకు అండగా ఎర్ర జెండా

*అనంతగిరి, మే 10 (ప్రభాతవార్త)*



పేదల కష్టాలు, కన్నీళ్లకు ఎర్ర జెండా అండగా ఉంటుందని సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. మేడే జెండా ఆవిష్కరణ సందర్భంగా మండలంలోని గోండ్రియాల గ్రామంలో ఎర్రజెండా ఎగురవేసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యాచరణ చేపట్టి ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. దేశంలో ప్రభుత్వాల అరాచకాలను ఎండగట్టేందుకు సిపిఎం సంసిద్ధం అవుతుందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీతో ప్రజలు విసిగిపోతున్నారని వారికి రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం ప్రజలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కబీర్‌సాహెబ్, లక్ష్మణరావు, మల్లేపల్లి కోటయ్య, జుట్టుకొండ వీరయ్య, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, కొండబాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన

*కోదాడ రూరల్, మే 10 (ప్రభాతవార్త)*



నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధి నిధులు రూ. 5 లక్షల నిధులతో కోదాడ పట్టణంలోని 34వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ సర్పంచ్ పార సీతయ్య, వార్డు కౌన్సిలర్ గంధం యాదగిరిలు శంఖుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి ఉత్తమ్ నిధులతో పట్టణంలో మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గంధం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుదొడ్డి ధనమూర్తి, కుడుముల లక్ష్మీనారాయణ, కాంపాటి శ్రీను, కాంపాటి పుల్లయ్య, కర్ల ఆనంద్‌బాబు, ఏర్పుల యాకూబ్, కాంపాటి రమేష్, సైదులు, వంశీ, రాము, పిడమర్తి మధు తదితరులు పాల్గొన్నారు.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# మేల్కొంటారా?

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిష్యత్ నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ పథకాలమీద పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు జీవనోపాధి, ఉద్యోగాలకల్పన, స్వయం ఉపాధిలాంటి ఎన్నోప్రకటిస్తుంటారు. అందుకోసం లక్షలాది కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు వెచ్చిస్తూనే ఉంటాయి. అయినా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకూ నిరుత్సాహం పెరిగిపోతుంది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. కానీ దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీపోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ కూలీలకు వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధాశక్తిఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. తమకో స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో, అసంతృప్తులతో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశాల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదువుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదో ఒకరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించాలని ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఇటీవల కాలంలో రాజకీయపార్టీలు యువతను ఆకర్షించేందుకు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి. కానీ ఆ వాగ్దానాలను పరిపూర్ణంగా నెరవేర్చడంలో మాత్రం విఫలమవుతున్నాయి. అందుకే హామీలపై రానురాను యువతలో అంతగా విశ్వాసం కలగడం లేదు. ఏదో ఎన్నికల కోసం, ఓట్ల కోసం ఈ ఆపదమొక్కులు మొక్కుతున్నారనే అభిప్రాయం అధికశాతం యువతలో వ్యక్తమవుతుంది. నిన్న సోమవారం కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ ఉపన్యాసం అంతా యువతను ప్రత్యర్థి పార్టీలు మోసగించాయని, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అగ్రపీఠం వేస్తామని సభాముఖంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తొలియేడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలతోపాటు నిరుద్యోగులకు నెలకు నాలుగువేల రూపాయలునిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. యేటా జూన్ రెండున అన్నిశాఖల్లోని ఖాళీల వివరాలతో క్యాలెండర్‌ను విడుదల చేసి అదే యేడాది సెప్టెంబరు 17 కల్లా ఉద్యోగాలు భర్తీ చేస్తామని సభాముఖంగా వెల్లడించారు. నిరుద్యోగులకు ఉపాధికి పదిలక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని లాంటి ఎన్నో వరాలు కురిపించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే తెలంగాణరాష్ట్రంలో పద్దెనిమిదేళ్లు నిండినప్రతి విద్యార్థినికి ఉచితంగా విద్యుత్ స్కూటర్ అందిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ హామీలన్నింటికి వేదిక మీద ఉన్న కాంగ్రెస్ నేతలందరూ బాధ్యతవహిస్తారని ఆమె సభాముఖంగా ప్రకటించారు. ఒకవేళ అధికారం వచ్చిన ఐదేళ్లలోపల పూర్తి చేయలేకపోతే తిరస్కరించాలని కూడా ఆమె ఆ వేదిక నుండే స్పష్టం చేశారు. నిరుద్యోగుల్లో కాంగ్రెస్‌పట్ల నాయకుల పట్ల విశ్వాసం కల్పించేందుకు తన ఉపన్యాసంలో శక్తిమేరకు ప్రయత్నించారు. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంఘర్షణ సభకు భారీగానే యువజనం హాజరయ్యారు. జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంక గాంధీ కాంగ్రెస్‌శ్రేణులు ఘనంగానే స్వాగతం పలికారు. రాష్ట్ర కాంగ్రెస్‌నేతలందరికీ ముక్కుతాడు వేసి ఒకచోటుకి లాగడం అసాధ్యకాదనే విషయం అందరికి తెలిసినా, ఒకరిద్దరు ముఖ్య నాయకులు తప్ప సోమవారం ప్రియాంక పర్యటనలో అది సాధ్యమైందనే చెప్పొచ్చు. ఆమె ఢిల్లీలో బయలుదేరారని తెలియగానే నాయకులు కొందరు బేగంపేట్ విమానాశ్రయానికిపోతే, మరికొందరు సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకున్నారు. అక్కడ వేసిన వేదిక వద్దకు ఆమె రాగానే దర్శనం కోసం సీనియర్లు సైతం వేదిక కిందా, పైనా క్రమశిక్షణగల కార్యకర్తలుగా భక్తివిశ్వాసాలు ప్రదర్శించుకున్నారు. వర్గవిబేధాలు, తోపులాటలు, పోటాపోటీగా హోరెత్తించే నినాదాలన్నీ పక్కకు పెట్టడంతో వాతావరణం హుందాగా కన్పించింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు ఇది మంచిపరిణామమే. అయితే ఇది తాత్కాలికమేననే సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటనలో మనసులో ఎలా ఉన్నా తామంతా ఐక్యంగా ఉన్నట్లు కొంతసేపు అయినా కంటికి కన్పించారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల్లో కొంతలోకొంతనూతనోత్సాహానికి నాంది పలికిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా కాంగ్రెసు నేతలు మేల్కొంటారా? వర్గాలు, ముఠాలు, కక్షలు కార్పణ్యాలు, వెన్నుపోట్లు, వదలి సమిష్టగా ఎన్నికల పోరులో పాల్గొంటారా? నిరుద్యోగ యువత ఏమేరకు ఈ హామీలు విశ్వసిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.



హెచ్.డబ్ల్యు.బీచర్

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్టలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



గాంధీజీ

# ప్రజావాక్కు



### కరోనా కోరల పదును తగ్గింది

ప్రపంచ ఆరోగ్యసంస్థ కరోనా ఇకఎమర్జెన్సీ అనారోగ్యం కాదంటూ ప్రకటించడం విశేషం. దాదాపు మూడేళ్లకుపైగా ప్రపంచ స్థాయి అత్యయిక వ్యాధిగా కోరలు చాచి దేశాల్ని వణికించిన కరోనా తన స్థాయిని కోల్పోవడం మానవ విజయం. అయితే కోరలు పదును కోల్పోయినా ముప్పు పూర్తిగా తప్పిపోలేదని గుర్తించడంఅవశ్యకం. కరోనా తన మహమ్మారి హోదాని కోల్పోవకపోవడం గమనార్హం. ధనిక, పేద దేశాల తారతమ్యం లేకుండా లక్షలాది ప్రాణాల్ని తోడేసిన కరోనా కోట్లాది కుటుంబాల్ని రోడ్డున పడేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. అలలు అలలుగా విజృంభించి ఎప్పటికప్పుడు రూపాలు మార్చుకుంటూ ఈ వైరస్ విస్తృతంగా వ్యాపించి ప్రజారోగ్య వ్యవస్థను కుప్పకూల్చింది. అందుకనే గతంలో నేర్చిన పాఠాల్ని దేశాలు, అంటే ప్రభుత్వాలు, ప్రజలు మరువరాదు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టం చేసి, సన్నద్ధంగానే ఉండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఎడారి, స్మశానం అని కీర్తించిన పాలకులుఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా? ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడురాజధానులు అంటున్నవారు విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? అసలు కోర్టులోవ్యాజ్యం నడుస్తుండగా భూములు ఎలా పంచుతారు? రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చేయకుండా ఈవిధంగా చేయడం చట్ట విరుద్ధం!

-జి.భారతీ, ఏలూరు, ఏలూరుజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గాపరిగణిస్తారు. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్‌నుప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐతెలిపింది. ఇటు వంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకించినప్పుడే ఖాతాదారుల పూర్తివివరాలు, నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోక పోవడమేకాకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఖాతాదారులకు లేదా వారి వారసులకు తెలియచేయకపోవడమే.

-డి.జె.మోమన్‌రావు, శ్రీకాకుళం జిల్లా

### జైలుశిక్ష సబబే!

కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు జైలుశిక్ష, జరిమానా విధించడం పూర్తిగా సబబే! నిజానికి వారు ఆయా ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు అని చెప్పాలి. సమస్య మూలాల్లోకి వెళ్లితే సామాన్యులకు కోర్టు వరకు రాకుండా న్యాయం చేయాల్సిన అధికారులు కోర్టు తలుపులు తట్టే పరిస్థితి తీసుకువస్తున్నారు. ఆపైన కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించడం, మరలబాధితులు ఆదేశాలు అమలుకోసం న్యాయ స్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి. కనీసం కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా అప్పీలుకు వెళ్లడం మరో దుర్మార్గం. ఇలా వేల సంఖ్యలో కోర్టు ధిక్కార కేసులు రాష్ట్ర హైకోర్టులో పరిష్కారంకావలసి ఉంది. కోర్టు ఆదేశాలు అమలుకాక, కోర్టు వరకు రానివి మరిన్ని ఉండి ఉంటాయి? చిన్న చిన్న సమస్యలను కోర్టు వరకు రాకుండా చూడవలసిన పాలకులు, ప్రజాధనాన్ని, కోర్టులసమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రతిపక్ష నేతపై విమర్శలు తగదు

ఆరుగాలం కష్టించి పండించినధాన్యాన్ని కొనే దిక్కులేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రాప్ నమోదు, తేమ, నూక అంటూ రకరకాల ఆంక్షలు పెట్టడంతో రైతులను దళారులు, మిల్లర్లు అడ్డంగా దోచుకున్నారు. ఆపైన అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు వచ్చి రైతులు పూర్తిగా నష్టపోయారు. అయినా ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చోద్యం చూస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేత గోదావరి జిల్లాలో రైతుల వద్దకు రావడంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇది వాస్తవం. ప్రభుత్వ తీరును అధికారపార్టీ స్థానిక ప్రజాప్రతినిధులే తప్పుపడుతున్నారు. ఇప్పటివరకు కుంటిసాకులు, వక్రభాష్యాలు చెప్పిన మంత్రులు, అధికార యంత్రాంగం యధావిధిగా ప్రతిపక్ష నేతపై ఎదురుదాడికి దిగారు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలా మండిపోవడానికి గత ప్రభుత్వాల తీరే కారణమని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మరి ఆర్థికపరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక విద్యపై అవగాహన అవసరం

**భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి.**

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

భారతదేశం అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ ఆర్థిక సమ్మేళనాన్ని సాధించడంలో కొంతవరకు విఫలమైందని, దీని సాధనకు కీలకమైన ప్రాథమిక ఆర్థిక పరిజ్ఞానం దేశ జనాభాలో ఎక్కువ శాతం మందికి లేకపోవడం, అంతేకాకుండా ఆర్థిక అక్షరాస్యతకు తగినంత ప్రోత్సాహం కల్పించకపోవడం అని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక విద్య అవగాహనాలోపం కారణంగా వ్యక్తులు ఆర్థిక నిర్ణయాలు దృఢంగా తీసుకోలేకపోవడం, వారికి ఆర్థిక సంస్థలపై విశ్వాసం సన్నగిల్లడం, ఆర్థిక చేరికకు ఆటంకం కలిగిస్తున్నాయన్నది పలువురి వాదన. ప్రపంచ సగటు 35శాతంతో పోలిస్తే భారతదేశం ఆర్థిక అక్షరాస్యత రేటు 24 శాతం మాత్రమే ఉంది. యుఎస్, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వరుసగా 57 శాతం, 68 శాతం రెట్లు కలిగి ఉండడం ఆశ్చర్యం. భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి. ఆర్థిక విద్య పిల్లలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి వంటి ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఈ నైపుణ్యాలు వారి డబ్బును మరింత ప్రభావంతంగా నిర్వహించడంలోనూ, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోనడంలోనూ వారికి సహాయపడతాయి. ప్రభుత్వం ఆర్థిక విద్యాబోధనకు మరింత ప్రాధాన్యమిచ్చి అన్నీ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొంత ఆర్థిక ఎరిజ్ఞానాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలి. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడానికి, ఆర్థిక ఉత్పత్తులు, సేవలపై అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వం నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్‌సిఎఫ్ఇ జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. మహిళలు, గ్రామీణ సంఘాలు, తక్కువ ఆదాయ కుటుంబాలు వంటివారిపై ప్రత్యేక దృష్టిసారించి, వారికి విద్యావనరులు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పరిశోధనలను తెలియచేయడం, అంతేకాకుండా ఆర్థికమోసాలు, వాటి అవగాహనను పెంచడానికి ఈ మిషన్ తోడ్పడుతుంది. ఎన్‌సిఎఫ్ఇ ప్రారంభించిన





కొన్ని కార్యక్రమాలు ముఖ్యంగా నేషనల్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్, ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఎంచుకోతగ్గవి. పాఠశాలలకు సంబంధించి ప్రామాణికమైన ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాల అభివృద్ధి కూడా ఇందులోభాగమే. దేశవ్యాప్తంగా ఆర్థిక విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎన్‌జిఒలు వంటి వివిధ వాటాదారులతో కలిసి వారికి సహకరిస్తూ పనిచేస్తుంది. మొత్తం మీద భారతదేశంలోని నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ దేశంలో ఆర్థిక అక్షరాస్యత విద్యను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వ్యక్తులు సంఘాలు వారి ఆర్థిక విషయాల గురించిన సమాచారం అందించి ఎవరికి వారు నిర్ణయాలు తీసుకునేలా శక్తివంతం చేయడంలోనూ సహాయపడుతుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతోసహా ప్రైవేట్ రంగ కంపెనీలు ప్రజలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి, క్రెడిట్ నిర్వహణలను గురించిన అవగాహన కల్పించడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఆన్‌లైన్ కోర్సులను నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్రిప్టోకరెన్సీ పెరుగుదలతో పాఠశాల విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యత మరింత పెరిగింది. ఆర్థిక నిర్వహణలు తమకు తామే బలవంతంగా చేసుకునేలా కోవిడ్ మహమ్మారి ఆర్థిక అక్షరాస్యత పాఠాలను నేర్పింది. భారతదేశంలోని ఆర్‌బిఐ, సెబి, ఐఆర్‌డిఎఐ, పిఎఫ్ఆర్‌డిఎ వంటి నియంత్రణ సంస్థలు చిన్న వ్యాపారాలలో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిస్తాయి. ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారాలు, భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివి కాబట్టి ఆర్థిక అక్షరాస్యత కలిగిన చిన్న వ్యాపార యజమానులు ఫైనాన్సింగ్, పెట్టుబడి పెట్టడం, నగదు ప్రవాహాన్ని నిర్వహించడం వంటి లావాదేవీలకు సంబంధించిన నిర్ణయాలు వారే తీసుకోవచ్చు. ఇది మెరుగైన ఆర్థిక ఫలితాలకు దారితీస్తుంది. అదనంగా, ఇది వివిధ ఆర్థిక ఉత్పత్తులు, సేవల నష్టాలను ప్రయోజనాలను అర్థం చేసుకోవడంలో వ్యక్తులకు సహాయపడుతుంది. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమైనవి అయినప్పటికీ, భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను మరింత మెరుగుపరచడానికి దీర్ఘకాలిక ప్రయత్నం చాలా అవసరం. ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను పెంచడం వల్ల పేదరికాన్ని తగ్గించవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వృద్ధిని పెంచవచ్చు. ఏదేమైనప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించడానికి యువకులు తమ ఆర్థిక నిర్వహణ గురించి అవగాహన చేసుకోవడానికి చొరవ తీసుకోవడం, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడే సమాచార ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆర్థిక విద్యను విద్యావ్యవస్థలో చేర్చడం, భారతదేశంలోని పెద్దలకు అందుబాటులో ఉంచడం చాలా కీలకం. ఒక విధంగా చెప్పాలంటే ఆర్థిక అక్షరాస్యత మొత్తం ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మరింత సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది. ఆర్థిక అక్షరాస్యత అనేది ప్రభుత్వం, ప్రైవేట్‌రంగం, పౌర సమాజం, విద్యాసంస్థలతోసహా బహుళ వాటాదారులతో కూడిన సహకార ప్రయత్నంగా ఉండాలి. ఆర్థిక విద్య సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ●

# మణిపూర్ రావణకాష్ఠం చల్లారేనా?

డా.యం.సురేష్‌బాబు

రిజర్వ్, రక్షిత అడవులు, చిత్తడి నేలలకు సంబంధించి మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వం చేసిన సర్వేపై ఆదివాసీ గిరిజనులు తీవ్ర అభ్యంతరాలు చెబుతున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చర్చిలను కూల్చివేస్తోందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదే సమయంలో మణిపూర్ జనాభాలో కీలకంగా ఉన్న మైతీలకు ఎస్టీ హోదాపై కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. దీంతో ఎనిమిది జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారి ఎక్కడికక్కడ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. బుధవారం చురచంద్పుర్ జిల్లా టోర్బంగ్ ప్రాంతంలో గిరిజన విద్యార్థుల సంఘం ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ భారీ ర్యాలీ చేపట్టింది. ఇంఫాల్ లోయలో అధిక సంఖ్యలో ఉండే మైతీ సామాజిక వర్గం తమను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తూ ఎటిఎస్యూఎం నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ ఆందోళనకు వేలాది మంది గిరిజనులు హాజరయ్యారు. ఈ ర్యాలీలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు చెలరేగి తీవ్రరూపం దాల్చాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. మణిపూర్ జనాభాలో 53 శాతం ఉన్న ప్రధానంగా మణిపూర్ లోయలో నివసించే మైతీ కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ అశాంతిని నెలకొల్పింది. కానీ అది కారణం మాత్రమే. అంతర్లీనంగా ఉన్న కోపం, చాలా కాలం పాటు తెగల మధ్య వైరుధ్యాలు అన్నీ కలిసి మణిపూర్‌లో రావణకాష్టానికి దారితీసింది. మండిపడటానికి ఇతర కారణాలున్నాయి. ఇవి రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో రిజర్వ్ చేయబడిన రక్షిత అడవులపై ప్రభుత్వం నిర్బంధానికి మాత్రమే కాకుండా కుకీల హింసకు గురవుతున్న భావనతో కూడా ముడిపడి ఉంది. మయన్మార్‌లోని సరిహద్దుకు ఆవల ఉన్న ఒకే జాతికి చెందిన అనేక మంది చిన్‌లు, హింస నుండి పారిపోతూ భారతదేశంలోకి ప్రవేశించారు. అక్రమ వలసదారులు అని పిలవబడే వారిపై ప్రభుత్వం కఠినమైన వైఖరి అవలంభించడం కుకీలకు కోపం తెప్పించింది. వారి బంధువులు, మణిపూర్‌లోని కొండల్లోని రిజర్వ్‌డ్ రక్షిత అడవీ ప్రాంతాలను గిరిజన సంఘాలు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి ముఖ్యమంత్రి కఠినమైన వైఖరి వివిధ కారణాల వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. కొండల్లోని అనేక ఎకరాల భూములు గసగసాల సాగుకు ఉపయోగించబడుతున్నాయి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగేయుద్ధంలో భాగంగా అటవీ ప్రాంతాలపై దాని అణచివేతను ప్రభుత్వం చూస్తుంది. అయితే కుకి ప్రజలందరికీ వ్యతిరేకంగా డ్రగ్‌లార్డ్స్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని కూడా తప్పుబట్టింది. రెండవది మణిపూర్‌లో భూమిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. గిరిజన గ్రామాల్లో జనాభా పెరగడంతో వారు తమ చారిత్రక, పూర్వీకుల హక్కుగాభావించే చుట్టుపక్కల అటవీ ప్రాంతాలకు వ్యాపిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో లోయలలో నివసించే



మెయిటీలు, కొండ ప్రాంతాల్లో స్థిరపడటానికి లేదా భూమిని కొనుగోలు చేయడానికి అనుమతించనందున కోపంతో ఉన్నారు. గిరిజన ప్రజలు లోయలో భూమిని కొనుగోలు చేయవచ్చు. కొత్తగ్రామాలను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వానికి అసలు విధానం లేదు. అలాగే మణిపూర్‌లో పారదర్శకమైన అటవీ విధానం లేదు. దీంతో సొంత పార్టీలోనే దుమారం రేగింది. మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో మృతుల సంఖ్యపై అధికారులు తొలిసారిగా ప్రకటన చేశారు. ఈ హింసలో 54 మంది మృతిచెందినట్టు తెలిపారు. అయితే అనధికారిక వర్గాల ప్రకారం ఈ సంఖ్య 100కిపైగా ఉంటుందని తెలుస్తోంది. ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా గాయపడినట్టు పేర్కొంటున్నాయి. కాగా చురచందాపూర్ జిల్లా మోర్గే ఆస్పత్రిలో 16, తూర్పు ఇంఫాల్ జిల్లా జవహర్‌లాల్‌నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 15 మృతదేహాలున్నాయి. ఆర్మీ, అసొం రైఫిల్స్ పహారా మధ్య ఇంఫాల్ లోయలో జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది. శనివారం మార్కెట్లు, దుకాణాలు తెరచుకున్నాయి. భారీ స్థాయిలో రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల్లో మోహరించాయి. ఇంఫాల్ లోయలోని తిరుగుబాటుదారులు శిబిరాల్లో చేరితే మైతీ గిరిజన వర్గాల మధ్య పూర్తిస్థాయి సాయుధ పోరాటంగా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుందనే భయాల మధ్య సైన్యం, అసొం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లను కొనసాగించడంతో శనివారం కొంత సాధారణ స్థితి తిరిగి వచ్చింది. ఇదే సమయంలో భారత్, మయన్మార్ సరిహద్దుల్లో అస్థిర పరిస్థితి నెలకొంది. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఇది హానికరం అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. బుధవారం నుంచి ఉద్రిక్తంగా మారిన మణిపూర్‌లో 10వేల మంది సైన్యం పారామిలిటరీ బలగాలతో పహారా కాస్తున్నారు. ఇప్పటివరకు 13వేల మందిని శిబిరాలకు తరలించినట్లు రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ప్రజలు శాంతిని పాటించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. జాతుల మధ్య చర్చలు జరగాలనిఆయన పిలుపునిచ్చారు. చాలా మంది చనిపోయారు. ఆస్తులకు భారీ నష్టం కలిగింది. మైతీలైనా, కుకీలైనా అందరూ ఒక రాష్ట్రానికి చెందిన వారు. శాంతి నెలకొంటేనే సమాజం ముందుకు సాగుతుంది. ఇదే సమయంలో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఐదుగురు మిలిటెంట్లు హతమయ్యారని, ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. తమను షెడ్యూల్డ్ తెగలో చేర్చాలన్న మైతీల డిమాండుకు అనుకూలంగా నాలుగు వారాల్లో కేంద్రానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. మైతీల డిమాండును మైనారిటీలైన కుకీ, నాగా గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల అనంతరం గిరిజన సంఘాలు నిర్వహించిన ర్యాలీలో ఘర్షణ చెలరేగింది. రెండు వర్గాలు దాడులు, ప్రతిదాడులు చేసుకోవడంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. మరోవైపు, మణిపూర్‌లో చిక్కుకున్న తమ పౌరులను తరలించేందుకు విమానాలు నడపాలంటూ తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిందని మిజోరం అధికారి ఒకరు తెలిపారు. దీనిపై కేంద్రం ఇంకా స్పందించలేదు. ●

# మీడియా స్వేచ్ఛలో జోక్యం వద్దు!



మేకిరి దామోదర్

భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పౌరులు అనుభవిస్తున్న స్వేచ్ఛక్రమంగా దిగజారిపోతుంది. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛలో అంతర్భాగమైన మీడియా స్వేచ్ఛకు స్వయం ప్రతిపత్తి కల్పించడం జరిగింది. తద్వారా మీడియా స్వతంత్రంగా వ్యవహరిస్తూ వాస్తవాలు చెప్పే హక్కు కలిగి ఉంది. దీన్ని అడ్డుకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడనుంది. అందుకే ప్రజాస్వామ్యానికి మీడియా స్వేచ్ఛను నాలుగో స్తంభం (ఫోర్త్ ఎస్టేట్)గా పేర్కొంటారు. ఈ మీడియా స్వేచ్ఛ యాజమాన్యాలకు ఇచ్చింది కాదు. ప్రభుత్వాల, వ్యవస్థీకృత వర్గాల నుండి ఆంక్షలు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా, సరైన రీతిలో సంపూర్ణంగా వార్తలను సేకరించడం, ప్రచురించడంలో నిజాయితీగా వ్యవహరించాలి. మీడియా పత్రిక స్వేచ్ఛ అంటే? దేశ పౌర, రాజకీయ, మత స్వాతంత్ర్య, స్వేచ్ఛ పరిరక్షణ కల్పవృక్షం. ఈ ప్రజా కల్పవృక్షాన్ని ప్రశ్నించడానికి న్యాయస్థానాలకు, చట్టసభలకు కూడా వీలుండదు. ఎంతో విశిష్టతను, స్వతంత్రతను కల్పించారు రాజ్యాంగ నిర్మాతలు. ప్రజలకు వాస్తవాలు తెలిపే హక్కు మీడియాకు ఉంది. కఠిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచితేనే వారు సరైన ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకుంటారు. అలా మీడియా ఎన్నో సంస్కరణలకు, సామాజిక, రాజకీయ మార్పులకు దోహదపడింది, పడుతుంది. ఈ మధ్య మళయాల వార్త ఛానల్ మీడియా వన్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగిస్తూ, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా స్వతంత్ర ముఖ్యమని సుప్రీం భావించి తీర్పును వెలువరించింది. విమర్శిస్తే ప్రభుత్వ వ్యతిరేకత అంటే ఎలా అన్ని ప్రశ్నించింది. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన మీడియా స్వేచ్ఛలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం భావ్యంకాదు. ప్రపంచంలో భారతదేశ స్థానం మీడియా స్వేచ్ఛలో దిగజారిపోతుంది. ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా సంస్థలు, స్వతంత్ర మీడియా సంస్థలను సంపాదకీయ వర్గాన్ని, జర్నలిస్టుల మీద ఉగ్రవాదం, రాజద్రోహం లాంటికఠిన శిక్షలకింద తప్పుడు కేసులను బనాయించడమే కాకుండా దాడులు, హత్యలు జరుగుతున్నాయనిహ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. అలాగే ఈ మధ్య అధ్యయనం చేసిన పారిస్‌కు చెందిన స్వతంత్ర ఎన్‌జీఓ రిపోర్ట్ విథౌట్ బోర్డర్స్ రిపోర్టర్స్ సాన్స్‌రపాంటియర్స్ అనే సంస్థ రాజకీయ, ఆర్థిక, లెజిస్లేటివ్, సామాజిక భద్రత లాంటి ప్రధాన అంశాలు, మీడియా స్వేచ్ఛ సూచీల మీద 'ప్రపంచ పత్రిక దినోత్సవం మే-3'న నివేదికను విడుదల చేసింది. ఆ మేరకు 21వ ఎడిషన్ వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో ప్రపంచంలోని 180దేశాల్లో భారత్ 2023 సంవత్సరంలో 161 స్థానంతో బలహీన ర్యాంకులో ఉంది. మనకన్న చిన్న దేశాల కన్నా దిగజారిపోవడంతో ఇది ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలా గతంలో 2009 సంవత్సరంలో 105వ ర్యాంకులో ఉండేది. 2019 నాటికి దాని పరిస్థితి 140వ ర్యాంకుకు దిగజారిపోయింది. ఆ తరువాత 2020-21 నాటికి భారత ర్యాంకు 142కు, 2022 నాటికి 150వ స్థానానికి పడిపో యింది. తాజాగా 2023కి వచ్చేసరికి ఇంతకన్నా 11స్థానాలు దిగజారి 161వ స్థానానికి కుదేలయింది. మన పొరుగుదేశాలు భూటాన్, నేపాల్ అఫ్ఘానిస్థాన్, మయన్మార్ కన్నా తక్కువ స్థానా ల్లో ఉండడం గమనార్హం. నాడు బ్రిటిష్ పాలనలో పాశ్చాత్య మీడియా వలస దోపిడీని సమర్థించడం జరిగింది. వారి దోపిడీకి ఆకృత్యాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత జాతిప్రయో జనాలను కాపాడుకోవడం కోసం భారతీయ మీడియా ఏర్పడింది. పత్రికా రంగంలో నాడు ఎలాంటి సౌకర్యాలు, స్వేచ్ఛలేని నిర్బంధ కాలంలో స్వాతంత్రోద్యమ ఆకాంక్షను, ఉద్యమ భావజాల వ్యాప్తికై భారత జాతిని చైతన్యపరుచుటకు సొంత ఆస్తులు అమ్ముకొని అష్టకష్టాలు పడి పత్రికలను నడిపినారు. ఆనాడు మన మీడియా స్వాతంత్రోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా మీడియా పనిచేసింది. ఆ తదనంతరం గత మూడు దశాబ్దాల నుండి ప్రపంచీకరణలో భాగంగా పెట్టుబడిదారీ విధానాలు పాలనలోకి మనదేశంలో ప్రవేశించడంతో ప్రజాప్రయో జనాలు కాపాడాల్సిన మీడియా కార్పొరేట్ ప్రయోజనాలకు వత్తాసు పలుకుతుంది. అయినా నేటికీ పత్రిక విలువల కోసం నిబద్ధతతో వ్యవహరిస్తూ, పాలకుల నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పత్రికా సంస్థలు చాలానే ఉన్నాయి. ప్రజల కోసం రాజ్యాంగం ప్రసాదించిన మీడియా స్వేచ్ఛను కాపాడుతుంది. వారి ఆకాంక్షలకు, ఆశయాలకు కట్టుబడి రాస్తున్నాయి. వినిపిస్తున్నాయి. మీడియా స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ మీడియా చేసే అసత్యప్రచారాలు ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా కీర్తించబడుతున్నవేళ రాజ్యాంగబద్ధంగా ప్రజాపాలన సాగించాల్సిన చట్టసభలు పదవీ ప్రమాణాలకు కట్టుబడి మీడియా స్వేచ్ఛలో తలదూర్చకుండా సంక్షేమ, శ్రేయోరాజ్యంగా పాలన అందించాలి. లేదంటే నాటి బ్రిటిష్ పాలకులను నేటి ప్రజాపాలకులు మించిపోతున్నారనే అపకీర్తిని మోయాల్సి వస్తుంది. మనదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై పరితపించిన ఆనాటి ఉద్యమ నాయకుల భారత జాతి ఆకాంక్షలైన సమభావన, భావప్రకటనా స్వేచ్ఛ, పౌర స్వేచ్ఛలను పరిరక్షించాలి. పౌర సమాజం ఆకాంక్షల్ని పాలకుల ఆకృత్యాన్ని చెప్పని చూపని మీడియా ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే అన్ని ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియా స్వేచ్ఛను హరించడానికి, విమర్శలను తొక్కిపట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా నిర్మాణాత్మక విమర్శలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటివి. చాలా అవసరం. ప్రజల భావవ్యక్తీకరణ హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణం. మన రాజ్యాంగం పౌరులకు ఆ భరోసా నిస్తుంది. అందుకే మీడియా స్వేచ్ఛ దిగజారడం వలన పౌర సమాజం గతి ఏమవుతుంది? కావున పాలకులు వెంటనే నిర్బంధం, ఒత్తిడి లేని ప్రజాజీవనానికి పాటుపడుతూ మీడియా స్వేచ్ఛ పరిరక్షణలో ప్రపంచంలోనే అగ్రభాగాన నిలవాలి. ●

# మధ్యప్రదేశ్ బాటలో యోగి సర్కార్
## ది కేరళ స్టోరీకి పూర్తిగా పన్ను మినహాయింపు

**లక్నో, మే 9:** ట్రైలర్ విడుదలైనప్పటి నుండే ది కేరళ స్టోరీ సినిమా వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై పలు రాష్ట్రాల్లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మద్దతు లభిస్తోంది. తాజాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ సినిమాకు పన్ను మినహాయింపు నిస్తున్నట్లు ప్రకటించింది. ది కేరళ స్టోరీ సినిమాపై ఉత్తరప్రదేశ్‌లో పన్ను రహితం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్వీట్‌చేశారు. యోగి ఆదిత్యనాథ్ సహా ఆయన క్యాబినెట్ మంత్రుల కోసం సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ వివాదాస్పద చిత్రానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం పన్ను మినహాయింపు ఇచ్చింది. దీంతో పన్ను రహితంగా ప్రకటించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ చిత్రానికి పన్ను రహితంగా ప్రకటించే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర సిఎం ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ప్రకటన చేస్తారని తెలుస్తోంది. డెహ్రాడూన్‌లోని పివిఆర్ మల్టీప్లెక్స్‌లో ఆయన సినిమాను చూసే అవకాశం ఉంది. ఆయనతో పాటు క్యాబినెట్ మంత్రి గణేష్ జోషి కూడా పాల్గొననున్నారు. మరోవైపు, సినిమా విడుదలను ఆపేయాలని పలువురు కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా స్టే విధించేందుకు నిరాకరించింది. ట్రైలర్‌లో ఏ ఒక్క వర్గానికి అభ్యంతరకరమైన అంశాలు లేవని పేర్కొంది. సినిమా ప్రదర్శనకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్రంలోని వివిధ యువజన సంఘాలు ప్రదర్శనలు నిర్వహించాయి. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్లు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని పేర్కొంటూ మే 7 నుంచి కేరళ స్టోరీ ప్రదర్శను నిలిపివేశాయి. బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ సినిమాను నిషేధించింది.

# హైకోర్టు ఆవరణలోనే మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టు

**ఇస్లామాబాద్, మే 9:** పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను మంగళవారం ఇస్లామాబాద్‌హైకోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. గత ఏడాది ఆయన పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత డజన్లకొద్దీకేసులు ఆయనపై పెండింగ్‌లోఉన్నాయి. 70 ఏళ్ల మాజీ ప్రధానమంత్రిని కోర్టు ఆవరణలోనే పోలీసులు, మిలిటరీ అదుపులోకి తీసుకున్నారు.పారామిలిటరీ సిబ్బంది భారీ స్థాయిలో కోర్టు ఆవరణలోకి వచ్చారు.పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ తమ అధినేతను అరెస్టుచేయడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించడాన్ని తప్పుపట్టింది.



గదికి ఉన్న అద్దాలను పగులగొట్టారని, ఇమ్రాన్ బయోమెట్రిక్ డేటా తీసుకునే గదిని కూడా ధ్వంసంచేసారని ఆరోపించారు. గదినుంచి ఇమ్రాన్‌ను బయటికి లాక్కుని వచ్చి అరెస్టుచేసే ప్రత్యేకవాహనంలో తరలించారు. అయితేప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్‌ను మాత్రం ఖాదిర్‌ట్రస్ట్‌కేసులో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. కోట్లాదిరూపాయల విలువైన భూమిని బహ్రియా పట్టణంలో అల్‌ఖాదిర్‌ట్రస్టుకు కేటాయించారని, ఈ ట్రస్టు పిటిఐ చైర్మన్ ఇమ్రాన్‌ఖాన్ ఆయన భార్యకు చెందినదని ఇస్లామాబాద్‌పోలీసులు ఉర్దూలో ట్వీట్‌చేసారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగానే ఆయన్ను అరెస్టుచేసామని పోలీసులు వెల్లడించారు. కోర్టు ఆవరణపరిసరాల్లో సెక్షన్ 144ను విధించారు. పిటిఐ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ప్రదర్శనలుచేసేనా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దేశ అంతర్గత వ్యవహారాలమంత్రి సనావుల్లా ఇమ్రాన్‌ఖాన్ కోర్టు ఎదుట హాజరయ్యేందుకు విఫలం అయ్యారని, అనేకసార్లు నోటీసులు జారీచేసినా ఆయన హాజరుకాలేదని అందువల్లనే పాక్‌నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆధ్వర్యంలో అరెస్టుచేసారని, దేశ ఖజానాకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినందువల్లనే ఆయన్ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఆయన అరెస్టుపరంగా ఎలాంటి హింస జరగలేదన్నారు. కోర్టును వీడే క్రమంలో ఇమ్రాన్‌ఖాన్ విడియోను కూడా విడుదలచేసారు. గతంలో ఐఎస్ఐకి చెందిన ఒక సీనియర్ అధికారిపై ఇమ్రాన్ నిరాధారమైన ఆరోపణలుచేయడాన్ని ఆదేశ ఆర్మీ తీవ్రంగా ఖండించింది. ఐఎస్ఐ అధికారి మేజర్‌జనరల్ ఫైసల్ నసీర్‌కు తనపై జరిగిన హత్యాప్రయత్నాల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు. వజీరాబాద్‌లో తనపై హత్యాయత్నం సంఘటనలో ఆయనప్రమేయం ఉందని ఇమ్రాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఐఎస్ఐ చీఫ్ తనను రెండుసార్లు హత్యచేసేందుకుకుట్రచేసారని ఆ ర్యాలీలో ఇమ్రాన్ ఆరోపించారు. అర్షద్‌షరీఫ్ హత్యకేసులో ఆయన ప్రమేయం ఉందని, తన పార్టీ సెనేటర్ అజమ్ స్వాతిని నగ్నంగా చేసి క్రూరంగా హింసించారని పిటిఐ చీఫ్ ఆరోపించారు. ఈనెల ఏడోతేదీ లాహోర్‌లో జరిగిన ర్యాలీలో ఇమ్రాన్ తన వాహనంపైనుంచి ర్యాలీలో ఆర్మీ చీఫ్, ఐఎస్ఐ చీఫ్, షరీఫ్‌ప్రభుత్వంపైనా తీవ్రస్థాయి విమర్శలుచేసారు. సెక్యూరిటీ ఏజెన్సీలనుంచే తనకు ప్రాణభయం ఉన్నదన్న భయంతో టివి యాంకర్ అర్షద్‌షరీఫ్ కెన్యాకు పారిపోయినా గత ఏడాది అక్టోబరులో కెన్యాలోనే హత్యకు గురయ్యాడని ఐఎస్ఐ చీఫ్‌ప్రమేయం ఉందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కూడా అనేకపర్యాయాలు అరెస్టునుంచి తప్పించుకున్నారు. లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంపై పోలీసుల దాడినుంచి కూడా తృటిలో తప్పించుకున్నారు. పాకిస్తాన్ మిలిటరీ రేంజర్స్ ఇమ్రాన్‌ను చుట్టుముట్టి సాయుధ వాహనంలో ఎక్కించుకుని తరలించుకుని పోతున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. తమ అధినేతను క్రూరంగా లాక్కుని వెళ్లారని, తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. అరెస్టు అయిన 15 నిమిషాలకే ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ అమర్ ఫరూక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి, అదనపు అటార్నీజనరల్, పోలీస్ చీఫ్‌ల 15 నిమిషాల్లోపు తనముందు హాజరుకావాలని ఆదేశించినట్లు పాకిస్తాన్ డాన్‌పత్రిక వెల్లడించింది. కోర్టుకు హాజరయ్యే ఇమ్రాన్‌ను ఎందుకు అరెస్టుచేసారో వివరణ ఇవ్వాలని, ఏకేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేసారన్నది తెలియాలని జస్టిస్‌ఫరూఖ్ ఆదేశించినట్లు పత్రిక ఉటంకించింది. ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణ మొత్తం పాకిస్థాన్ రేంజర్స్ ఆక్రమించుకున్నట్లుగా ఉందని న్యాయవాదులను హింసించారని, ఇమ్రాన్ ఖాన్ కారునుసైతం చుట్టుముట్టారని పిటిఐ నేత ఫవద్‌చౌదరి ఆరోపించారు. ఇమ్రాన్‌ఖాన్ న్యాయవాదిగా చెపుతున్న ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారని, కోర్టు ఆవరణలోనే గాయపరిచినట్లు పిటిఐ ఆరోపించింది. దేశప్రజాసామ్యవ్యవస్థలో ఇదొక దుర్దినమని పిటిఐ వ్యాఖ్యానించింది.

# మీ ప్రేమాభిమానాలు నాకు దేవుని ఆశీస్సులు



### కర్ణాటక ఓటర్లకు ప్రధాని
## మోడీ బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ, మే 9:** అసెంబ్లీఎన్నికల పోలింగ్‌కు ముందురోజు ప్రధాని మోడీ కర్ణాటక ప్రజలకు బహిరంగ లేఖ రాసారు. ఆదేవుడే తనకు ఆశీస్సులు అందచేసినట్లు కర్ణాటకప్రజలంతా ఎంతో ప్రేమాభిమానాలుచూపించారని ఆజాదీకా అమృత్‌కాల్‌సమయంలో మన భారత దేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. కర్ణాటక ప్రజలకు అభివృద్ధిపట్ల పూర్తిస్థాయిలో అవగాహణ ఉందని పేర్కొన్నారు పార్టీ అంకితభావంతో కర్ణాటక అభివృద్ధికి పనిచేస్తుందని,ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. కొవిడ్‌మహమ్మారి సమయంలోకూడా కర్ణాటకకు 90వేల కోట్ల వార్షిక పెట్టుబడులు వచ్చాయని, బిజెపి ప్రభుత్వంలో మాత్రమే ఇది సాధ్యం అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 30 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చాయన్నారు. పెట్టుబడులపరంగా కర్ణాటకను నంబర్‌వన్ స్థాయికి తీర్చిదిద్దుతామని, పెట్టుబడులు, పారిశ్రామికరంగం, సృజనాత్మక ఐటిరంగంలోను ప్రథమ స్థానానికి తెస్తామన్నారు. అలాగే విద్యారగంగం, ఉపాధిరంగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించడంలోకూడా కర్ణాటక ముందడుగు వస్తుందని ఆయన అన్నారు. మంత్తం 5.2 కోట్లమంది ఓటర్లలో కర్ణాటకలో ఈసారి 9.17 లక్షలమంది మొదటిసారి ఓటుహక్కువినియోగించుకుంటున్నారు. గ్రామీణ,పట్టణ మౌలికవసరులపరంగా సమస్యలనుప్రస్తావిస్తూ రవాణరంగం, ఉపాధి రంగాలు వృద్ధిచెందానల్నాఆరు. బిజెపి ప్రభుత్వం నిరంతరం భావితరం మౌలికవసరులను కల్పించేందుకు ఎంతోకృషిచేస్తుందన్నారు. రవాణారంగాన్ని ఆధునీకరిస్తుందన్నారు. గ్రామీణ,పట్టణప్రాంతాల్లోకూడా ప్రజల జీవనశైలిని మార్చేదిశగాకృషిచేస్తామని చెప్పారు. మహిళలు,యువతకు ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయన్నారు. కర్ణాటకలో ప్రతి పౌరుని కలలు తనవిగానే భావిస్తానని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి 224 మంది అభ్యర్థులను పోటీకి దించింది. కాంగ్రెస్ 223 మందిని పోటీకి దించితే జెడిఎస్ 207 మందిని పోటీలో ఉంచింది. మొత్తం అన్ని నియోజకవర్గాలకు పదవ తేదీ పోలింగ్ జరుగుతుంది. 13వ తేదీ ఓట్లలెక్కింపుతో ఫలితాలను వెల్లడిస్తారు.

# కర్ణాటకలో ఎన్నికల ఎఫెక్ట్
## ఒకేసారి 5,500 బస్సులు మాయం



**బెంగళూరుప్రంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10వ తేదీన జరగనుంది. మే 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల అధికారులు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇన్ని రోజులు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న 5,500 బస్సులు మాయం అయ్యాయి. బెంగళూరు నగరంతో పాటు కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. ప్రతి నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు విధులు నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతంలో ఉన్న అధికారలు, పోలీసులను మరో ప్రాంతంలో విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇవిఎం యంత్రాలు, ఎన్నికల అధికారులు, పోలీసులు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి పిలుచుకుని వెళ్లి వారిని మళ్లీ స్ట్రాంగ్ రూమ్‌లకు పిలుచుకుని రావడానికి ఎన్నికల అధికారులు కెఎస్ఆర్‌టిసి, బిఎంటిసి బస్సులు వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రతి రోజు రోడ్ల మీద వివిధ ప్రాంతాల్లోని ప్రయాణికులను తరలిస్తున్న 5,500 బస్సులు ఎన్నికల విధుల కోసం పంపించడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం కెఎస్ఆర్‌టిసి బస్సులు 3,700, బెంగళూరు సిటీలో నిత్యం సంచరించప 1,868 బస్సులు ఎన్నిక విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, పోలీసులను తరలించడానికి తీసుకున్నారు. కర్ణాటకలో రెండు రోజుల పాటు కెఎస్ఆర్‌టిసికి చెందిన 46శాతం బస్సులు, బెంగళూరులోని 28శాతం బిఎంటిసి బస్సులను రెండు రోజులు ఎన్నికల విధుల కోసం తీసుకోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పార్టీ ఎలా నడపాలో మాకు తెలుసు: పవార్ కౌంటర్

**పుణె, మే 9:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి వారసుడిని తయారు చేయడంలో శరద్ పవార్ విఫలమయ్యారంటూ ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన చేసిన విమర్శలకు పవార్ తనదైన శైలిలో బదులిచ్చారు. అలాంటి వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమంటూనే పార్టీని ఎలా నడపలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. ఈమేర విలేకరులతో ఆయన మంగళవారం మాట్లా డారు. ఎన్సీపీలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాలపై శివసేన (ఉద్ధవ్ వర్గం) అధికారిక పత్రిక సామ్నాలో సోమవారం ఓ సంపాదకీయం వెలువడింది. పార్టీ వారసుడి ఎంపికలో ఆయన విఫలమయ్యారని పేర్కొంది. పవార్ రాజీనామా తర్వాత ఏర్పాటైన జంబో కమిటీలో బిజెపితో కలిసి వెళ్లాలనుకునే నాయకులూ సభ్యులుగా ఉన్నారని తెలిపింది. అయితే ఎన్సీపి శ్రేణుల నుంచి ఒత్తిడి కారణంగా ఆ కమిటీ పవార్‌కే మళ్లీ బాధ్యత అప్పగించాలని నిర్ణయించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో సామ్నా సంపాదకీయంపై పవార్‌ను విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. పార్టీ నాయకత్వం గురించి ఎవరో ఏదో రాస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాయడం వారి హక్కు విస్మరించడం మా పని. మేమేం



చేస్తున్నామనే విషయంలో మేం సంతృప్తిగా ఉన్నాం. పార్టీని ఎలా నడపాలో, నాయకత్వాన్ని ఎలా రూపొందించాలో మాకు తెలుసు. ఎవరో చెప్పే వాటిని పట్టించుకోం అని పవార్ వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల మధ్య అన్ని విషయాల్లో 100శాతం పొంతన ఎప్పుడూ ఉండదని, కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయని అవేవీ మహావికాస్ అఘాడిపై ప్రభావం చూపవని పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1327, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,72,800

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1327 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,72,800కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,18,351మంది కోలుకోగా 22,742మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,707చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా,80,17,530మంది వరకు కోలుకున్నారు.1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,01,014కి చేరింది.



# రాహుల్‌గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 9:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఢిల్లీయూనివర్సిటీ నోటీసులు పంపించింది. అనుమతులు లేకుండా భవిష్యత్తులో వర్సిటీ క్యాంపస్‌లోకి ప్రవేశించవద్దని నోటీసు పంపించినట్లు సీనియర్ అధికారులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు యూనివర్సిటీ హాస్టల్‌లో కొందరు విద్యార్థులను కలుసుకోవడంపై వర్సిటీ తీవ్రంగాపరిగణించింది. మంగళ,బుధవారాల్లో ఈనోటీసులను పంపించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వికాస్ గుప్తా వెల్లడించారు. ఈతరహా పర్యటనలవల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, సరైన ప్రోటోకాల్‌ను కూడా పాటించాలని, విద్యార్థులతో ముఖాముఃనిర్వహించేందుకు వర్సిటీ అధికారిక ప్రోటోకాల్‌ను పాటించాలని సూచించింది. గత శుక్రవారమే రాహుల్ వర్సిటీలోని పోస్టుగ్రాడ్యుయేట్ మెన్స్ హాస్టల్‌ను సందర్శించి కొందరు విద్యార్థులతో ముఖాముః నిర్వహించి వారితోనే భోజనంచేసారు. రాహుల్‌పర్యటన అనధికారికమని ఇలాంటి పర్యటనలను సహించబోమని మేం నోటీసు జారీచేస్తామని రిజిస్ట్రార్ వెల్లడించారు. అయితే కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ రిజిస్ట్రార్‌చర్యలను తీవ్రంగా ఆక్షేపించింది. ప్రభుత్వ ఒత్తిడితోనే వర్సిటీ అధికారులు ఈచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమపై ఎలాంటి వత్తిడి లేదని, క్రమశిక్షణలోభాగంగా మాత్రమే వ్యవహరిస్తామని రిజిస్ట్రార్ స్పష్టంచేసారు. రాహుల్ పర్యటన జరిగిన వెంటనే వర్సిటీ యాజమాన్యం నోటీసుబోర్డులో ఎలాంటి అక్రమ అనుమతి లేనిప్రవేశాలను ఉపేక్షించబోమని ఇలాంటివాటివల్ల విద్యార్థుల భద్రతతోపాటు వచ్చిన నాయకుని భద్రతకుసైతం ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

# 'కీలక మలుపు వద్ద ప్రపంచం'
## విక్టరీ డే సందర్భంగా పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో, మే 9:** రష్యాకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాలు యుద్ధాన్ని ప్రారంభించాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రపంచం కీలక మలుపు వద్ద ఉందని అన్నారు. మంగళవారం విక్టరీ డే సందర్భంగా మాస్కోలోని రెడ్‌స్క్వేర్ వద్ద జరిగిన పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా యేటా విక్టరీ డే' మే 9న రష్యా ఘనంగా నిర్వహిస్తుంది. 'ప్రస్తుతం ఈ ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద ఉంది. మన మాతృభూమికి వ్యతిరేకంగా ఒక అసలైన యుద్ధాన్ని ప్రారంభించారు' అని పుతిన్ తీవ్ర ఆరోపణలుచేశారు. ఈ యుద్ధంలో రష్యా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మనం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాం. డాన్‌బాస్ ప్రాంత ప్రజలకు రక్షణగా కల్పిస్తాం. అలాగే ఉక్రెయిన్‌లో సైనిక చర్యలో భాగమై నందుకు గర్వంగా ఉంది అని అన్నారు.



అంతేకాకుండా హుర్రే అంటూ పరేడ్‌లో పాల్గొన్న సైనికులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా భారీ స్థాయి సైనిక కవాతు నిర్వహించారు. గత యేడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. రోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధానికి యేడాది దాటింది. దీంతో ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయి. అయినా దీనికి ముగింపు మాత్రం కనిపించడం లేదు. ఈ సమయంలోనే ఇటీవల రష్య అధ్యక్షుడి నివాస, కార్యాలయ భవనాలున్న క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడియత్నం జరిగింది. వాటిని గుర్తించిన పుతిన్ సేన ముందుగానే ఆ డ్రోన్లను పేల్చివేసింది. ఇది ఇరువైపులా తీవ్ర వ్యాఖ్యలకు దారితీసింది. క్రెమ్లిన్ ఘటనవెనుక అమెరికా హస్తం ఉందని రష్యా ఆరోపించింది. మరోపక్కో విక్టరీ డే ముందు ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది.

# ప్రపంచ దేశాల్లో 68.79 కోట్లకు పెరిగిన బాధితులు
## 68.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. మంగళవారం నాటికి మొత్తం 68.79 కోట్లమందికి కరోనాసోకి 68.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,977 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.03 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగామరో 25.60 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.69 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13,.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# గుజరాత్‌లో ఇప్పటికీ తెలియని
## 2124 మంది మహిళల ఆచూకీ

**అహ్మదాబాద్, మే 9:** గుజరాత్‌లో మొత్తం 41,621 మంది మహిళల ఆచూకీ తెలియడంలేదన్న సంచలన వార్తలతో గుజరాత్‌పోలీసుల్లోకలకలం బయలుదేరింది. ఒక అంగ్లపత్రిక వెలువరించిన కథనంపై ప్రభుత్వానికి మద్దతుగా పోలీస్‌శాఖ రక్షణగా నిలుస్తూ ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకి గుర్తించామని, వారు తిరిగి వచ్చినట్లు ప్రకటించింది. అయితే 2124 మంది మహిళల ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉందని, పోలీసులు వారి ఆచూకీని గుర్తించలేనిపరిస్థితి నెలకొందని వెల్లడించింది. రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ 2021, మరియు 2022 సంవత్సరాల మహిళల మిస్సింగ్ డేటాను ప్రకటించలేదు. 2016 నుంచి 2020 మధ్యకాలంలో మొత్తం 41,621 మంది మహిళలు అదృశ్యం అయ్యారని, వారిలో ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు. వారందరినీ కూడా వారి కుటుంబాలతో కలిపామన్నారు. కుటుంబ కలహాలు, లేవదీసుకుపోవడం, పరీక్షల్లో ఫెయిల్ కావడం వంటి అంశాలతోనే ఎక్కువమంది మహిళల ఆచూకీ లభించడంలేదన్నారు. జాతీయ క్రైమ్‌రికార్డుల బ్యూరో డేటాప్రకారం 2016లో 7105మంది, 2017లో 7712 అలాగే 2018లో 9246, 2019సంవత్సరంలో 9268 మంది మహిళలు అదృశ్యం అయినట్లు ప్రకటించింది.



# కెనడా, చైనా మధ్య దౌత్యయుద్ధం
## టొరంటో రాజకీయాల్లో బీజింగ్ జోక్యం !

**బీజింగ్, మే 9:** చైనా, కెనడా మధ్య సంబంధాలు నానాటికీ దిగజారుతున్నాయి. ఇరు దేశాలు దౌత్యయుద్ధానికి దిగుతున్నాయి. తమ దేశానికి చెందిన ఎంపిపై నిఘా పెట్టారనే ఆరోపణలతో చైనా దౌత్యవేత్తను కెనడా బహిష్కరించగా, డ్రాగన్ అందుకు ప్రతీకారం తీర్చుకుంది. షాంఘైలోపని చేస్తున్న కెనడా దౌత్యవేత్తను చైనా బహిష్కరించింది. ఝూవోవెయ్ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. టోరంటో చర్యకు ప్రతిగా షాంఘైలోని కెనడా కాన్సులేట్ జనరల్‌లో రాయబారిగా పని చేస్తున్న జెన్నీఫర్ లిన్ లాలోండేను బహిష్కరించింది. మే 13లోగా తమ దేశాన్ని విడిచి వెళ్లాలని జెన్నీఫర్‌ను చైనా ప్రభుత్వం ఆదేశించింది. చైనా, కెనడా మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంతగా దిగజారుతున్నాయి. కెనడాలో చైనా ప్రాబల్యం పెరుగుతుండటం పట్ల ఆందోళనలు తలెత్తుతున్నాయి. కెనడాలో 2019,2021ల్లో జరిగిన ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు చైనా ప్రయత్నించిందనే ఆరోపణల పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. లాలోండేను బహిష్కరిస్తామని బీజింగ్ ప్రకటించిన కొద్ది గంటలకే విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి కెనడా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కెనడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ దేశం దృఢంగా, బలవంతంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించారు. కెనడా మీడియా, కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు సమాచారాన్ని రూపొందించారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన చట్టసభ సభ్యుడు మైకెల్ చోంగ్‌తో పాటు చైనాలోని ఆయన బంధువులను చైనా దౌత్యవేత్త లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించింది. దీనిపై స్పందించాలని కెనడా ప్రభుత్వంపై ప్రజల నుంచి ఒత్తిడి తీవ్రమైంది. దీంతో ఝూవోను కెనడా తమదేశం నుంచి బహిష్కరించింది. ఉయ్ఘుర్ ముస్లింల పట్ల చైనా వ్యవహరిస్తోన్న తీరును ఖండిస్తూ చోంగ్ కెనడా పార్లమెంట్‌లో ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఆయన్ను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ అంతర్గత వ్యవహారాల్లో ఏ విధంగాను విదేశీ జోక్యాన్ని సహించబోమని కెనడా విదేశాంగ మంత్రి మెలనీ జోలే వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలు ఎవరైనా ఇలాంటి ప్రవర్తనను కనబరిస్తే వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. కాగా కెనడాలో రాజకీయ జోక్యం ఆరోపణలు చైనా మరోసారి ఖండించింది. చైనా, కెనడా సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణిస్తున్నాయి. 2018లో చైనాకు చెందిన మహిళా వ్యాపారవేత్త మెంగ్ వాంఝౌను కెనడా అరెస్ట్ చేయగా అందుకు ప్రతిగా చైనా ఇద్దరు కెనడీయులను అదుపులోకి తీసుకుంది. మాజీ దౌత్యవేత్త కోవ్రిగ్, వ్యాపారవేత్త అయిన మైఖెల్ స్పావోర్‌ను చైనా తిరిగి వెళ్లడానికి 2021లో అనుమతిచ్చింది. కెనడాలో భారీ సంఖ్యలో చైనా సంతతి ప్రజలు నివసిస్తున్నారు. వీరి సాయంతో తమ రాజకీయాల్లో చైనా జోక్యం చేసుకుంటోందని ఆరోపణలు తలెత్తుతున్నాయి. చైనా జోక్యం పెరుగుతుండటం కెనడా ప్రభుత్వానికి, ప్రధాని జస్టిస్ ట్రూడోకు సంకటంగా మారింది.

# ఒక్క మామిడి పండు ధర రూ.1900 - జపాన్‌లో ప్రకృతి సాగుతో కొత్త మామిడి

**టోక్యో, మే 9:** మామిడి ఉత్పత్తిలో జపాన్‌రైతు కొత్తచరిత్ర సృష్టించాడు. మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే వాతావరణంలో మామిడిని పండించి అందరి దృష్టి తనవైపు తిప్పుకోగలిగాడు. హక్కైడో ద్వీపంలోనితోకచి ప్రాంతానికి చెందిన హిరోయుకి నకగావా అనేరైతు 2011నుంచి మామిడిసాగుచేస్తున్నారు. గడ్డకట్టే చలి వాతావరణంలో గ్రీన్‌హౌస్ లోపల 36 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేలా ఏర్పాట్లుచేసి మామిడితోటలు పెంచాడు. అక్కడ పండిన ఒక్కొక్క పండును ప్రస్తుతం 230 డాలర్లకు విక్రయిస్తున్నాడు. అంటే భారత కరెన్సీలో 19వేల రూపాయలు అన్నమాట. సుస్థిర వ్యవసాయంలో ఆతడుచేసిన ప్రయోగం ఒక్కరోజున ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడిని ఉత్పత్తిచేస్తుందని భావించలేదు. ఒక పెట్రోలియం కంపెనీని నడిపిన నకగావా తాను వ్యవసాయం చేస్తానంటే ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. హక్కైడోలో నేను ప్రకృతిసహజమైన ఉత్పత్తులనే సృష్టించాలని నిర్ణయించినట్లు చెప్పాడు. మియాజాకి దక్షిప్రిఫెక్చర్‌కు చెందిన మరొక మామిడిరైతు మార్గదర్శకత్వంలో శీతాకాలంలో మామిడి పండించడంకూడా సాధ్యమేనని నిరూపించాడు. నోరావర్క్స్ జపాన్ పేరుతో స్టార్టప్ వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించి తన మామడిబ్రాండ్‌నుహాకుగిన్ నో తైయోగా అంటే మంచుసూర్యుడు బ్రాండ్‌గా మార్చి పండించాడు. నకగావా సాగురహస్యం మంచు వేడినీటి బుగ్గలు రెండు సహజవనరులను మాత్రమే వినియోగించాడు. శీతాకాలంలో మంచును నిల్వచేసి వేసవిలో తన గ్రీన్‌హౌస్‌లను చల్లబరిచేందుకు ఉపయోగిస్తున్నాడు. దీనివలన లపండ్లు ఆలశ్యంగా పక్కావనికి వస్తాయి. గ్రీన్‌హౌస్‌ను వేడిచేయడానికి సహజమైన వేడినీటి బుగ్గలు ఉపయోగిస్తాడు. సీజన్‌లో సుమారు ఐదువేల మామిడి పండ్లనుపండిస్తున్నట్లు తెలిపాడు. 2014లో ఇసెటాన్ డిపార్టుమెంటల్‌స్టోర్‌లో తన మామిడిపండును ప్రదర్శనకు ఉంచితే 400 డాలర్లకు అమ్ముడుపోయిందని, ఒక్క మామిడిపండుకు కళ్లుచెదిరే ధర పతాక శీర్షికలకు ఎక్కి అందరి



దృష్టిని ఆకర్షించింది. ఇపుడు నకగావా క్లయింట్లలో మామిడిపువ్వులకేకులలో పండ్లను ఉపయోగించే ఆసియాస్ బెస్ట్ ఫిమేల్‌చెఫ్ నాట్సుకో షోజి వంటి రెస్టారెంట్‌లు కూడా ఉన్నాయి. విదేశాల్లోకూడా వందలాదికస్టమర్లు ఉన్నారు. హాంకాంగ్‌ల్లోని సిటీసూపర్ వంటి అత్యాధునిక రిటైలర్లకు తన మామిడి పండ్లను ఆయన సరఫరాచేస్తున్నాడు. శీతాకాలంలో వ్యవసాయం వల్ల ఆయన ఊహించని విధంగాప్రయోజనాలు పొందుతున్నట్లు తెలిపాడు. మామిడి టీకోసం ఒక ప్రముఖ కంపెనీ లుపిసియా తనను సంప్రదించిందని నకగావా చెప్పాడు. శీతాకాలంలో టోకాచిని పండ్ల ఉత్పత్తికేంద్రంగా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించడానికి అదేపద్ధతిని ఉపయోగించి ఇతర ఉష్ణమండల ఉత్పత్తులనెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాడు. వెచ్చని వాతావరణంలో వృద్ధిచెందడానికిప్రసిద్ధిచెందిన పండ్లను సాగుచేయాలని నిర్ణయించాడు.

# విశ్వనగరంగా ముందుకు దూసుకెళ్తోన్న హైదరాబాద్




## రూ. 985కోట్ల ఖర్చుతో స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి కార్యక్రమం

### అత్యాధునిక వసతులున్న వైకుంఠధామాన్ని ప్రారంభించిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్

### అద్భుతమంటూ అధికారులకు ప్రశంసలు

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా మరింత అభివృద్ధి చెందుతున్నదని, ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్‌తో భాగ్యనగర అభివృద్ధి మరింతగా కొనసాగుతోందని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారాకరామారావు అన్నారు. మంగళ వారం కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ పరిధిలోని ధనియాల గుట్టలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం (శ్మశాన వాటిక)ను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సుందరంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన వైకుంఠధామంలోని ప్రతి ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ నగరంలో నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రతి యేటా వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగాలంటే ఫ్లైఓవర్లు, మెట్రో సౌకర్యాలు, తాగునీటితోపాటు చక్కటి వాతావరణాన్ని అందించే శ్మశాన వాటికలు సైతం అవసరం అని అన్నారు. గతంలో జూబ్లీహిల్స్‌లో మహాప్రస్థానం ఉండేదని, నేడు హైదరాబాద్ నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో వైకుంఠధామాల నిర్మా ణాన్ని ప్రారంభించి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్‌లో హిందూ, క్రిస్టియన్, ముస్లిం మతాల కోసం ఒకేచోట ఏర్పాటు చేసామని మంత్రి కెటిఆర్ చెప్పారు.

హైదరాబాద్ నగరంలో వరదముంపు ముప్పు తట్టుకునేలా నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి అన్నారు. అదే విధంగా ఆగస్టు 15నాటికి హైదరాబాద్ నగరంలో మురుగును పూర్తిగా శుద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం 3800కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని మంత్రి ప్రకటించారు. మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని ఆయన అన్నారు.

అలాగే ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరం సందర్శించి న్యూయార్క్‌లా ఉందని అభిప్రాయం వ్యక్తం చేసారని, అలాగే అమెరికాలో నివసిస్తున్న సినీనటి లయ ఈ మధ్య కాలంలో హైదరాబాద్ నగరాన్ని సందర్శించి లాస్‌ఏంజెల్స్‌లా మారిందన్న కితాబు ఇచ్చారని మంత్రి వెల్లడించారు. పల్లె, పట్టణ ప్రగతిలో తెలంగాణా ప్రభుత్వానికి అవార్డులు గెల్చుకుం టున్నదని, ఇది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మంచి నాయకులు, మంచి ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకోవాలని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి కోసం అహర్నిశలు తపిస్తుంటాడని, అలాంటి నాయకుడికి ప్రజలు అండగా ఉండి కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు.

త్వరలోనే డబుల్‌బెడ్ ఇళ్లను పంపిణీ చేయనున్నామన్నారు. ప్రజారవాణాను మరింతగా మెరుగు పరుస్తున్నా మన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఈ స్థాయిలో నిలబెట్టిన ఈ ప్రభు త్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి కెటిఆర్ కోరారు. కార్యక్రమంలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముఠాగోపాల్, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభిపూర్ రాజు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, కూకట్‌పల్లి నియోజక వర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

# భూములను దోపిడీ చేస్తున్న కెసిఆర్ సర్కార్‌ను గద్దె దింపుతాం

### పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 9, ప్రభాతవార్త:** గత కాంగ్రెస్ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూములను దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్యాయానికి గురవుతున్న ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోల్పోయిన భూములను, ఇంటి స్థలాలను ప్రజలకు తిరిగి పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్స్ మార్చ్ పేరిట భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గానికి చేరుకుంది. 54వ రోజు పాదయాత్ర మంగళవారం నియోజకవర్గంలోని జిల్లెలగూడ నుండి ప్రారంభమై మీర్‌పేట్, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, నాదర్‌గుల్‌ల మీదుగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూముల వివరాలను నియోజకవర్గాల వారీగా లెక్కలు తీస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ సుమారు 25 లక్షల కోట్ల విలువ చేసే ప్రజల భూములను కెసిఆర్ ప్రభుత్వం బలవంతంగా లాక్కున్నదనీ ఇది అతిపెద్ద కుట్ర అని ఆయన అభివర్ణించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం రైతులకు చెందిన 500 ఎకరాల భూమిని బలవంతంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందనీ మరో 400 ఎకరాలు బఫర్ జోన్‌లో పెట్టి ప్రజలకు అన్యాయం చేసిందని భట్టి ఆరోపించారు. ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్న భూముల్లో బాధితులతోనే దున్నిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన అతివేగం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 9 ప్రభాతవార్త :** అతి వేగంతో బైక్‌పై వెళుతూ డివైడర్ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూత్పూర్‌కు చెందిన ఆనంద్ (26) తన వ్యక్తిగత పని నిమిత్తం మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అమిస్తాపూర్ వద్ద ఉన్న తన సోదరి నాగమణి (26), మేనత్త వెంకటమ్మ అలియాస్ లక్ష్మమ్మ (60)లు భూత్పూర్‌కు బబయలుదేరారు. భూత్పూర్ మున్సిపల్ హైసూనకల్ వద్ద తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా యూటర్న్ ఉండగా బైక్ అతివేగంగా రావడంతో అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆనంద్ తల డివైడర్‌ను ఢీకొట్టడంతో నుజునుజ్జుగా మారింది. ఘటనా స్థలానికి సిఐ రజితారెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డిలు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సిఐ రజితారెడ్డి మాట్లాడుతూ అతివేగం వల్లేప్రమాదం జరిగిందని బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. వాహనదారులు నిదానంగా ప్రయాణించాలని సూచించారు.

# బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం

### పిల్లలను చూడకుండా పదేళ్లుగా అక్కడే ఉద్యోగం

### ఇంటికొచ్చిన గంటలోనే కొడుకు మృతితో విషాదం



శివకార్తిక్ (ఫైల్)

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ పోషణకై చౌట్‌పల్లి మోహన్ గల్ఫ్ వెళ్లి డబ్బు సంపాదించుకొని వద్దామని వెళ్లి పది సంవత్సరాలు అక్కడే ఉండి ఇంటి కొచ్చిన గంటలోనే కొడుకు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి. తండ్రి తన కొడుకు పుట్టిన రెండేళ్లకే ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ వెళ్లాడు. పదేళ్ల పాటు అక్కడే ఉండి ఒక్కసారి కూడా ఇంటి ముఖం చూడలేదు. కుటుంబ వ్యవహారాలు,పిల్లల బాగోగులు ఫోన్‌లో మాట్లాడి తెలుసుకునేవాడు చాలాకాలం నిరీక్షణ పూర్తయ్యాక ఎట్టకేలకు ఇంటికి బయటు దేరాడు. కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వచ్చి ప్రేమతో ఇంటికి తీసుకెళ్లారు. ఇంటికెళ్లిన తర్వాత తాగడానికి నీరు లేకపోవడంతో నీటి డబ్బా తీసుకొస్తానని బైక్‌పైవెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. విగత జీవిగా పడి ఉన్న కొడుకుని చూసి తండ్రి కుప్పకూలిపోయాడు. ఈ ఘటన జగిత్యాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలలోని మహాలక్ష్మినగర్‌కు చెందిన చౌట్‌పల్లి మోహన్, పద్మిని దంపతులకు కుమార్తె హర్ష, కుమారుడు శివకార్తిక్ (12) ఉన్నారు. తండ్రి మోహన్ ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితమే సౌదీ అరేబియా వెళ్లారు. సోమవారం ఆయన గల్ఫ్ నుంచి స్వదేశానికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వెళ్లి తోడ్కొని వచ్చారు. ఇంట్లో తాగునీరు అయిపోవడంతో తాను తీసుకొస్తానని శివకార్తిక్ ద్విచక్రవాహనంపై వెళ్లాడు. బైపాస్ రహదారిలోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు .తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయాడు. పదేళ్ల తర్వాత తన కొడుకును చూసుకున్న ఆ తండ్రి ఆనందం అంతలోనే మాయమైపోయిందని అంతా కంటతడి పెట్టారు.

# మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి లైంగిక వేధింపులు దేశానికే అవమానం




ప్రదర్శనలో పాల్గొన్న సిపిఐ నేతలు అజీజ్ పాషా, సాంబశివరావు, వెంకట్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ఒలింపిక్, కామన్వెల్త్ పోటీలలో పతకాలను సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్‌శరన్‌సింగ్ లైంగిక వేదింపులకు పాల్పడటం దేశానికి అవమానకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. బ్రిజ్‌భూషన్ వంటి నిందితులను కాపాడుతూ న్యాయకోసం పోరాడుతున్న మహిళా క్రీడాకారులను అవమానపరుస్తూ బిజెపి దేశ పరువు ప్రతిష్టలను దిగదార్చుతున్నదని వారు ధ్వజమెత్తారు. గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న రెజ్లర్లులకు సంఘీభావంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్ నుంచి హిమాయత్‌నగర్‌లోని వైజంక్షన్ వరకు మంగళవారం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే బ్రిజ్‌భూషన్‌ను అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మైనర్‌తోసహా 7గురు రెజ్లర్లుపై లైంగిక వేధింపులకు పాల్పడిన శరణ్‌సింగ్ విషయంలో బిజెపి కేంద్ర నాయకత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని వారు ప్రశ్నించారు. రెజ్లర్లుకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, టి.శ్రీనివాస్‌రావు, శంకర్, ఎన్.బాలమల్లేష్, ఇటి నరసింహా , పశ్య పద్మ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, ఎం.డి.యూసఫ్, బి.హేమంత్‌రావు, ఎస్.ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయన నోటికి అడ్డూ.. అదుపు లేదు!

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన మంత్రి తలసాని

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించి ప్రారంభించిన సచివాలయంపై విపక్షాలు బిఆర్ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. మంగళవారం బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ధనియాలగుట్టలో రూ 8కోట్ల 54లక్షలతో అత్యా ధునికంగా నిర్మించిన వైకుంఠధామాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి తలసాని మాట్లాడుతూ తీవ్రపదజాలంతో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. సెక్రటేరియట్ అనేది ఈ రాష్ట్ర పౌరులందరికీ సంబంధించిన విషయం.. ఈ రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, అందించాలంటే సచివాలయమే కేంద్ర స్థానం. పాత సెక్రటేరియట్ స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తామంటే ఆరోజు (విపక్షాలు) ఎన్ని గొడవలు చేసారో అందరికీ తెలుసు. కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ రోజు వీరంతా సచివాలయంలోకి మేం కూడా వస్తాం అంటారు. అని నిప్పులు చెరిగారు. ఇది అద్భుతమైన సెక్రటేరియట్ అని, చూస్తే అమెరికాలోని వైట్‌హౌస్ చూడాలి. లేకపోతే తెలంగాణలో మన సచివాలయాన్ని చూడాలి అని తలసాని అభివర్ణించారు. రాజ్యాం గాన్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని, సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో తలసాని టీపీసీసీ చీఫ్ రేవంత్‌పై ఘాటైన పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆమె(ప్రియాంక గాంధీ) వచ్చింది. ఆమె ఒక డిక్లరేషన్ ఇచ్చింది. ఆ పొట్టివాడు డిక్లరేషన్ గురించి మాట్లాడుతాడు. ఆయన నోటికి అడ్డు అదుపు లేదు. ఎమ్మెల్యే, మంత్రి లేదు. అందరి గురించి అవాకులు, చవా కులు మాట్లాడుతాడు అంటూ రేవంత్‌రెడ్డి గురించి పరుషంగా మాట్లాడుతూ తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించారు. ఇంకొకరు మతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తిస్తున్నారు. వీరు మాకు బొట్టు పెట్టుకోవడం నేర్పు తారా? వారు సొంతంగా ఏమైనా ఆలయాలు నిర్మించారా? మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపు కోవాలని చూడటం దారుణమైన చర్య అన్నారు. చేసిన అభివృద్ధి ఏమి లేనపుడే ఇలా రెచ్చగొడుతుంటారని, ప్రజలకు అభివృద్ధి ఎవరూ చేస్తున్నారన్న విషయం ఇప్పటికే పూర్తిగా అర్ధమైందని, ప్రజలు అలాంటి పగటి వేషగాళ్లను నమ్మరని తలసాని అన్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా తార్నాక ఆర్టీసి ఆస్పత్రి

- అందుబాటులోకి మరో 25 ఐసియు పడకలు: ఎండి విసి సజ్జనార్



తార్నాక ఆర్టీసి హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్లను ప్రారంభిస్తున్న ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల ఆరోగ్యానికి సంస్థ పెద్ద పీట వేస్తూ కార్పొరేట్ హాస్పిటల్‌ల్లకు ధీటుగా ఆసుపత్రిలో సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీఎస్ఆర్టీసీ ఎండి వీసి సజ్జనార్ పేర్కొన్నారు. తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో నూతనంగా నిర్మించిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు 15 బెడ్ల మెడికల్, 10 బెడ్ల సర్జికల్ ఐసీయూలను మంగళవారం ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్లలోని వైద్య పరికరాలను పరిశీలించి హాస్పిటల్లో సిబ్బందికి అందుతున్న వైద్య సేవలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్య సంక్షేమంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించించడంతో పాటు సంస్థ అభ్యున్నతి దిశగా తీసుకెళ్లడానికి అందరి సహకారంతో ముందుకు వెళ్లుతున్నానని వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో మద్ద తుతో 25 ఐసీయూ బెడ్లతో పాటు అవసరమైన పరికరాలను సమకూర్చుకుం టున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రిపై గతంలో చాలా ఫిర్యాదులు వచ్చేయని నేడు ఆ పరిస్థితిలేకపోవడం మంచి పరిణామం అన్నారు.

**ఉద్యోగుల ఆరోగ్యం కోసం**

**హెల్త్ వలంటీర్ల వ్యవస్థ: ఎండి సజ్జనార్**

తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో ఉద్యోగుల సౌకర్యం కోసం కొత్తగా వాలంటీర్లను అన్ని డిపోలల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. వీరు ఉద్యోగుల ఆరోగ్యకరమైన అలవాట్లపై మాట్లాడుతారని, నిత్యం కౌన్సిలింగ్‌తో పాటు పలు సూచనలు చేస్తారని వెల్లడించారు. డాక్టర్లు సూచించిన సమయానికి అనుగుణంగా మందులు వేసుకునేలా, ఆహారపు అలవాట్లపై వీరు సూచిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సీపీఎం ఎస్.కృష్ణకాంత్, సీసీవోఎస్ విజయభాస్కర్, సీసీఈ రాంప్రసాద్, తార్నాక హాస్పిటల్లో ఓఎస్డీ సైదిరెడ్డి, ఆసుపత్రి సూపరెండెంట్ డా. శైలజామూర్తి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గెలుపు కోసం కాంగ్రెస్ వ్యూహం

### రాష్ట్రమంతా విలేజ్ కమిటీల ఏర్పాటు

### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ దృష్టి సారించింది. అందులో భాగంగానే విలేజ్ కమిటీలపై దృష్టి సారించింది. ఇక రానున్న రోజుల్లో కాంగ్రెస్ త్రిముఖ పోటీ పడే అవకాశం కనిపిస్తుంది. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ నెలకొందని చెప్పొచ్చు. అందులో భాగంగానే గ్రామీణ ఎన్నికల బృందాలపై దృష్టిసారించింది. ప్రతి మండలంలో కనీసం 25 మంది సభ్యులతో ఎన్నికల బృందాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందులో 40 శాతం మంది మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలతో పాటు 50 సంవత్సరాలలోపు వారు ఉంటారు. ఈ నెలాఖరులోగా రూరల్ ఎన్నికల టీమ్‌లు అన్ని అందుబాటులోకి రానున్నాయి. ముందస్తు ప్రచారశిక్షణ తరగతుల అనంతరం ఆ బృందం గ్రామాల్లో ప్రచారం చేయ నున్నారు. తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాలోని 600 మండలాలలో 13 వేలకు గ్రామపంచాయతీలు ఉన్నాయి.

### ఇంటర్‌లో ఫెయిల్ అవుతానని..

# ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ఉత్తీర్ణత



కృష్ణ (ఫైల్)

**కేసముద్రం, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమోనన్న భయంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తీరా ఫలితాలు వచ్చిన తర్వాత ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది. అప్పటికే కొడుకును పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆ తల్లిదండ్రులు తమ వాడు ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడని తెలిసి గుండెలవిసేలా రోదిస్తు న్నారు. కేసముద్రం మండలంలో పీక్లాతండా శివారు బోడగుట్టతండా ఈ విశాదానికి వేదికగా నిలిచింది. తండాకు చెందిన గుగులోతు లచ్చు, జో్యతిలకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో పెద్దవాడైన గుగులోతు కృష్ణ (19) ఇటీవల ఏటూరునాగారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు. మొదటి నుండి డాక్టర్ కావాలని కలలు కంటూ శ్రద్ధగా చదివి ఇంటర్మీడియట్ బైపీసి పూర్తి చేసాడు. డాక్టర్ కావాలనుకున్న తన కోరికను కూడా ఇంట్లోని తన గదిలో నినాదాల రూపంలో రాసుకున్నాడు. పరీక్షలు రాసి ఇంటికొచ్చిన కృష్ణ ఒకరోజు తల్లి దండ్రులు ఇంట్లోలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షలు తాను సరిగా రాయలేకపోయానని, డాక్టర్ కావాలనుకున్న కోరిక తీరని పరిస్థితి ఉందని అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఉరివేసుకునే ముందు కృష్ణ వదిలిన సూసైడ్ నోట్‌లో పేర్కొనడంతో అప్పుడు దీనిపై పోలీసు కేసు కూడా నమోదైంది. కాగా మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో కృష్ణ 1000మార్కులకు 892 మార్కులు సాధించి ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు.

# ఒఆర్ఆర్ పచ్చదనానికి ముగ్గురు ఐఎఫ్ఎస్‌ల బృందం

### డ్రిప్ సిస్టమ్, పూలమొక్కలపై అధ్యయనం

### పచ్చదనం ప్రత్యేకతలను వివరించిన డైరెక్టర్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఔటర్‌రింగ్ రోడ్డు పచ్చదనాన్ని చూసి ఇండియన్ ఫారెస్టు సర్వీస్ అధికారులు ఫిదా అయిపోయారు. దేశంలో ఎక్కడా లేదనివిధంగా ఏకంగా 160 కిలోమీటర్ల మేరకు పచ్చదనం నిర్వహణ కోసం నిరంతరంగా పనిచేసే ఒఆర్ఆర్ డ్రిప్ సిస్టం స్కోడా సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది. 1989 నుంచి 2014 బ్యాచ్‌లకు చెందిన తొమ్మిది రాష్ట్రాల నుంచి 16 మంది ఐఎఫ్ఎస్ అధికారుల బృందం 'ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్ మెంట్ : నీడ్ అండ్ మెథడ్స్ ఫర్ అసెస్‌మెంట్' అనే అంశంపై కంపల్సరీ ట్రైనింగ్ కోర్సులో భాగంగా మంగళవారం ఓఆర్ఆర్ గ్రీనరిని ఆద్యంతరం సందర్శించారు. వీరిలో 1989 బ్యాచ్‌కు చెందిన సీనియర్ పిసిసిఎఫ్ ఓంప్రకాష్ సింగ్ ఉన్నారు. ఓఆర్ఆర్ నిర్వహణలో తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఎ అర్బన్ ఫారెస్టు డైరెక్టర్ డా.బి.ప్రభాకర్ ఓఆర్ఆర్ గ్రీనరి నిర్వహణలో తీసుకుంటున్న మెలకువలను వివరించారు. వరల్డ్ గ్రీన్ అవార్డు అందుతున్న తరువాత తమ బాధ్యత ఎంతో పెరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ మార్గదర్శకంతో, మెట్రోపాలిటన్ కమిషనర్ అరవిందకుమార్ పర్యవేక్షణలో అనతి కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు గ్రీనరి నిర్వహణ కోసం ప్రత్యేకంగా డ్రిప్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఓఆర్ఆర్ మొత్తం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరిగాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఓఆర్ఆర్ క్షేత్రస్థాయి పర్యటన తదుపరి నానక్‌రాం గూడలోని ఓఆర్ఆర్ డ్రిప్ ఆటోమేషన్ సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది, ఓఆర్ఆర్ మీద వివిధ రకాల ఫ్లవరింగ్ ప్లాంట్లు చూసి అధికారులు ముగ్ధులయ్యారు. యేడాది పొడవుగా ఔటర్ రింగ్‌రోడ్డుపై పూల మొక్కలు కనువిందు చేస్తాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంట సర్వీస్ రోడ్డులో ఉన్న సోలార్ సైకిల్ ట్రాక్ పనులను కూడా ఐఎఫ్ఎస్ అధికారుల బృందం పరిశీలించింది. ఆ తరువాత వారు హెచ్ఎండిఏ దుండిగల్ నర్సరీని పరిశీలించారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

# మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

### గ్రా. 41 ఎండిఎంఎ, ద్విచక్రవాహనం స్వాధీనం

**మేడ్చల్ మే 9, ప్రభాతవార్త:** అత్యంత ప్రమాదకరమైన నిషేధిత మాదకద్రవ్యాలను దొంగ చాటుగా విక్రయిస్తున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వరంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు వివరాల ప్రకారం ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదారి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన పోతిరెడ్డి మెహర్ బాబా (30) గత కొంతకాలంగా నగరంలోని బేగంపేట్ కుందన్ బాగ్‌లో గల వరద అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా విలాసవంతంగా బతకాలనీ ఉద్దేశంతో అత్యంత ప్రమాదకరమైన ఎండిఏ డ్రగ్ మాదకద్రవ్యాన్ని విక్రయించేందుకు గాను ఢీల్లీకి చెందిన జిన్ని అనే వ్యక్తితో పరిచయం ఏర్పరచుకొని గత రెండు సంవత్సరాలుగా నగరంలో ఈ డ్రగ్ విక్రయిస్తున్నాడు.కాగా గత కొంతకాలంగా తప్పించుకుని తీరుగుతున్న ఇతను మేడ్చల్ పోలీసులకు పట్టుబడ్డాడు..మేడనచల్ ఎస్ఓటీ పోలీసుల అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టపూర్ గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం పక్కన 8వ తేది సుమారు 6గంటల సమయంలో మెహర్ బాబా మాదకద్రవ్యాలు విక్రయిస్తుండగా అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు కాపు కాసి పట్టుకున్నారు.కాగా అతని వద్ద నుండి 41 గ్రాముల ఎండిఎంఏతో పాటు రెండు సెల్‌ఫోన్లు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ రూ. 3లక్షల 40వేలు ఉంటుందని పేర్కొన్నారు.అత్యంత చాకచక్యంతో పట్టుకున్న ఎస్ఓటి పోలీసులుతోపాటు మేడ్చల్ పోలీసులను అభినందించిన ఏసిపి వారికి నగదు రివార్డులను ప్రకటించారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేలా చర్యలు తీసుకోండి

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** దేశంలోని 56శాతం గల బిసిల జనాభా అభివృద్ధికి కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అలాగే కేంద్రబడ్జెట్‌లో రెండులక్షకోట్లు, పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హాంసరాజ్ గంగారామ్‌ను ఎంపి.ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న చైర్మన్‌ను మంగళవారం తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 75ఏళ్లుగా దేశ జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు విద్యా,ఉద్యోగ, ఆర్థిక , రాజకీయ ,సామాజిక రంగాల్లో అన్యాయం చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కనుక అన్నికులాల వారికి వారివారి జనాభా ప్రకారం వాటా దక్కాలన్నారు. కానీ మనదేశంలో బిసిలకులాలకు ఏరంగంలో కూడా వాటా దక్కలేదన్నారు. అందుకే రాజ్యాంగబద్ధమైన జాతీయ బిసి కమిషన్ జోక్యం చేసుకుని బిసిలకు అన్నిరంగాల్లో వాటా దక్కేలా చూడాలని కోరినట్లు తెలిపారు. చైర్మన్ కలిసిన జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్,నందగోపాల్, వేముల రామకృష్ణ, సుధాకర్, జోషి రాఘవ,నిఃల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హాంసరాజ్ గంగారామ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

# చౌటుప్పల్ డివిజన్‌లో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ

## జూన్ 9వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ -ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి

*చౌటుప్పల్, మే 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని భూదాన్‌పోచంపల్లి, చౌటుప్పల్, నారాయణ పురం, రామన్నపేట, వలిగొండ మండలాల్లో వివిధ కారణాల వల్ల ఖాళీగా ఉన్న చౌక దరల దుకానాలు, నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన గ్రామాల్లో ఏర్పాటు చేసిన షాపులు మొత్తం 34 ఖాళీల భర్తీకి గాను బుధవారం చౌటుప్పల్ ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డివిజన్‌లోని ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను భర్తీ చేయాలన్న ఆదేశాల మేరకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు. భూదాన్‌పోచంపల్లి మండంలోని శివారెడ్డిగూడెం(ఓసి), దోతిగూడెం(ఓసి మహిళ), పెద గూడెం(ఇడబ్ల్యూఎస్), కప్రాయిపల్లి(ఇడబ్ల్యూఎస్ మహిళ), దంతూరు (ఓసి), అంతమ్మ గూడెం(బిసి–ఎ), ధర్మారెడ్డిపల్లి(ఓసి మహిళ), సాయినగం (హియరింగ్ హాండీక్యాపుడ్), మామిళ్లగూడెం (ఓసి)లకు కేటాయించారు.



చౌటుప్పల్ మండంలోని మసీదుగూడెం(ఓసి మహిళ), లింగారెడ్డిగూడెం(ఎస్సీ), చౌటుప్పల్–1 (ఓసి), జైకేసారం–2 (బిసి–ఇ మహిళ) కాగా నారాయణపురం మండలంలోని చిమిర్యాల (ఎస్సీ), లింగావారిగూడెం(ఓసి), డాకుతండా(ఎస్టీ మహిళ), వెంకంబావితండా(ఎస్టీ), గుడితండా(ఎస్టీ), తుంబావితండా(ఓసి), కడపగండితండా (ఎస్టీ మహిళ),సీత్యతండా(ఎస్టీ), చిల్లాపురం–2 (బిసి–ఎ), రామన్నపేట మండంలోని తుమ్మల గూడెం–2(ఎక్స్.ఎస్/ఓసి), దుబ్బాక(బిసి–డి మహిళ), కొమ్మాయిగూడెం(ఓసి మహిళ), ఎల్లంకి–1 (ఓసి మహిళ), ఎల్లంకి–3 (ఎస్సీ మహిళ), వలిగొండ మండలంలోని నర్సాపురం (బిసి–బి మహిళ), దుప్పల్లి–2(బిసి–ఎమహిళ), చిత్తాపురం(ఎస్సీ మహిళ), దాసిరెడ్డిగూడెం(ఎస్సీ), వెల్వర్తి–1 (విహెచ్ మహిళ), నర్సాయిగూడెం (బిసి–సి) కేటగిరిలకు కేటాయించారు. కనీస అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఎలాంటి నేరపూరిత చరిత్ర లేకుండా ఉండాలన్నారు. 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వయస్సు మధ్య ఉన్నవారై షాపు పరిధిలో అనగా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల పరిధిలో నివాసియై ఉండా లన్నారు. దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తామన్నారు. డీలర్ల ఎంపిక కోరం వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్షలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను కార్యాలయ నోటీసు బోర్డుపై ఉంచబడుతుందన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై బెదిరింపులు సరికాదు - సిపిఎం

*గరిడేపల్లి, మే 10 ప్రభాతవార్త*

ఉద్యోగ భద్రతకోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు దిగడం సరికాదని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను రె గ్యులర్ చేయాలంటు గత 11రోజులుగా శాంతియుతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తుంటే వారిని ఈనెల 9వతేదివరకు విధుల్లో చేరాలని డిమాండ్ చేస్తు లేకపో తే తొలగిస్తామని బెదిరించటం అప్రజాస్వామికమని అన్నారు. సమస్యలపై నిరవధిక దీక్ష చేపట్టిన వారి సమస్యలను పరిష్కరించకుండ నియంతృత్వ దోరణి అవలంబించడం అన్యాయమన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలాన్ని పూర్తిచేసుకున్న జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన



మాట ప్రకారం ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతోపాటు విధుల్లో ఉండగా చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు దోసపాటి సుధాకర్, సైదులు, వెంకన్న, రామ్, బొమ్మకంటి వెంకటేశ్వర్లు తదిత రులు పాల్గొన్నారు.

## బీబీనగర్ మండల టాపర్లుగా జశ్వంత్, మనుషా

*బీబీనగర్, మే 10 ప్రభాతవార్త*

పదవతి తరగతి వార్షిక ఫలితాలను బుధవారం ప్రకటించగా బీబీనగర్ మండలంలో ఉత్తమ ఫలితాలను సాధించారు. బీబీనగర్ మండలంలోని బట్టుగూడెం పాఠశాలకు చెందిన బి.జశ్వంత్ 9.5 జిపిఎ, గూడూరు ఉన్నత పాఠశాలకు చెందిన మనుషాలు ఉత్తమ ప్రతిభ కనపర్చి 9.5 జిపిఎ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. కొండమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కె.సింధు శ్రీ 9.3, గూడూరు పాఠశాలకు చెందిన పి.భార్గవి 9.2 జిపిఎలు సాధించి మండలంలో టాపర్లుగా నిలిచినట్లు ఎంఇఓ పి.నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మొత్తం 245 మంది విద్యార్థుల్లో 115 మంది బాలురు,130 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా 198 మంది విద్యార్థులు ఉత్తీర్ణత





సాధించారు. ఇందులో 82 మంది బాలురు, 116 మంది బాలికలు ఉన్నారు. మొత్తం మండల వ్యాప్తంగా 81 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

*చౌటుప్పల్, మే 10 ప్రభాతవార్త*



పంచాయతీ కార్యదర్శుల సమ్యస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, ఎండి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, నర్సింహా, బత్తుల దాసు, వెంకటేశం, బాలరాజు, బాలయ్య, యాదయ్య, శ్రీనివాస్, పెంటయ్య, జానీ తదితరులున్నారు.

# కల్వర్టును పరిశీలించిన ఎంపిపి

*బీబీనగర్, మే 10 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం మక్త అనంతారం గ్రామంలోని బునాదిగాని కాల్వపై ఉన్న కల్వర్టు తెగిపోయి రాకపోకలకు ఇబ్బంది అవుతుంది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పసులాది లావణ్య శ్రీనివాస్, ఉప సర్పంచు బస్వయ్య, రగామ రైతు సమన్వయ కో–ఆర్డినేటర్ అంజిరెడ్డి, టెంపుల్ చైర్మన్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు రాములు, రైతులు, గ్రామస్తులు తదితరులున్నారు.



# రానున్న ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

*బీబీనగర్, మే 10 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిప రొంపి బాల చందర్‌కి బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి బిజెపి కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు నాషబోయిన సాయి, బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు మెట్టు వినోద్, నాయకులు బొర్ర వెంకటేశం తదితరులున్నారు.

# అభివృద్ది పనుల పరిశీలన

*బీబీనగర్, మే 10 ప్రభాతవార్త*



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి చేపట్టిన ఓపెన్ జిమ్ ఏర్పాట్లను బుధవారం ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. అదే విధంగా రూ.1.70 కోట్లంతో చేపటిటన ఎంఆర్ఆర్ నిధుల ద్వారా జమీలాపేట నుంచి మహదేవపురం రోడ్డు, జమీలాపేట గ్రామంలో వేసిన అంతర్గత రోడ్లను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి విజయలక్ష్మీ పాండురంగంగౌడ్, సర్పంచు కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, ఉప సర్పంచు శ్రీకాంత్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులున్నారు.

# ఎమ్మెల్యే కూసుకుంట్లను కలిసిన రజక సంఘం ప్రతినధులు

*చౌటుప్పల్, మే 10 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో నిర్మించతలపెట్టిన దోబీఘాట్ నిర్మాణ పనులను త్వరిత గతిన ప్రారంభించాలని కోరుతూ బుధవారం వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డిల ఆద్వర్యంలో రజక సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అద్యక్షులు మలిగె నర్సింహా, మలిగె దశరథ, మలిగె బాలక్రిష్ణ, బీమగోని శ్రీరాములు, మలిగె కృష్ణ, చంద్రయ్య, జంగయ్య, రాజు, పకీర్, మహేందర్ తదితరులున్నారు.

## మునుగోడులో తిరిగి కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

*చౌటుప్పల్, మే 10 ప్రభాతవార్త*

రానున్న ఎన్నికల్లో మునుగోడులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి అనా న్నరు. చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ బుధవారం ఆయన ప్రకటించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం త్వరలోనే మున్సిపల్ వార్డుల కమిటీలను సైతం ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, సీనియర్ నాయకులు ఎండి.ఖయ్యూం, కేతరాజు అచ్చయ్య, ముప్పిడి సైదులుగౌడ్ తదితరులున్నారు.



## డీహైడ్రేషన్‌తో దినేష్‌కార్తీక్‌కు అస్వస్థత

**బెంగళూరు:** ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి చవిచూసిన ఆర్సీబీజట్టుకు మరోషాక్ తగిలింది. ఆ జట్టులో ఫినిషర్ దినేష్‌కార్తీక్ అనారోగ్యం పాలయ్యాడు. ఐపిఎల్ మొదలైనప్పటినుంచి డికె అంతగా ఫామ్‌లో లేడు. అయితే గత రెండుమ్యాచ్‌ల్లో కొంత టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. ముంబయితో మ్యాచ్‌లో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లోనే 30 పరుగులుచేసిన డీకే ఆర్సీబీ 199 పరుగులుచేయడంలో కీలకపాత్రపోషించాడు.

ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఔట్ అయి పెవిలియన్‌వెళ్లేసమయంలో డీకే తడబడ్డాడు. కిందకు వంగిపోయి ఇబ్బందిపడుతూ మైదానం వీడాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆడలేదు. దీనితో అనూజ్‌రావత్ కీపింగ్‌చేసాడు. డీకే అనారోగ్యంపై ఫ్యాన్స్‌కూడా కలత చెందారు. ఆర్సీబీ కోచ్ సంజయ్ బంగర్ స్పందిస్తూ బ్యాటింగ్‌చేస్తున్నపుడు డీకే డీహైడ్రేషన్‌కు గురయ్యాడని చెప్పాడు. ఆకారణంగానే ఆతడు అనారోగ్యం పాలయ్యాడని, క్రీజును వీడే క్రమంలో వాంతులు కూడా చేసుకున్నాడని వచ్చే మ్యాచ్‌సమయానికి ఆతడు రికవరీ అవుతాడనే భావిస్తున్నట్లు బంగార్ తెలిపాడు. మధ్యలో మూడునాలుగురోజుల గ్యాప్ ఉన్నందున మందులువాడి రికవరీ కాగలడని కోచ్ తెలిపాడు.

ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ యువ బ్యాటర్లు అవకాశాలు వినియోగించుకోవడం లేదన్నాడు. అనూజ్‌రావత్, షాబాజ్ అహ్మద్ వంటివారికి ఛాన్స్ ఇచ్చినా వాటిలో సక్సెస్ కాలేకపోతున్నారన్నాడు. వీరు రింకూసింగ్‌ను ఉదాహరణగా తీసుకోవాలని చెప్పాడు.

# వన్డే ప్రపంచకప్‌లో ఆసీస్‌తోనే భారత్‌పోరు!



### అక్టోబరు 5 నుంచి నవంబరు 18 వరకూ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరుగనున్న వన్డేప్రపంచకప్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ రూపొందించింది. ఐపిఎల్ 2023 సీజన్‌ముగిసిన వెంటనే ఈషెడ్యూలును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లమధ్య అహ్మదాబాద్‌లోనే నరేంద్రమోడీ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతంది. అక్టోబరు ఐదున ఈ మ్యాచ్‌తో వన్డేప్రపంచకప్‌కు శ్రీకారం జరుగుతుంది. నవంబరు 18న అహ్మదాబాద్ వేదికగానే ఫైనల్‌మ్యాచ్‌జరుగుతుంది. ఇక భారత్ తన తొలిమ్యాచ్‌ను చెన్నైలోని చేపాక్ వేదికగా ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలి యాతో తలపడుతుంది. 13వ ఎడిషన్ వన్డే కప్‌లో మొత్తం 10 జట్లు పోటీపడతాయి. ఆసీస్‌తో తొలి పోరు అనంతరం భారత్ అక్టోబరు 15న పాకిస్థాన్‌తో తలపడుతుంది. మొత్తం పది స్టేడియంలను సిద్ధంచేసింది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ధర్మశాల, ముంబై, మొహాలి, రాజ్‌కోట్, గౌహతి, రాయ్‌పూర్, హైదరాబాద్‌మైదానాలు ప్రపంచకప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక వన్డేకప్ కోసం భారత్ వచ్చేందుకు పాకిస్థాన్‌సైతం అంగీకరించింది. మొత్తం పదిజట్ల మధ్య 48 మ్యాచ్‌లు జరుగుతాయి. ఎనిమిది జట్లు ఇప్పటికే మెగా టోర్నీకి అర్హత సాధించాయి. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించగా మరోరెండుజట్లు క్వాలిఫయర్స్ ఆడి టోర్నీకి అర్హత సాధిస్తాయి. వెస్టిండీస్, శ్రీలంక, నేపాల్, యుఎఇ, ఐర్లాండ్, జింబాబ్వే, నెదర్లాండ్స్, ఒమన్, స్కాట్లాం డ్‌ల మధ్య ప్రపంచకప్ క్వాలిఫయర్స్ జరుగుతాయి.




## ఆస్కార్ విజేతలతో ధోనీ

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌రేసులో పోటాపోటీగా ఆడుతు ఫైనల్ కప్పుకొట్టే లక్ష్యంతో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకెప్టెన్ బుధవారం ఆస్కార్ విజేతలను కలుసుకున్నారు. డాక్యుమెంటరీ విభాగంలో ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్రంలో కనిపించిన బొమన్, బెల్లీలతోపాటు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్‌ను ధోనీ ప్రత్యేకించి కలుసుకుని ఆస్కార్ పురస్కారం లభించడం పట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా ధోనీ జెర్సీనెంబరు ఏడుతోను, వారి ప్రత్యేక పేర్లను ముద్రించి ఉన్న జెర్సీలను వారికి బహూకరించారు. చెన్నై సూపర్‌కింగ్స్‌యాజమాన్య ప్రతినిధులు ధోనీని వీరికి పరిచయం చేసారు. విశిష్టసేవలకు పురస్కారం లభించిందని ఈసందర్భంగా ధోనీ వారిని అభినందించారు. అత్యంత అరుదైన వ్యక్తులను కలుసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వారితో ధోనీ దిగిన ఫోటోలను సిఎస్కె తన అధికారిక ట్విట్టర్‌లో షేర్‌చేసింది.

## కోహ్లీతో ఘర్షణను మళ్లీ రాజేస్తున్న హాక్!

### సోషల్‌మీడియాలో వెక్కిరిస్తూ పోస్టు

**ముంబయి:** ఆర్సీబీ, లక్నోజట్లమధ్య జరిగిన వివాదం మళ్లీ రాజుకుంది. ఆర్సీబీ స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీ, లక్నోజట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హక్, మెంటార్ గంభీర్‌మధ్య తలెత్తిన ఘర్షణ తెలిసిందే. కోహ్లీమరిచిపోయినా ఆఫ్ఘన్ ఆటగాడు లక్నో జట్టు ప్లేయర్ నవీన్ ఉల్‌హక్ మాత్రం వదిలేలాలేదు. ఈనెల 1వ తేదీనుంచి వివాదం రాజుకుంటూనే ఉంది. వాంఖడే మైదానంలో ముంబయి బెంగళూరు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లోనాలుగు బంతులు ఎదుర్కొన్న విరాట్‌కోహ్లీ ఒక్క పరుగు మాత్రమేచేసి క్యాచ్‌ఔట్ అయ్యాడు. ఆసమయంలో నవీన్ ఉల్‌హక్ సోషల్‌మీడియాలో విరాట్‌నుద్దేశించి పరోక్షంగా పోస్టుపెట్టాడు. తన ఇన్‌స్టాలో ఒకఫోటోను స్టోరీగా పెట్టాడు. ముంబయి, బెంగళూరు, మ్యాచ్‌ను తాను టివిలోచూస్తున్న దృశ్యాన్ని ఇన్‌స్టాలో పెట్టిన నవీన్ ఉల్‌హక్ స్వీట్ మ్యాంగోస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ముంబయి ఇండియనన్స గెలుపునకు చేరువైనపుడు కూడా నవీన్ ఉల్‌హక్ మరోపోస్టుపెట్టాడు. రౌండ్‌నబర్‌టీ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈపోస్టులతో హక్ ఆర్సీబీకి, కోహ్లీకి కౌంటర్ ఇచ్చాడని ఫ్యాన్స్ భావిస్తున్నాడు. ఈ వివాదాన్ని మళ్లీ నవీన్ రాజేస్తున్నట్లు చెపుతున్నారు. అనవసరంగా రెచ్చగొట్టవద్దని కెరీర్‌లో తీవ్రంగా నష్టపోతావంటూ కోహ్లీఫ్యాన్స్ సోషల్‌మీడియాలో నవీన్‌ను హెచ్చరిస్తున్నారు.



## రోహిత్ ఔట్ పట్ల అంపైర్ల తప్పిదం!

**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ పరుగులు చేయనప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. రోహిత్ ఔట్‌పై ఫీల్డ్ అంపైర్లు తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు కారణం. గతనెల 30న రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌శర్మ బౌల్డ్ అయిన తీరు వార్తల్లోకివచ్చింది. సందీప్‌శర్మ వేసిన బంతి వికెట్లకు తాకిందని అంపైర్ ఔట్ ఇచ్చాడు. కానీ వికెట్‌కీపర్‌సంజూశాంసన్ స్టంప్స్‌కి చాలా దగ్గరగా ఉండటంతో గ్లౌజ్‌లు తాకే బెయిల్స్‌కింద పడ్డాయని రోహిత్‌ఫ్యాన్స్ ఆరోపించారు. అందుకు ప్రతిగా ఐపిఎల్ వివరణ ఇచ్చింది. సందీప్ వేసిన బంతి తగలడంతోనే బెయిల్స్ కిందపడినట్లు స్పష్టంగా ఉన్న విడియోను ఐపిఎల్‌షేర్‌చేసింది. మళ్లీ ముంబయి, బెంగళూరు మ్యాచ్‌లోను ఇదే తరహా ఘటన జరిగింది. 200పరుగుల ఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో హసరంగ వేసిన ఆరో ఓవర్‌లో రోహిత్‌క్రీజ్ వదిలి ముందుకొచ్చి ఆడేందుకు ట్రైచేసాడు. బంతి బ్యాట్‌కు తగలకుండా బ్యాటర్‌ప్యాడ్‌కు తగిలింది. హసరంగా అప్పీల్‌చేయగా అంపైర్‌నాటౌట్‌గా ప్రకటించాడు. బౌలర్ రివ్యూకు ఆసక్తిచూపించలేదు. కానీ ఆర్సీబీ కెప్టెన్ ఫాప్ డుప్లెసిస్‌మాత్రం రివ్యూ తీసుకున్నాడు. అల్ట్రాఎడ్జ్‌లో బంతి రోహిత్ బ్యాట్‌కు తగలకుండా నేరుగా ప్యాడ్‌కే తగిలినట్లు తేలింది. బాల్‌ట్రాకింగ్‌చేయగా బంతి వికెట్లను తాకినట్లు తేలడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. రోహిత్ క్రీజునుంచి వచ్చిన దూరం చెక్‌చేయకుండా బంతి వికెట్లకు తాకిందని గుడ్డిగా ఔట్ ఇచ్చారని రోహిత్‌ఫ్యాన్స్ మండిపడ్డారు. ఐసిసి నిబంధనలమేరకు స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ముందుకువస్తే ఎల్బీడబ్ల్యు ఛాన్స్‌లేదు. బెంగలూరు మ్యాచ్‌లో రోహిత్ స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ఎక్కువదూరం వచ్చాడని, అక్కడే బంతి ప్యాడ్‌ను తాకిందని ఫ్యాన్స్ పేర్కొన్నారు. డిఆర్‌ఎస్‌లో దూరం చెక్‌చేయకుండా థర్డ్ అంపైర్ ఎలా డిసైడ్‌చేస్తాడని ఫ్యాన్స్ మండిపడ్డారు. రోహిత్ పరంగా అంపైర్లు తొందరపడ్డారని, అది ఔట్‌కాదని మహ్మద్‌కైఫ్, మునాఫ్ పటేల్‌వంటి మాజీలు కూడా పేర్కొన్నారు.


## ఐసిసి కొత్తమోడల్‌తో బిసిసిఐకి కాసుల పంట!



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) కొత్త మోడల్ ప్రకారం బిసిసిఐకి కాసుల వర్షం కురుస్తోంది. ఐసిసి సైకిల్‌లో ఏకంగా సాలీనా 230 మిలియన్ డాలర్లు అంటే మన లెక్కల్లో సుమారు 19వేల కోట్ల ఆదాయం రానున్నది. ఐసిసిలో మిగతా భాగస్వాములతోపోలిస్తే చాలా ఎక్కువ. ఐసిసికి వచ్చే 60 కోట్ల డాలర్ల ఆదాయంలో 38.5 శాతం బిసిసిఐకి దక్కుతుంది. వచ్చే ఐసిసి సైకిల్‌లో బిసిసిఐ ఏటా 230 మిలియన్ డాలర్లు అందుకుంటుంది. ఐసిసిలో బిగ్‌త్రీగా చెప్పే మూడు క్రికెట్‌బోర్డుల్లో బిసిసిఐ ఒకటి. మిగిలిన రెండు ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, క్రికెట్ ఆస్ట్రేలియాలున్నాయి. ఇవిరెండూ అంత లాభసాటి ఆదాయాలతో లేవు. ఇసిబి ఏటా 41.33 మిలియన్ డాలర్లు, క్రికెట్ ఆస్ట్రేలియా ఏటా 37.53 మిలియన్ డాలర్లుసంపాదిస్తున్నాయి. ఐసిసి కేవలం మీడియా హక్కులరూపంలోనే నాలుగేళ్లలో 3.2 బిలియన్ డాలర్లు సంపాదిస్తోంది. వీటిలో అత్యధికంగా భారత మార్కెట్లనుంచే వస్తుంది. నాలుగేళ్ల ఐసిసి సైకిల్‌కు డిస్నీ స్టార్ ఏకంగా మూడు బిలియన్ డాలర్లు చెల్లించింది. ఈమూడుబోర్డుల తర్వాత పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు ఏటా 30 మిలియన్ డాలర్లు అందుతాయి. బిసిసిఐకి మొత్తంగా ఈనాలుగేళ్లలో 924 మిలియన్ డాలర్లు అందుతాయి. ఐసిసి సంపాదన మరింతపెరిగితే బిసిసిఐ సంపాదన సులువుగానే బిలియన్ డాలర్ల మార్కు దాటేస్తుంది. ఇంగ్లండ్‌బోర్డుతోపోలిస్తే బిసిసిఐ ఆర్జన 82శాతం ఎక్కువ. ఇసిబి నాలుగేళ్లలో 165 మిలియన్ డాలర్లే సంపాదిస్తుంది. అయితే కొత్త పంపిణీ నమూనాపై మిగిలిన బోర్డులు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాతనే కొత్తమోడల్ అమలుకువస్తుంది.

## సుప్రీంకు అదానీ-హిండెన్‌బర్గ్‌పై నిపుణుల కమిటీ నివేదిక

**వాషింగ్టన్, మే 10:** అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ సంస్థ చేసిన సంచలన ఆరోపణలపై సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ తన నివేదికను సమర్పించింది. అదానీగ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి తన షేర్లను కొనిపిస్తూ కృత్రిమంగా వాటి ధరలు పెంచుకుంటూ పోయిందని, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడిందని, రిలేటెడ్ పార్టీ లావాదేవీలను దాచి పెట్టిందంటూ హిండెన్‌బర్గ్ ఎన్నో సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాకుండా తన ఆరోపణలకు మద్దతుగా ఓ నివేదికను విడుదలచేసింది. దీంతో అదానీ గ్రూపు షేర్లు యేడాది గరిష్టాల నుంచి 70శాతం వరకు పడిపోయి, తర్వాత కొంత కోలుకున్నాయి. హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు, అదానీ షేర్ల పతనం నేపథ్యంలో కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశించింది. ఇందుకు రెండు నెలల గడువు ఇచ్చింది.




అలాగే సమాంతరంగా నిపుణులతో మరో కమిటీని నియమిస్తూ మార్చి 2న ఆదేశాలు జారీచేసింది. ఈ ఆరోపణల్లోని నిజా నిజాలపై నివేదిక సమర్పించాలని కోరింది. సెక్యూరిటీస్ చట్టం ఉల్లంఘనలు జరిగాయా, అదానీ గ్రూప్ విషయంలో నియంత్రణ సంస్థ వైఫల్యం ఉందా? ఇన్వెస్టర్లలో అవగాహన పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ఆదేశించింది. దీంతో నిపుణుల కమిటీ తన నివేదికను సీల్డ్ కవర్‌లో ఈ నెల 8న సుప్రీంకోర్టుకు సమర్పించింది. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ నెల 12న ఇది విచారణకు రానుంది. మరోవైపు అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ సంస్థ చేసిన ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు తమకు మరో ఆరు నెలల సమయం ఇవ్వాలంటూ సెబి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీం కోర్టు విచారించాల్సి ఉంది.

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 10:** బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ వారం ప్రారంభం నుండి పెరుగుతున్న బంగారం ధరల దూకుడు తగ్గడం లేదు. బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.250, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.280 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,100, 10 గ్రాముల 24 క్యారెట్లు



రూ.62,280 వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950 వద్ద, 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.57వేలు, 24క్యారెట్లు రూ.62,180 వద్ద ట్రేడవుతోంది. విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,420, 24 క్యారెట్లు రూ.62,640 వద్ద కొనసాగుతోంది.

## గో ఫస్ట్ దివాలా పిటిషన్‌కు ఎన్‌సిఎల్‌టి ఆమోదం

**ముంబై, మే 10:** ప్రముఖ విమానయాన సంస్థ గోఫస్ట్ దాఖలు చేసిన స్వచ్ఛంద దివాలా పరిష్కార ప్రక్రియ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ స్వీకరించింది. జస్టిస్ రామలింగం సుధాకర్, జస్టిస్ ఎల్‌ఎన్ గుప్తా నేతృత్వంలోని బెంచ్ ఈ మేరకు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. దివాలా పరిష్కారకర్తగా అభిలాష్ లాల్‌కు కంపెనీ నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. వాడియా గ్రూప్‌నకు చెందిన గోఫస్ట్ స్వచ్ఛంద దివాలా పిటిషన్‌పై విచారణ జరిపిన ఎన్‌సిఎల్‌టి, మే 4న ఆదేశాలు రిజర్వ్ చేసింది. త్వరితగతిన విచారణ జరపాలన్న విజ్ఞప్తి మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. గోఫస్ట్ చేయాల్సిన చెల్లింపులపై మారటోరియం విధించింది. అలాగే డైరెక్టర్ల బోర్డును సస్పెండ్ చేసింది. దివాలా పరిష్కార ప్రక్రియలో ఐఆర్‌పికి సాయమందించాలని సూచించింది. పరిష్కార ప్రక్రియ సమయంలో ఏ ఒక్క ఉద్యోగినీ తొలగించకూడదని ఆదేశంచింది.




ఎన్‌సిఎల్‌టి తీర్పును గోఫస్ట్ సిఇఒ కౌశిక్ కోనా స్వాగతించారు. ఈ ఆదేశాలను ఓ మైలురాయిగా చెప్పారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లు సరఫరా చేయకపోవడం వల్ల తమ విమానాలు నిలిచిపోయాయని, తద్వారా ఆర్థికంగా నష్టం తలెత్తిందని గోఫస్ట్ వెల్లడించిన విషయం విదితమే.

## టైర్ల తయారీ కంపెనీలకు భారీ లాభాలు!



**ముంబై, మే 10:** ప్రస్తుత యేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయ టైర్ల తయారీ సంస్థలు మెరుగైన లాభాలను సాధించాయి. తక్కువ రబ్బరు ఖర్చులు, భారత వాహన మార్కెట్లో అమ్మకాలు ఊపందుకోవడం వంటి అంశాలు కలిసొచ్చాయని కంపెనీలు తెలిపాయి. అంతేకాకుండా కంపెనీ మార్జిన్‌లను పెంచుకునేందుకు ఉత్పత్తుల ధరలు పెంచడం కూడా గణనీయమైన లాభాల వృద్ధికి కారణమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. సమీక్షించిన మార్చి త్రైమాసికంలో అపోలో టైర్స్ లాభాలు 4 రెట్లు వృద్ధితో రూ.113 కోట్ల నుంచి రూ.427 కోట్లకు పెరిగాయి. 2023 మొదటి మూడు నెలల్లో ఎంఆర్‌ఎఫ్, సియట్ వంటి ఇతర దేశీయ టైర్ కంపెనీలకు కూడా లాభాలు తెచ్చిపెట్టాయి. సియట్ టైర్స్ లాభాలు ఐదు రెట్లు పుంజుకోగా, ఎంఆర్‌ఎఫ్ లాభం రెండింతలు పెరిగింది. గతేడాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే టైర్ల తయారీలో వినియోగించే ముడి పదార్థాల ధరలు దాదాపు 11.2 శాతంతగ్గడంతో ఆదాయం 12శాతం పెరిగి రూ.6,247 కోట్లకుచేరుకుందని అపోలో టైర్స్ వెల్లడించింది. ఇటీవల కాలంలో కంపెనీ ఖర్చులు 5.6శాతం పెరిగాయి. ఇక అపోలో టైర్స్ ఒక్కో షేర్‌కు రూ.4 తుది డివిడెండ్‌ను ఇచ్చేందుకు కంపెనీ బోర్డు సిఫార్సు చేసింది.

## వాణిజ్యం


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. రోజంతా లాభనష్టాల మధ్య ఒడుదుడుకులకు గురైనప్పటికీ, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఓ వైపు ఆకర్షణీ య త్రైమాసిక ఫలితాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కలిసొచ్చినా, మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకా లు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో చివరికి సెన్సెక్స్ 179 పాయింట్లు పుంజుకొని 61,940.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.80 పాయింట్లు పెరిగి 18,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 8.199 రూపాయలుగా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## ఐపిఒకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా

**ముంబై, మే 10:** గతకొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపిఒలు అడపదడప కనిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ కంపెనీ కూడా తన ఐపిఒను మార్కెట్లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు చెందిన జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రారంభించడానికి కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. ఈ కంపెనీ పోర్టుల వ్యాపారంలో కొనసాగుతోంది. సజ్జల్ జిందాల్ నేతృత్వంలోని ఈ కంపెనీ ఐపిఒ ద్వారా 2,800 కోట్ల రూపాయలనుసమీకరించాలని నిర్ణయించింది. ఒక్కో షేరును రూ.2 ముఖ విలువతో ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థాపిత కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ, హ్యాండిల్ చేయబడిన




కార్గో వాల్యూమ్‌లలో వృద్ధిపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పోర్ట్ సంబంధిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లో ఒకటిగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యంపరంగా దేశంలో రెండవ అతిపెద్ద వాణిజ్య పోర్ట్ ఆపరేటర్‌గా కంపెనీ కొనసాగుతోంది.

## చిప్ వ్యాపారంపై వేదాంత ఫోకస్..

**ముంబై, మే 10:** వేదాంత లిమిటెడ్ తన సెమీకండక్టర్ వ్యాపారానికి సలహాదారుగా టెర్రీ డాలీని నియమించినట్లు ప్రకటించింది. దేశంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫ్యాబ్ యూనిట్, సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి వ్యూహాత్మక సలహాలు, ఇన్‌పుట్‌లను అందించేందుకు ఈ నియామకం దోహదపడనుంది.




టెర్రీ డాలీ నియామకంపై వేదాంత-ఫాక్స్‌కాన్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ సిఇఒ డేవిడ్ రీడ్ సంతోషం వ్యక్తం చేశారు. శాంసంగ్‌తో అధునాతన సాంకేతికతపై వ్యూహాత్మక కూటమిని స్థాపించడంతో, ఐబిఎం మైక్రోఎలక్ట్రానిక్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడంలో టెర్రీ కీలక పాత్ర పోషించారు. డాలీ ఐబిఎంలో 26 సంవత్సరాల పాటు పనిచేశారు. ఈ క్రమంలో కంపెనీలో అనేక హోదాల్లో సేవలు అందించారు. ఐబిఎం కంపెనీలో చేరడానికి ముందు టెర్రీ అమెరికా ఆర్మీలో అధికారిగా ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించారు. ఆయన వెస్ట్ పాయింట్‌లోని యుఎస్ మిలిటరీ అకాడమీ నుంచి ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీతో గ్రాడ్యుయేట్, ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డిప్లొమసీ, టఫ్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ సంబంధాలలో మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. సెమీ కండక్టర్ పరిశ్రమ నుంచి నాయకులను ఆకర్షించడానికి వేదాంత ప్రపంచ వ్యాప్తంగా దూకుడుగా టాలెంట్ అక్విజిషన్ డ్రైవ్ నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.



# సేంద్రియ సాగులో మహిళలను ప్రోత్సహిస్తూ..

**కష్టాల కొలిమిలోంచి వచ్చిన వాళ్లకే కన్నీటి విలువ తెలుస్తుంది. చిన్న వయసులో కుటుంబ బాధ్యతలు మోసిన సామళ్ల శ్వేత.. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబా వ్యధని అర్థం చేసుకున్నారు. వాళ్లకు అండగా నిలిచారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి విశిష్ట మహిళా పురస్కారాన్ని అందుకున్న ఆమె తన ప్రయాణం గూర్చి తెలుసుకుందాం..**

మాది సిద్ధిపేట దిగువ మధ్యతరగతి కుటుంబం. అమ్మ భారతమ్మ కూలీ. నాన్న కృష్ణ హమాలీ పని చేసేవారు. నాకో చెల్లి ఇద్దరు తమ్ముళ్లు, అమ్మానాన్నలు ఇద్దరూ పనులకు వెళ్తే చెల్లి, తమ్ముళ్లను నేను చూసుకునేదాన్ని ఇంటి పనుల్లో పడి.. పదో తరగతి ఫెయిల్ అయ్యా. దాంతో పెళ్లి చేద్దాం అన్నారు. అప్పుడు మా పెద్దమ్మ కొడుకు అడ్డుపడి మళ్లీ పరీక్ష రాసేలా చేశాడు. ఉపకార వేతనాలతో ఇంటర్ నెట్టుకొచ్చా. అమ్మకు తోడుగా చిన్నచిన్న పనులకు వెళ్తూ ఉండేదాన్ని. డిగ్రీ అయిపోయిన వెంటనే మా బాబాయి సిసిసి (కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్) అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చారు. ఉద్యోగం దొరికిందని సంబరపడ్డా. నా మొదటి జీతం రూ. 4 వేలు.

**ఒక్కొక్కరిది ఒక్కో కథ...** 18 ఏళ్లకే పెళ్లి... పిల్లలు వ్యవసాయంలో వచ్చిన నష్టాన్ని భరించలేక భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకే లేనప్పుడు కోడలెందుకు అన్నారు అత్తింటివాళ్లు. ఆమెకు చావు తప్ప వేరే దారి లేదనుకున్నప్పుడు ఆవిడ దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పా, ఆర్థికంగా మా సంస్థ ఆదుకుంటుంది అని భరోసా ఇచ్చాను. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వ్యవసాయం చేసి అప్పుల పాలయ్యారు. భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. అటు పుట్టింటికి ఇటు అత్తింటికి కాక మిగిలిపోయిందా మహిళ. ఈ పదేళ్లలో ఇలాంటి ఎన్నో కన్నీటి కథలు విన్నా. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కనుక్కోవడం, వారిని పరామర్శించడం, ధైర్యం చెప్పడం, ఎక్స్‌గ్రేషియాకు ఎలా దరఖాస్తు చేసుకునేలా చూడటం ముఖ్యంగా పిల్లలు కూలి పనులకు వెళ్లకుండా బడులకు పంపేదాన్ని. చిన్నవయసులో భర్తను కోల్పోయిన వారితో పదోతరగతి పరీక్షలు రాయించేవాళ్లం. వాళ్లని కలిసి వారి బాగోగులు తెలుసుకునేటప్పుడు కళ్లల్లో నీళ్లు తిరిగేవి. కూలీనాలీ చేసుకుంటూ బతుకు బండిని లాగే ఆడవాళ్లే ఎక్కువ. చేసిన అప్పులు తీర్చడానికి పస్తులుండేవారు. వాటిని తీర్చలేక లైంగిక వేధింపులను ఎదుర్కొన్న వారూ ఉన్నారు. కొన్నాళ్లకు చేస్తున్న పనిమీద మమకారం పెరిగింది. ఏదో రకంగా సమాజానికి ఉపయోగపడుతున్నందుకు సంతోషం కలిగింది. మావారు అశోక్ కారు డ్రైవర్. ఉద్యోగం వదిలేసి అత్తగారి ఊరు జనగామకు వెళ్లిపోయా. ఆయన జీతంతో ఇల్లుగడవడం కష్టంగా ఉండేది. ఏడు నెలల తరువాత సిద్ధిపేటకు మకాం మార్చి పాత ఉద్యోగంలోనే చేరాను.

**సిసిసి మంచి నేలమ్మ...** ఒంటరిగా ఉన్న, సన్నకారు మహిళా రైతులు, ఆత్మహత్యలు చేసుకున్న బాధిత కుటుంబ సభ్యులను ఏకతాటిపైకి తేవాలనుకున్నా. వీళ్లందర్ని కలిపి నేలమ్మ అనే సంఘాన్ని ఏర్పాటు చేశాం. ఇది సిసిసి అధ్వర్యంలో నడిచే మరో సంస్థ 17 గ్రామాల్లో 202 మందిని ఒక సమూహంగా చేశాం. వారి సమస్యలు వారే పరిష్కరిచుంకునేలా శిక్షణ ఇచ్చాం. బాధితులకు సాయం ఆలస్యం కాకూడదనే నేలమ్మ లక్ష్యం. నేలమ్మ ద్వారా స్థానికంగా మహిళలకు తరగతులు నిర్వహిస్తున్నాం. హక్కులను చెబుతున్నాం. ఆహార పదార్థాలు తయారు చేసేలా శిక్షణ ఇస్తున్నాం. పాడి సమకూరుస్తున్నాం. చుట్టుపక్కల దాదాపు 60 ఎకరాల్లో సేంద్రియ సాగు చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వీటన్నింటికి చందాల ద్వారా వచ్చిన మొత్తాన్ని ఉపయోగిస్తున్నాం. ఒకప్పుడు ఆడపిల్లలని బరువుగా భావించేవారు. కానీ ఇప్పుడు మా అమ్మకు నేనే పెద్ద కొడుకుని, పెళ్లికి ముందు ఆడపిల్ల బయట తిరగడం ఏంటీ అనేవారు. పెళ్లి తరువాత ఆ పెత్తనాలేంటి అనేవారు. అనేవాళ్లు ఏం చేసినా అంటూనే అంటారు. మనం నిజాయితీగా ఉన్నప్పుడు అవేమీ పట్టించుకోకూడదు. నా సేవలకు మెచ్చి తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశిష్ట మహిళా పురస్కారాన్ని అందించడం చాలా సంతోషంగా అనిపించింది. కమ్యూనిటీ మొబైజర్ వృత్తిని ఎంచుకోవడం నా జీవితాన్నిలా మలుపు తిప్పుతుందని అనుకోలేదు. ❑



# పండ్లలో రారాజు మామిడి..



**వేసవికాలం వచ్చిందంటే ఎప్పుడెప్పుడు మార్కెట్లోకి వస్తుందో అని ఎదురుచూసే పండు మామిడి పండు ఈ పండు తినడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుంది. మామిడి పండును పండ్లలో రారాజుగా పిలుస్తారు.**

- ఇందులో ఉండే పొటాషియం మరియు మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను నివారిస్తుంది. విటమిన్ సి మరియు ఫైబర్ శరీరంలో హాని చేసే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.
- మామిడి పండును తినడం వల్ల పంటి నొప్పి, చిగుళ్ల సమస్యలు, చిగుళ్ల నుండి రక్తం కారడం వంటి సమస్యలు దూరమవుతాయి. నోటిలోని బ్యాక్టీరియా నశిస్తుంది. దంతలు శుభ్రపడతాయి. పంటిపై ఎనామిల్ కూడా ధృడంగా ఉంటుంది.
- మామిడిపండు మంచి జీర్ణకారి. ఇది అజీర్ణం మరియు అరుగుదల సరిగా లేకపోవడం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మామిడి పండ్లను తీసుకోవడం ద్వారా సన్నగా ఉన్నవారు సహజవంతమైన బరువు పెరిగే అవకాశం ఉంది.
- దానిలో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో మామిడిపండ్లను తీసుకోవడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందు లో ఉండే కాపర్ ఎర్ర రక్తకణాల వృద్ధికి దోహదపడుతుంది.
- ఈ పండులో వుండే విటమిన్లు, ఖనిజాలు గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్య సమస్యలను తగ్గిస్తుంది. చర్మపు ఆరోగ్యాన్ని పెంచుతుంది. మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది. శృంగారంలో ఆసక్తిలేని వారికి శృంగార వాంఛ ను కలిగిస్తుంది.
- మామిడిపండు లో శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచే బిటాకెరోటిన్ అనే పదార్థం సమృద్ధిగా ఉంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. ❑





# ముడిలో పూ మాలలు !

'జుట్టున్నమ్మ ఏ కొప్పు అయినా పెడుతుంది కానీ .. ఆ కొప్పున పెట్టే పూలను మాత్రం కాస్త వైవిధ్యంగా అమర్చి అందంగా మెరిసిపోవాలని తహతహలాడుతోంది ఈ తరం. అందుకేనేమో అమ్మ, అమ్మమ్మలు వేసుకునే ముడిని ఇష్టపడుతున్నారు. అక్కడితో ఆగితే ఎలా! ఒకప్పటి రెట్రో ట్రెండ్ జడ కింద నుంచి పూలను పెట్టుకునే శైలిని అనుసరిస్తున్నారు. మల్లె, గులాబీ..వంటి పూలతో చేసిన ఈ మాలల్ని అడుగునుంచి అర్ధభాగంలో అమర్చి మురిసిపోతున్నారు. వాటిని మీరూ చూసేయండి.







# వీటితో అలసట దూరం..

కొంత మంది మహిళలకు తరచుగా అలసట ఆవరిస్తుంది. చిన్న పని కూడా చేయలేనన్నట్లుగా శరీరం మొండికేస్తుంది. ఇటు వంటి సమస్య అందరు మహిళల్లో అప్పుడప్పుడు బయట పడుతుందంటున్నారు నిపుణులు. ఇది శారీరక, మానసిక అలసట కావొచ్చు అని చెబ తున్నారు.

**సమయం :** కొందరు ప్రతి నిమిషమూ విలువైనదిగా చూస్తారు. దాంతో తీరిక లేకుండా పని చేయడానికి ప్రాధాన్యం ఇస్తారు. ఇది శరీరం, మెదడు పైన తెలియని ఒత్తిడి కలిగిస్తుంది. అప్పుడే విరామం అవసరమని అర్థం చేసుకోవాలి. కాసేపు నిద్రకు సమయాన్ని కేటాయించి చూడండి.

**కలిసిమెలిసి..** కొందరు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. దాంతో ఫోన్ వినియోగం ఎక్కువ. దీని ప్రభావం ఆకస్మాత్తుగా శరీరంలో శక్తి అంతా తగ్గిపోయినట్లుగా అనిపిస్తుంది. కుటుంబ సభ్యులతో గడిపితే మనసు తేలికవుతుంది.

**ఒత్తిడికి దూరంగా..** తెలియకుండానే మనసుని ఒత్తిడికి గురి చేస్తాం. అనవసర విషయాలకి ప్రాధాన్యం ఇస్తాం. ఇవన్నీ చెడు ప్రభావాన్ని కలిగిస్తాయి. ఏది ముఖ్యం అనే అవగాహన ఉంటే చాలు.

**ధ్యానం..** రోజూ అనగంట సేపు చేసే ధ్యానం మనసును ప్రశాంతంగా మారుస్తుంది. ఉదయంపూట, అలాగే రాత్రి నిద్రపోయేముందు పది నిమిషాలు చేసే ధ్యానం మంచి నిద్రను తెచ్చి పెడుతుంది.

**అలవాటు ..** ప్రతి ఒక్కరికీ అభిరుచులు ఉంటాయి. చిత్రలేఖనం, పుస్తకపఠనం, క్రీడలు, మొక్కల పెంపకం వంటివెన్నో ఉంటాయి. వాటిలో మనసుకు నచ్చింది ఎందచుకొని రోజూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. ఈ అలవాటు మనసుకు వ్యాయామంగా మారుతుంది.

**ప్రయాణం ..** కొత్త ప్రాంతాన్ని పర్యటించి రావడం లేదా బాల్యంలో తిరిగిన ప్రాంతాలను చూసిరావడం. ❑



## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# స్పైసీ సలాడ్

**కావలసిన పదార్థాలు :** కీరా దోసకాయ-ఒకటి, వేరుశనగ పొడి-రెండు స్పూన్లు, మిరియాల పొడి-అరస్పూను, పచ్చిమిర్చి-ఒకటి, ఆవాల పొడి-2 స్పూన్లు, ఎండుకొబ్బరి - స్పూను, నిమ్మరసం-స్పూను, ఆలివ్‌నూనె-స్పూను, నల్ల నువ్వులు-అర స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా కీరా చెక్కుతీసి ముక్కలుగా కత్తిరించాలి. గిన్నెలో కీరా ముక్కలు, వేరుశనగపొడి, మిరియాలపొడి, ఆవాల పొడి, పచ్చిమిర్చి ముక్కలు, ఎండుకొబ్బరి, ఆలివ్ నూనె, నిమ్మ రసం వేసి అన్నింటినీ బాగా కలిపితే జపనీస్ స్పైసీ కుకుంబర్ సలాడ్ సిద్ధం. ❑



# ఆమెలో న్యూరోటిజం లక్షణాలు!

**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న: కొంత మంది అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలు విస్మరించి ప్రవర్తిస్తుంటారు. కొందరు చట్టం, ధర్మం, మానవత్వం అనుసరించి వ్యవహరిస్తుంటారు. కొందరు స్వార్థంతో అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజలకు ద్రోహం చేస్తుంటారు. అందరు మంచి విద్యార్హతలు కలిగి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగంలోకి వస్తారు. ఉద్యోగ నిర్వహణకు అనుగుణంగా శిక్షణ పొందుతారు. అయితే వారి విధుల నిర్వహణలో ఒక్కొక్కరు ఒక విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. నేను ఇటీవల ఒక పనిమీద ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాను. అక్కడ అధికారి కొంత మెతక స్వభావికావడంతో మరొక విభాగం అధికారికి కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతలు అప్పగించారు. మహిళ అయిన ఆ అధికారి మహిళలపట్ల చాలా చులకనగా ప్రవర్తిస్తున్నది. మాకు జరిగిన అన్యాయం గూర్చి ప్రశ్నిస్తే చాల చులకనగా జవాబు చెప్పింది. ఒక అర్జీరాసి ఇచ్చి వెళ్ళు, వారం తరువాత అన్నీ పరిశీలించి వివరాలు చెపుతానన్నది. మేడమ్ అన్ని మీకు అందించాను కదా పది నిమిషాలలో చదివి నిర్ణయం చెప్తుంది అని అడిగితే నీవేమిటి నాకు చెప్పేది అంటూ ఈసడించుకున్నది. గతంలో కొన్ని కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం తనకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవలసివస్తుందని చెప్పాను. అవసరమైతే అధికారుల మీద కూడ ఫిర్యాధు చేయక తప్పదని చెప్పాను. దీంతో ఆమె రెచ్చిపోయింది. తన భర్త పేరున్న లాయరని, అవసరమైతే నామీద, నాతో పాటు వచ్చిన నా భర్త మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరించింది. అధికారులతో వాదించడం వల్ల మనకే నష్టమని భావించి బయటికి వచ్చేశాను. అక్కడ మాకు తారసపడిన మరొక ఉద్యోగికి మాగోడు వెళ్ళ బోసుకున్నాము. ఆయన సావదానంగా విని, ఆ అధికారికి స్వార్థం,అహంకారం ఎక్కువని చెప్పారు. మా పనిని బట్టి కనీసం లక్ష రూపాయలు లంచం ఇవ్వనిదే పనిచేయదని చెప్పారు. ఆమెకు అంత డబ్బు ఇవ్వడం కంటే హైకోర్టులో రిట్ వేసి డైరెక్షన్స్ ఇప్పించుకోమని సలహా ఇచ్చారు. ఆయన సలహామేరకు హైకోర్టులో రిట్ వేసి మాకు అనుకులంగా డైరెక్షన్స్ ఇప్పించుకున్నాము. దీని కోసం మాకు పాతిక వేలు ఖర్చు అయింది. అయితే చట్టం, ధర్మం, రూల్సు, రెగ్యులేషన్స్ తెలిసిన కొందరు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారో అర్థం కావడం లేదు. ఇలాంటి వారిని మార్చడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో తెలుపగలరు.

- ఒక సోదరి, చిత్తూరు



జవాబు: అమ్మా, మీరు మంచి ప్రశ్నవేశారు. ఒకే రకమైన విద్యార్హతలు ఉండి, పోటీ పరీక్షలు రాసి, శిక్షణ పొందిన వారు అందరూ ఒక రకంగా విధులు ఎందుకు నిర్వహించడం లేదన్నదన్న దానికిచాలా కారణాలు చెప్పవచ్చు. అవినీతి, స్వార్థం, దురాశ, లంచగొండితనం లాంటివి పైకి కనిపించే కారణాలు అయితే వారి ప్రవర్తనకు మాత్రం వారి దృక్పథం వ్యక్తిత్వమే ప్రధాన కారణం. ఉదాహరణకు లంచం ఆశించినా ఇస్తే తీసుకుదాం, ఇచ్చినంత తీసుకుందాం, ఇవ్వకపోయినా పరవలేదనుకునేవారు కొందరు. బెదిరించి, భయపెట్టి ముక్కుపిండి వసూలు చేసేవారు కొందరు. నిజాయితీగా పనిచేసేవారు మరికొందరు. ఉద్యోగ ధర్మాల నిర్వహణలో వారు వ్యవహరించే తీరునుబట్టి ఐదు రకాలుగా వర్గీకరించారు. నిష్కపటులు, మనసాక్షితో పనిచేసేవారు, అనుభవంతో అంగీకరించేవారు, బహిర్ముఖులు, న్యూరోటిజం ప్రవర్తన కలవారు, మీకు ఎదురైన ఆమె న్యూరోటిజం ప్రవర్తన గల అధికారిగా తెలుస్తోంది. ఇలాంటి వారికి స్వీయ శ్రేయస్సు, కోపం, ఆవేశం, అసహనం, ఉద్వేగలోపాలు, ఆందోళన చెందే తత్వం ఉంటుంది.ఇలాంటి వారిలో డిప్రెషన్ లక్షణాలు కూడా ఒక్కోసారి కనిపిస్తుంటాయి. అయితే ఇది ప్రవర్తనా లోపం అని వారు గుర్తించరు. సరైన శిక్షణ, క్రమ శిక్షణ చర్యలు, కౌన్సెలింగ్‌తో వారిలో మార్పు తీసుక రావచ్చు. ❑

# శక్తి నొసగుమా..

**ఆధ్యాత్మికం**



శ్రీమతి బాపత్ సాయిబాబాను సందర్శించింది. ఎనిమిది అణాలు దక్షణగా సమర్పించాలనుకుంది. ఆవిడ వద్ద డబ్బు ఉన్నది. మనసు మార్చుకున్నది. ఎనిమిది అణాలు ఎందుకులే, 4 అణాలు చాలు అనుకున్నది. సాయికి 4 అణాలు ఇచ్చింది. సాయి ఆమెతో 'మిగిలిన 4 అణాలు ఇవ్వక ఎందుకీ పేద బ్రాహ్మణుడిని మోసగిస్తావ్'? అన్నారు. ఆమె తన తప్పుకు సిగ్గుపడి మరో నాలుగు అణాలు సమర్పించింది. ధనము లేని సమయములో, సాయికి గాని ఎవరికి గాని దక్షణగా గాని, ధన సహాయము చేద్దామనిపిస్తుంది. కానీ, శక్తి ఉండదు. డబ్బు ఇవ్వ శక్తి ఉన్నప్పుడు, ఇచ్చే బుద్ధి ఉండదు (మనస్సు అంగీకరించదు) బాలాసాహెబ్ భాటే కుమార్తె జానకీబాయి తంప్లే. ఆమె భర్త మరణించాడు. ఆస్తికి వారసురాలయినది. ఆమె తండ్రి (ఆమె వివాహమునకు పూర్వము) షిరిడీకి చేరాడు సాయిని దర్శించాడు. ఇక ఉద్యోగం కూడా చేద్దామనిపించలేదు భాటేకు. జానకీబాయి తంప్లేకు ధనం వచ్చింది. తండ్రి భక్తిని చూచింది. సాయి మహత్తు ఆమెకు అవగతమే. ఆమకు ఉన్న స్థిర చిరాస్తులన్నీ పాయి సంస్థానానికి రాసి ఇచ్చింది. అది జనవరి 2వ తారీకు 1943. ఆమె కంటే చాలా ముందు రాధాకృష్ణమాయి సాయి సంస్థానాన్ని నెలకొల్పింది. ఎంతో సేవ చేసింది. ఆరతులు, చావడి ఉత్సవము ఆ మహనీయురాలి రూపకల్పనలే. రాధాకృష్ణమాయి తనువు చాలించింది. ఆమె మరణానంతరం ఆమె లేని లోటును తీర్చినది జానకీబాయి తంప్లే. ధనాన్ని సాయి పరం చేయటం ఒక మినహాయింపు. మరో విశేషం కూడా ఉన్నది. ఆమె సంస్థాన భోజన గృహాన్ని అత్యంత సమర్థవంతంగా నడిపించింది. దానినే సాయినాథుని సేవా మందిరంగా మార్చింది. ఆమె ఆరోగ్యముగా లేకున్నా, తన శరీరాన్ని సాయి భక్తుల కొరకు అరగతీసింది. వారికి ఆదర్శంగా తీసుకుని అందరూ ఏ కొంచెంగానైనా ఆచరించి చూపిస్తే చాలు, అదే పదివేలు. అప్పుడే మనకు సాయి ఆశీస్సులు లభిస్తాయి. సాయి చెప్పినట్లు మనకున్న దానిలో కొంతైనా ఇతరులకు పంచి వారిని సంతోషపరిస్తే సాయి మనసు సంతోషపరుస్తాడు.

**బుద్ధి నొసగుమా! శక్తి నొసగుమా !!**

- యం.పి.సాయినాథ్



# డీహైడ్రేషన్‌తో దినేష్‌కార్తీక్‌కు అస్వస్థత

**బెంగళూరు:** ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి చవిచూసిన ఆర్సీబీజట్టుకు మరోషాక్ తగిలింది. ఆ జట్టులో ఫినిషర్ దినేష్‌కార్తీక్ అనారోగ్యం పాలయ్యాడు. ఐపిఎల్ మొదలైన ప్పటినుంచి డికె అంతగా ఫామ్‌లో లేడు. అయితే గత రెండుమ్యాచ్‌ల్లో కొంత టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. ముంబయితో మ్యాచ్‌లో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. 18 బంతుల్లోనే 30 పరుగులుచేసిన డీకే ఆర్సీబీ 199 పరుగులుచేయడంలో కీలకపాత్రపోసించాడు.

ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఔట్ అయి పెవిలియన్‌వెళ్లేసమయంలో డీకే తడబడ్డాడు. కిందకు వంగిపోయి ఇబ్బందిపడుతూ మైదానం వీడాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆడలేదు. దీనితో అనూజ్‌రావత్ కీపింగ్‌చేసాడు. డీకే అనారోగ్యంపై ఫ్యాన్స్ కూడా కలత చెందారు. ఆర్సీబీ కోచ్ సంజయ్ బంగర్ స్పందిస్తూ బ్యాటింగ్‌చేస్తున్నపుడు డీకే డీహైడ్రేషన్‌కు గురయ్యాడని చెప్పాడు. ఆకారణంగానే ఆతడు అనారోగ్యం పాలయ్యాడని, క్రీజును వీడే క్రమంలో వాంతులు కూడా చేసుకున్నాడని వచ్చే మ్యాచ్‌సమయానికి ఆతడు రికవరీ అవుతాడనే భావిస్తున్నట్లు బంగార్ తెలిపాడు. మధ్యలో మూడునాలుగురోజుల గ్యాప్ ఉన్నందున మందులువాడి రికవరీ కాగలడని కోచ్ తెలిపాడు.

ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ యువ బ్యాటర్లు అవకాశాలు వినియోగించుకోవడం లేదన్నాడు. అనూజ్‌రావత్, షాబాజ్ అహ్మద్ వంటివారికి ఛాన్స్ ఇచ్చినా వాటిలో సక్సెస్ కాలేకపోతున్నారన్నాడు. వీరు రింకూసింగ్‌ను ఉదాహరణగా తీసుకోవాలని చెప్పాడు.

# వన్డే ప్రపంచకప్‌లో ఆసీస్‌తోనే భారత్‌పోరు!



## అక్టోబరు 5 నుంచి నవంబరు 18 వరకూ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరుగనున్న వన్డేప్రపంచకప్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూలును బిసిసిఐ రూపొందించింది. ఐపిఎల్ 2023 సీజన్‌ముగిసిన వెంటనే ఈషెడ్యూలును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లమధ్య అహ్మదాబాద్‌లోనే నరేంద్రమోడీ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతుంది. అక్టోబరు ఐదున ఈ మ్యాచ్‌తో వన్డేప్రపంచకప్‌కు శ్రీకారం జరుగుతుంది. నవంబరు 18న అహ్మదాబాద్ వేదికగానే ఫైనల్‌మ్యాచ్‌జరుగుతుంది. ఇక భారత్ తన తొలిమ్యాచ్‌ను చెన్నైలోని చేపాక్ వేదికగా ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలి యాతో తలపడుతుంది. 13వ ఎడిషన్ వన్డే కప్‌లో మొత్తం 10 జట్లు పోటీపడతాయి. ఆసీస్‌తో తొలి పోరు అనంతరం భారత్ అక్టోబరు 15న పాకిస్థా న్‌తో తలపడుతుంది. మొత్తం పది స్టేడియంలను సిద్ధంచేసింది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ధర్మశాల, ముంబై, మొహాలి, రాజ్‌కోట్, గౌహతి, రాయ్‌పూర్, హైదరాబాద్‌మైదానాలు ప్రపంచకప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక వన్డేకప్ కోసం భారత్ వచ్చేందుకు పాకిస్థాన్‌సైతం అంగీకరించింది. మొత్తం పదిజట్ల మధ్య 48 మ్యాచ్‌లు జరుగుతాయి. ఎనిమిది జట్లు ఇప్పటికే మెగా టోర్నీకి అర్హత సాధించాయి. భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించగా మరోరెండుజట్లు క్వాలిఫయర్స్ ఆడి టోర్నీకి అర్హత సాధిస్తాయి. వెస్టిండీస్, శ్రీలంక, నేపాల్, యుఎఇ, ఐర్లాండ్, జింబాబ్వే, నెదర్లాండ్స్, ఒమన్, స్కాట్లాం డ్‌ల మధ్య ప్రపంచకప్ క్వాలిఫయర్స్ జరుగుతాయి.

# కోహ్లీతో ఘర్షణను మళ్లీ రాజేస్తున్న హాక్!

## సోషల్‌మీడియాలో వెక్కిరిస్తూ పోస్టు

**ముంబయి:** ఆర్సీబీ, లక్నోజట్లమధ్య జరిగిన వివాదం మళ్లీ రాజుకుంది. ఆర్సీబీ స్టార్‌ప్లేయర్ విరాట్‌కోహ్లీ, లక్నోజట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హక్, మెంటార్ గంభీర్‌మధ్య తలెత్తిన ఘర్షణ తెలిసిందే. కోహ్లీమరిచిపోయినా ఆఫ్ఘన్ ఆటగాడు లక్నో జట్టు ప్లేయర్ నవీన్ ఉల్‌హక్ మాత్రం వదిలేలాలేడు. ఈనెల 1వ తేదీనుంచి వివాదం రాజుకుంటూనే ఉంది. వాంఖడే మైదానంలో ముంబయి బెంగళూరు జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లోనాలుగు బంతులు ఎదుర్కొన్న విరాట్‌కోహ్లీ ఒక్క పరుగు మాత్రమేచేసి క్యాచ్‌ఔట్ అయ్యాడు. ఆసమయంలో నవీన్ ఉల్‌హక్ సోషల్‌మీడియాలో విరాట్‌నుద్దేశించి పరోక్షంగా పోస్టుపెట్టాడు. తన ఇన్‌స్టాలో ఒకఫోటోను స్టోరీగా పెట్టాడు. ముంబయి, బెంగళూరు, మ్యాచ్‌ను తాను టివిలోచూస్తున్న దృశ్యాన్ని ఇన్‌స్టాలో పెట్టిన నవీన్ ఉల్‌హక్ స్వీట్ మ్యాంగోస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ముంబయి ఇండియనన్స గెలుపునకు చేరువైనపుడు కూడా నవీన్ ఉల్‌హక్ మరోపోస్టుపెట్టాడు. రౌండ్‌నబర్‌టీ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈపోస్టులతో హక్ ఆర్సీబీకి, కోహ్లీకి కౌంటర్ ఇచ్చాడని ఫ్యాన్స్ భావిస్తున్నాడు. ఈ వివాదాన్ని మళ్లీ నవీన్ రాజేస్తున్నట్లు చెపుతున్నారు. అనవసరంగా రెచ్చగొట్టవద్దని కెరీర్‌లో తీవ్రంగా నష్టపోతావంటూ కోహ్లీఫ్యాన్స్ సోషల్‌మీడియాలో నవీన్‌ను హెచ్చరిస్తున్నారు.

# రోహిత్ ఔట్ పట్ల అంపైర్ల తప్పిదం!



**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ పరుగులు చేయనప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. రోహిత్ ఔట్‌పై ఫీల్డ్ అంపైర్లు తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు కారణం. గతనెల 30న రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌శర్మ బౌల్డ్ అయిన తీరు వార్తల్లోకివచ్చింది. సందీప్‌శర్మ వేసిన బంతి వికెట్లకు తాకిందని అంపైర్ ఔట్ ఇచ్చాడు. కానీ వికెట్‌కీపర్‌సంజూశాంసన్ స్టంప్స్‌కి చాలా దగ్గరగా ఉండటంతో గ్లౌజ్‌లు తాకే బెయిల్స్‌కింద పడ్డాయని రోహిత్‌ఫ్యాన్స్ ఆరోపించారు. అందుకు ప్రతిగా ఐపిఎల్ వివరణ ఇచ్చింది. సందీప్ వేసిన బంతి తగలడంతోనే బెయిల్స్ కిందపడినట్లు స్పష్టంగా ఉన్న విడియోను ఐపిఎల్‌షేర్‌చేసింది. మళ్లీ ముంబయి, బెంగళూరు మ్యాచ్‌లోను ఇదే తరహా ఘటన జరిగింది. 200పరుగుల ఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో హసరంగ వేసిన ఆరో ఓవర్‌లో రోహిత్‌క్రీజ్ వదిలి ముందుకొచ్చి ఆడేందుకు ట్రైచేసాడు. బంతి బ్యాట్‌కు తగలకుండా బ్యాటర్‌ప్యాడ్‌కు తగిలింది. హసరంగా అప్పీల్‌చేయగా అంపైర్‌నాటౌట్‌గా ప్రకటించాడు. బైలర్ రివ్యూకు ఆసక్తిచూపించలేదు. కానీ ఆర్సీబీ కెప్టెన్ ఫాప్ డుప్లెసిస్‌మాత్రం రివ్యూ తీసుకున్నాడు. అల్ట్రాఎడ్జ్‌లో బంతి రోహిత్ బ్యాట్‌కు తగలకుండా నేరుగా ప్యాడ్‌కే తగిలినట్లు తేలింది. బాల్‌ట్రాకింగ్‌చేయగా బంతి వికెట్లను తాకినట్లు తేలడంతో థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. రోహిత్ క్రీజునుంచి వచ్చిన దూరం చెక్‌చేయకుండా బంతి వికెట్లకు తాకిందని గుడ్డిగా ఔట్ ఇచ్చారని రోహిత్‌ఫ్యాన్స్ మండిపడ్డారు. ఐసిసి నిబంధనలమేరకు స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ముందుకువస్తే ఎల్బీడబ్ల్యు ఛాన్స్‌లేదు. బెంగలూరు మ్యాచ్‌లో రోహిత్ స్టంప్స్‌నుంచి మూడు మీటర్లకంటే ఎక్కువదూరం వచ్చాడని, అక్కడే బంతి ప్యాడ్‌ను తాకిందని ఫ్యాన్స్ పేర్కొన్నారు. డిఆర్ఎస్‌లో దూరం చెక్‌చేయకుండా థర్డ్ అంపైర్ ఎలా డిసైడ్‌చేస్తాడని ప్యాన్స్ మండిపడ్డారు. రోహిత్ పరంగా అంపైర్లు తొందరపడ్డారని, అది ఔట్‌కాదని మహ్మద్‌కైఫ్, మునాఫ్ పటేల్‌వంటి మాజీలు కూడా పేర్కొన్నారు.



# ఆస్కార్ విజేతలతో ధోనీ


**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో పోటాపోటీగా ఆడుతు ఫైనల్ కప్పుకొట్టే లక్ష్యంతో ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుకెప్టెన్ బుధవారం ఆస్కార్ విజేతలను కలుసుకున్నారు. డాక్యుమెంటరీ విభాగంలో ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్రంలో కనిపించిన బొమన్, బెల్లీలతోపాటు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్‌ను దోనీ ప్రత్యేకించి కలుసుకుని ఆస్కార్ పురస్కారం లభించడం పట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా ధోనీ జెర్సీ నెంబరు ఏడుతోను, వారి ప్రత్యేక పేర్లను ముద్రించి ఉన్న జెర్సీలను వారికి బహూకరించారు. చెన్నై సూపర్‌కింగ్స్ యాజమాన్య ప్రతినిధులు ధోనీని వీరికి పరిచయం చేసారు. విశిష్టసేవలకు పురస్కారం లభించిందని ఈసందర్భంగా ధోనీ వారిని అభినందించారు. అత్యంత అరుదైన వ్యక్తులను కలుసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వారితో ధోనీ దిగిన ఫోటోలను సిఎస్కె తన అధికారిక ట్విట్టర్‌లో షేర్‌చేసింది.

# ఐసిసి కొత్తమోడల్‌తో బిసిసిఐకి కాసుల పంట!

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) కొత్త మోడల్ ప్రకారం బిసిసిఐకి కాసుల వర్షం కురుస్తోంది. ఐసిసి సైకిల్‌లో ఏకంగా సాలీనా 230 మిలియన్ డాలర్లు అంటే మన లెక్కల్లో సుమారు 19వేల కోట్ల ఆదాయం రానున్నది. ఐసిసిలో మిగతా భాగస్వాములతోపోలిస్తే చాలా ఎక్కువ. ఐసిసికి వచ్చే 60 కోట్ల డాలర్ల ఆదాయంలో 38.5 శాతం బిసిసిఐకి దక్కుతుంది. వచ్చే ఐసిసి సైకిల్‌లో బిసిసిఐ ఏటా 230 మిలియన్ డాలర్లు అందుకుంటుంది. ఐసిసిలో బిగ్‌త్రీగా చెప్పే మూడు క్రికెట్‌బోర్డుల్లో బిసిసిఐ ఒకటి. మిగిలిన రెండు ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, క్రికెట్ ఆస్ట్రేలియాలున్నాయి. ఇవిరెండూ అంత లాభసాటి ఆదాయాలతో లేవు. ఇసిబి ఏటా 41.33 మిలియన్ డాలర్లు, క్రికెట్ ఆస్ట్రేలియా ఏటా 37.53 మిలియన్ డాలర్లుసంపాదిస్తున్నాయి. ఐసిసి కేవలం మీడియా హక్కులరూపంలోనే నాలుగేళ్లలో 3.2 బిలియన్ డాలర్లు సంపాదిస్తోంది. వీటిలో అత్యధికంగా భారత మార్కెట్లనుంచే వస్తుంది. నాలుగేళ్ల ఐసిసి సైకిల్‌కు డిస్నీ స్టార్ ఏకంగా మూడు బిలియన్ డాలర్లు చెల్లించింది. ఈమూడుబోర్డుల తర్వాత పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు ఏటా 30 మిలియన్ డాలర్లు అందుతాయి. బిసిసిఐకి మొత్తంగా ఈనాలుగేళ్లలో 924 మిలియన్ డాలర్లు ఆందుతాయి. ఐసిసి సంపాదన మరింతపెరిగితే బిసిసిఐ సంపాదన సులువుగానే బిలియన్ డాలర్ల మార్కు దాటేస్తుంది. ఇంగ్లండ్‌బోర్డుతోపోలిస్తే బిసిసిఐ ఆర్జన 82శాతం ఎక్కువ. ఇసిబి నాలుగేళ్లలో 165 మిలియన్ డాలర్లే సంపాదిస్తుంది. అయితే కొత్త పంపిణీ నమూనాపై మిగిలిన బోర్డులు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాల్సి ఉంది. ఆ తర్వాతనే కొత్తమోడల్ అమలుకువస్తుంది.

# సుప్రీంకు అదానీ-హిండెన్‌బర్గ్‌పై నిపుణుల కమిటీ నివేదిక

**వాషింగ్టన్, మే 10:** అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన హిండెన్ బర్గ్ సంస్థ చేసిన సంచలన ఆరోపణలపై సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ తన నివేదికను సమర్పించింది. అదానీగ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి తన షేర్లను కొనిపిస్తూ కృత్రిమంగా వాటి ధరలు పెంచుకుంటూ పోయిందని, ఖాతాల్లో అవకతవకలకు పాల్పడిందని, రిలేటెడ్ పార్టీ లావాదేవీలను దాచి పెట్టిందంటూ హిండెన్‌బర్గ్ ఎన్నో సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాకుండా తన ఆరోపణలకు మద్దతుగా ఓ నివేదికను విడుదలచేసింది. దీంతో అదానీ గ్రూపు షేర్లు యేడాది గరిష్టాల నుంచి 70శాతం వరకు పడిపోయి, తర్వాత కొంత కోలుకున్నాయి. హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు, అదానీ షేర్ల పతనం నేపథ్యంలో కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశించింది. ఇందుకు రెండు నెలల గడువు ఇచ్చింది.




అలాగే సమాంతరంగా నిపుణులతో మరో కమిటీని నియమిస్తూ మార్చి 2న ఆదేశాలు జారీచేసింది. ఈ ఆరోపణల్లోని నిజా నిజాలపై నివేదిక సమర్పించాలని కోరింది. సెక్యూరిటీస్ చట్టం ఉల్లంఘనలు జరిగాయా, అదానీ గ్రూప్ విషయంలో నియంత్రణ సంస్థ వైఫల్యం ఉందా? ఇన్వెస్టర్లలో అవగాహన పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ఆదేశించింది. దీంతో నిపుణుల కమిటీ తన నివేదికను సీల్డ్ కవర్‌లో ఈ నెల 8న సుప్రీంకోర్టుకు సమర్పించింది. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వం లోని ధర్మాసనం ముందు ఈ నెల 12న ఇది విచారణకు రానుంది. మరోవైపు అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ సంస్థ చేసిన ఆరోపణల్లో వాస్తవాలను తేల్చేందుకు తమకు మరో ఆరు నెలల సమయం ఇవ్వాలంటూ సెబి సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై సుప్రీం కోర్టు విచారించాల్సి ఉంది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 10:** బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ వారం ప్రారంభం నుండి పెరుగుతున్న బంగారం ధరల దూకుడు తగ్గడం లేదు. బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.250, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.280 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,100, 10 గ్రాముల 24 క్యారెట్లు



రూ.62,280 వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950 వద్ద, 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద ట్రేడవుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.57వేలు, 24క్యారెట్లు రూ.62,180 వద్ద ట్రేడవుతోంది. విశాఖపట్నం, విజయవాడ, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,950, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.62,130 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,420, 24 క్యారెట్లు రూ.62,640 వద్ద కొనసాగుతోంది.

# గో ఫస్ట్ దివాలా పిటిషన్‌కు ఎన్‌సిఎల్‌టి ఆమోదం

**ముంబై, మే 10:** ప్రముఖ విమాన యాన సంస్థ గోఫస్ట్ దాఖలు చేసిన స్వచ్ఛంద దివాలా పరిష్కార ప్రక్రియ కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ స్వీకరించింది. జస్టిస్ రామలింగం సుధాకర్, జస్టిస్ ఎల్ఎన్ గుప్తా నేతృత్వంలోని బెంచ్ ఈ మేరకు బుధవారం కీలక ఆదేశాలు వెలువరించింది. దివాలా పరిష్కారకర్తగా అభిలాష్ లాల్‌కు కంపెనీ నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. వాడియా గ్రూప్‌నకు చెందిన గోఫస్ట్ స్వచ్ఛంద ఆదేశం చింది.




దివాలా పిటిషన్‌పై విచారణ జరిపిన ఎన్‌సిఎల్‌టి, మే 4న ఆదేశాలు రిజర్వ్ చేసింది. త్వరితగతిన విచారణ జరపాలన్న విజ్ఞప్తి మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. గోఫస్ట్ చేయాల్సిన చెల్లింపులపై మారటోరియం విధించింది. అలాగే డైరెక్టర్ల బోర్డును సస్పెండ్ చేసింది. దివాలా పరిష్కార ప్రక్రియలో ఐఆర్‌పికి సాయమందించాలని సూచించింది. పరిష్కార ప్రక్రియ సమయంలో ఏ ఒక్క ఉద్యోగినీ తొలగించకూడదని ఎన్‌సిఎల్‌టి తీర్పును గోఫస్ట్ సిఇఒ కౌశిక్ కోనా స్వాగతించారు. ఈ ఆదేశాలను ఓ మైలురాయిగా చెప్పారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లు సరఫరా చేయకపోవడం వల్ల తమ విమానాలు నిలిచిపోయాయని, తద్వారా ఆర్థికంగా నష్టం తలెత్తిందని గోఫస్ట్ వెల్లడించిన విషయం విదితమే.

# టైర్ల తయారీ కంపెనీలకు భారీ లాభాలు!

**ముంబై, మే 10:** ప్రస్తుత యేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో దేశీయ టైర్ల తయారీ సంస్థలు మెరుగైన లాభాలను సాధించాయి. తక్కువ రబ్బరు ఖర్చులు, భారత వాహన మార్కెట్లో అమ్మకాలు ఊపందుకోవడం వంటి అంశాలు కలిసొచ్చాయని కంపెనీలు తెలిపాయి. అంతేకాకుండా కంపెనీ మార్జిన్‌లను పెంచుకునేందుకు ఉత్పత్తుల ధరలు పెంచడం కూడా గణనీయమైన లాభాల వృద్ధికి కారణమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. సమీక్షించిన మార్చి త్రైమాసికంలో అపోలో టైర్స్ లాభాలు 4 రెట్లు వృద్ధితో రూ.113 కోట్ల నుంచి రూ.427 కోట్లకు పెరిగాయి. 2023 మొదటి మూడు నెలల్లో ఎంఆర్ఎఫ్, సియట్ వంటి



ఇతర దేశీయ టైర్ కంపెనీలకు కూడా లాభాలు తెచ్చి పెట్టాయి. సియట్ టైర్స్ లాభాలు ఐదు రెట్లు పుంజుకోగా, ఎంఆర్ఎఫ్ లాభం రెండింతలు పెరిగింది. గతేడాది మార్చి త్రైమాసికంతో పోలిస్తే టైర్ల తయారీలో వినియోగించే ముడి పదార్థాల ధరలు దాదాపు 11.2 శాతంతగ్గడంతో ఆదాయం 12శాతం పెరిగి రూ.6,247 కోట్లకుచేరుకుందని అపోలో టైర్స్ వెల్లడించింది. ఇటీవల కాలంలో కంపెనీ ఖర్చులు 5.6శాతం పెరిగాయి. ఇక అపోలో టైర్స్ ఒక్కో షేర్‌కు రూ.4 తుది డివిడెండ్‌ను ఇచ్చేందుకు కంపెనీ బోర్డు సిఫార్సు చేసింది.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. రోజంతా లాభనష్టాల మధ్య ఒడుదుడుకులకు గురైనప్పటికీ, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాల్లోకి మళ్లాయి. ఓ వైపు ఆకర్షణీ య త్రైమాసిక ఫలితాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కలిసొచ్చినా, మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకా లు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో చివరికి సెన్సెక్స్ 179 పాయింట్లు పుంజుకొని 61,940.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.80 పాయింట్లు పెరిగి 18,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 8.199 రూపాయలుగా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# ఐపిఒకు జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా

**ముంబై, మే 10:** గతకొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపిఒలు అడపదడప కనిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ కంపెనీ కూడా తన ఐపిఒను మార్కెట్లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు చెందిన జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపిఒ ప్రారంభించడానికి కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. ఈ కంపెనీ పోర్టుల వ్యాపారంలో కొనసాగుతోంది. సజ్జల్ జిందాల్ నేతృత్వంలోని ఈ కంపెనీ ఐపిఒ ద్వారా 2,800 కోట్ల రూపాయలనుసమీకరించాలని నిర్ణయించింది. ఒక్కో షేరును రూ.2 ముఖ విలువతో ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జెఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థాపిత కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ, హ్యాండిల్ చేయబడిన




కార్గో వాల్యూమ్‌లలో వృద్ధిపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పోర్ట్ సంబంధిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లో ఒకటిగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యంపరంగా దేశంలో రెండవ అతిపెద్ద వాణిజ్య పోర్ట్ ఆపరేటర్‌గా కంపెనీ కొనసాగుతోంది.

# చిప్ వ్యాపారంపై వేదాంత ఫోకస్..

**ముంబై, మే 10:** వేదాంత లిమిటెడ్ తన సెమీకండక్టర్ వ్యాపారానికి సలహాదారుగా టెర్రీ డాలీని నియమించినట్లు ప్రకటించింది. దేశంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫ్యాబ్ యూనిట్, సెమీకండక్టర్ అసెంబ్లింగ్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి వ్యూహాత్మక సలహాలు, ఇన్‌పుట్‌లను అందించేందుకు ఈ నియామకం దోహదపడనుంది. టెర్రీ డాలీ నియామకంపై




వేదాంత-ఫాక్స్‌కాన్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ సిఇఒ డేవిడ్ రీడ్ సంతోషం వ్యక్తం చేశారు. శాంసంగ్‌తో అధునాతన సాంకేతికతపై వ్యూహాత్మక కూటమిని స్థాపించడంతో, ఐబిఎం మైక్రోఎలక్ట్రానిక్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడంలో టెర్రీ కీలక పాత్ర పోషించారు. డాలీ ఐబిఎంలో 26 సంవత్సరాల పాటు పనిచేశారు. ఈ క్రమంలో కంపెనీలో అనేక హోదాల్లో సేవలు అందించారు. ఐబిఎం కంపెనీలో చేరడానికి ముందు టెర్రీ అమెరికా ఆర్మీలో అధికారిగా ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించారు. ఆయన వెస్ట్ పాయింట్‌లోని యుఎస్ మిలిటరీ అకాడమీ నుంచి ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీతో గ్రాడ్యుయేట్, ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డొప్లొమసీ, టఫ్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ సంబంధాలలో మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. సెమీ కండక్టర్ పరిశ్రమ నుంచి నాయకులను ఆకర్షించడానికి వేదాంత ప్రపంచ వ్యాప్తంగా దూకుడుగా టాలెంట్ అక్విజిషన్ డ్రైవ్ నిర్వహిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.

## పదిలో టాప్ మోడల్ స్కూల్ విద్యార్థులు

*తిరుమలగిరి 10 ప్రభాతవార్త*





తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రథమస్థానంలో నిలిచారు. బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మోడల్ స్కూల్‌కు చెందిన దొంగరి సునిత, నిమ్మనగోటి నందిని, కందిమల్ల అక్షిత 9.7 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మాట్లాడుతూ పాఠశాల నుండి 87 మంది విద్యార్థులు పదిలో పరీక్ష రాయగా 83 మంది ఉత్తీర్ణులయ్యారని పదిలో ప్రథమస్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెట్టారని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో :

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తిరుమలగిరి మండలం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 83 శాతం ఉత్తీర్ణులయ్యారు. బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివి పరీక్షలు రాసిన విద్యార్థులు 309 మందికి గాను 259 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులు 167 మంది పరీక్షలు రాయగా 162 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ శాంతయ్య తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనులను పరిశీలించి జిల్లా వైద్యాధికారి

*తిరుమలగిరి 10 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరుగుతున్న పనులను జిల్లా వైద్యాధికారి డా.కోటచలం బుధవారం పరిశీలించారు. అలాగే సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సహజ కాన్పులను పెంచాలని కోరారు. గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ డిపో ఏర్పాటు చేసి ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట డా.వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, నర్సింహ్మారెడ్డి, రమాదేవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగనివాడి కేంద్రాలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

*తిరుమలగిరి 10 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల, గుండెపురి గ్రామాల్లోని అంగనివాడి కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ జి.అనసూయ బుధవారం తనిఖీ చేశారు. తాటిపాముల గ్రామంలో అంగనివాడి సెంటర్‌ను, నర్సరీ, సెర్ప్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. గుండెపురి గ్రామంలో సెర్ప్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలును వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ఆమె వెంట ఏపిఎం సైదయ్య, ప్రతాప్, అంగనివాడి టీచర్, సెర్ప్ నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబుల జేబులకు చిల్లు

*తిరుమలగిరి 10 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు తగ్గిస్తూ మందుబాబులకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. అయిన దేవుడు వరమిచ్చిన పూజారి వరమియ్యడనే చందంగా వైన్స్ షాపులు యజమానులు మాత్రం కొత్త ధరలను తుంగలో తొక్కి పాత ధరలకే మద్యం అమ్ముతూ మందుబాబులను దోచుకుంటున్నారు. ఇదేమిటని మద్యం బాబులు అడిగితే మా దగ్గర పాత స్టాకు ఉన్నంత వరకు పాత రేట్ల ప్రకారమే విక్రయిస్తామని కొత్త రేట్ల పట్టిక రాలేదని చెప్పుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం రేట్లు తగ్గిస్తూ క్వాటర్‌కు రూ.10, ఆఫ్‌కు రూ.20, ఫుల్‌కు రూ.40 తగ్గిస్తూ జిఓ జారీ చేసినప్పటికి తిరుమలగిరి వైన్స్ షాపు యజమానులు మాత్రం ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ వారి ఇష్టం వచ్చిన పాత రేట్లకే విక్రయిస్తున్నారని పలువురు మద్యం బాబులు తెలిపారు. ఇదేమిటని అడిగితే మా దగ్గర పాత స్టాకు ఉన్నంత వరకు పాత రేట్లకు విక్రయించి కొత్త స్టాకు వచ్చిన తర్వాత కొత్త రేట్ల ప్రకారం విక్రయాలు జరుగుతాయని అంటున్నారు. గతంలో మద్యం రేట్లు పెరిగిన వెంటనే పాత స్టాక్ ఉన్న పెరిగిన రేటు ప్రకారం అమ్మకాలు జరిగాయని ఇప్పుడు మాత్రం



తగ్గిన రేట్ల ప్రకారం ఎందుకు అమ్మకాలు జరగడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి ఎక్కువ రేట్లకు అమ్ముతున్న చర్యలు తీసుకొని వారి లైసెన్స్ రద్దు చేయాలని పలువురు మందుబాబులు కోరుతున్నారు.

ఎక్సైజ్ సిఐ బాలునాయక్‌ను వివరణ కోరగా పాత స్టాక్ ఉన్నంత వరకు పాత రేట్లకు అమ్మి కొత్త స్టాక్ ఇంకా రాలేదని సమాధానం చెప్పారు.

## కంటి వెలుగు కార్యక్రమం చూపులేని వారి పాలిట వరం

*తుంగతుర్తి 10 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం చూపు లేని వారికి ఒక వరమని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడేపల్లి వేణు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సూర్య తండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై కళా బృందంచే ఆటపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా కంటి వెలుగు హరితహారం సీజనల్ వ్యాధులు పరిసరాల పరిశుభ్రత నీటి సంరక్షణ తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల కో ఆర్డినేటర్‌గా కొండగడుపుల ప్రవీణ్‌కుమార్

*తుంగతుర్తి 10 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల ప్రవీణ్‌కుమార్‌ను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ తుంగతుర్తి మండల కో ఆర్డినేటర్‌గా నియమించారు. ఈ మేరకు బుధవారం ప్రవీణ్‌కుమార్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులను గుర్తించి మండల కో ఆర్డినేటర్‌గా బాధ్యతను అప్పగించడం జరిగిందన్నారు. నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక పాలనను అంతమొందిస్తూ ఎన్ఎస్‌యుఐ బలోపేతానికి కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మండల నాయకులతో పాటు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### పది ఫలితాలలో నాగార్జున విద్యార్థుల ప్రభంజనం

*నూతనకల్ 10 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో మండలంలోనే అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించడంతో పాటు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి మరోసారి ప్రభంజనాన్ని సృష్టించారు. 10 గ్రేడ్ పాయింట్లకు గాను వేల్పుల గౌతమ్ 9.8, ఈగ యోనిత 9.3, జాటోత్ రాజేష్ 9.3, జటంగి ముఖేష్ 9.3, మహ్మద్ సన 9.2, ఎలుగుబల్లి వర్షిత 9.2, సయ్యద్ తహసేన్ 9.0, ఉప్పుల సురేష్ 9.0 అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యా బృందానికి పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు యాదగిరి, రమేష్, సందీప్, వీరన్న, సాయిరాం, యశ్వంత్, రాజేశ్వరి, శ్రీలత, ప్రియాంక, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో మెరిసిన బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు

### - 100 శాతం ఉత్తీర్ణత, ఇరువురి విద్యార్థులకు 10/10

*నేరేడుచర్లటౌన్ మే 10 ప్రభాతవార్త*



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురం బిసి ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విజయదుందుభి మ్రోగించింది. పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు దగ్గుపాటి జగదీష్ 10/10 జిపిఏ, కీతా అరవింద్ 10/10 జిపిఏ సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ బి.వెంకటప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొత్తం 78 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100 శాతంఫలితాలను నమోదు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత ఫలితాలు సాధించామని తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

*అడవిదేవులపల్లి మే 10 ప్రభాతవార్త*



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మండల ఎంపిపి బాలాజీనాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చాంప్లాతండా గ్రామపంచాయితీ అస్లాంతండాలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడాపోటీలను ఆయనప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలాజీనాయక్ మాట్లాడుతూ క్రీడలు శారీరక ధారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుండే క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని క్రీడాపోటీలలో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను పట్టించుకో కుండా క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడలలో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని తెలిపారు. ఈ కార్య క్ర మంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, జిలకరకుంటతండా సర్పంచ్ కుర్ర పకీరా, కొర్ర అశోక్‌నాయక్, బాల సోమ్లు, మంగ్లు, క్రిష్ణ, రంగా,

# కామ్రేడ్ జలగం జనార్దన్ 2వ వర్ధింతి సభను జయప్రదం చేయండి

***నకిరేకల్, మే 10, ప్రభాతవార్త:***

విప్లవ కమ్యూనిస్టు నాయకుడు సిపిఐ(యంయల్) న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అగ్ర నాయకులు కామ్రెడ్ జలగం జనార్దన్, జన్నుసార్, జన్నుభాయ్ 2వ వర్థింతి సందర్భంగా నకిరేకట్ పట్టణంలో మే 21వ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని కామ్రేడ్ జనార్దన్ జన్నుభాయ్ అభిమానులు, విప్లవ శ్రేణులు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు ఇందూరు సాగర్ అన్నారు. నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ముఖ్యుల సమావేశం అంబటి చిరంజీవి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ కామ్రేడ్ జన్ను ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మారుమోగిన పేరని జిల్లా ప్రజలకు జన్ను సారుగా సుపరిచితుడుగా 40ఏళ్ళ సుధీర్ఘ విప్లవ జీవితం కొనసాగించినాడని అన్నారు. విప్లవోద్యమ నేత కామ్రేడ్ జన్నన్న ధైర్యంగా ఉండేవారని మిగితా కామ్రేడ్స్‌కు ధైర్యాన్ని నూరి పోసేవారని అన్నారు. సిసిఊ(యంఎల్) న్యూ డెమోక్రసి రాష్ట్ర కమిటి సభ్యులు ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి అగ్రనేత కామ్రేడ్ జనార్ధన్ (జన్నుభాయ్) రెండవ వర్థింతి సందర్భంగా సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున సభ జరుగుతుందని తెలిపారు. పీడిత ప్రజల విముక్తి కోసం, దోపిడి, పీడన, అంతం కోసం, సమసమాజ స్థాపన కోసం భారత విప్లవ ఉద్యమంలో అగ్రభాగానా నిలబడి అనేక ఇబ్బందులను ఎదుర్కొని జీవితాన్ని ప్రజా




క్షేత్రంలో చివరి వరకు నిలబడి ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన కామ్రెడ్ జన్నన్నకు విప్లవ జోహార్లు అర్పించాలని తెలిపారు. ప్రజలపై తీవ్రమైన ఎటువంటి ఆర్థిక భారాన్ని మోపడం కోసం నిరంతరం నిత్యావసర ధరలను పెంచుతూ ప్రజల ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీస్తున్నారని దుయ్యబట్టారు. విధానాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ జన్నన్న అందించిన స్ఫూర్తితో ప్రజలందరూ ఉద్యమించాలని అందులోభాగమే ఈనెల 21న నకిరేకల్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి, బొంగరాల నర్సింహ్మా, పి.ఓ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, సత్తిరెడ్డి, ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బూరుగు సత్తయ్య, బొడ్డు సత్తయ్య, బండారు వెంకన్న, పోలె పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో 88.74 శాతం ఉత్తీర్ణులైన విద్యార్థులు

***తుంగతుర్తి 10 ప్రభాతవార్త***

మండలంలో పదవ తరగతి పరీక్షల్లో బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 88.74 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బోయిని లింగయ్య తెలిపారు. మండలంలో 551 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 489 మంది విద్యార్థులు పాసయ్యారని, 62 మంది విద్యార్థులు అను ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. మేరీ మదర్ పాఠశాలకు చెందిన విద్యార్థిని గుజ్జ సంజన 9.8, తెలంగాణ బిసి రెసిడెన్షియల్ బాలుర పాఠశాల విద్యార్థులు ఈశ్వర్, అమర్‌సింగ్, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని జ్యోతి 9.5 ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

# చీఫ్ మినిస్టర్స్ కప్-2023 క్రీడలలో పాల్గొనేందుకు ఆహ్వానం

***తుంగతుర్తి 10 ప్రభాతవార్త***

ఈ నెల 15వ తేది నుండి 17వ తేది వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించు చీఫ్ మినిస్టర్ కప్–2023 క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఔత్సాహికులైన క్రీడాకారులనుఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఓ బీమ్‌సింగ్ నాయక్ తెలిపారు. మండలంలోని క్రీడాకారులకు, క్రీడా ఔత్సాహికులకు (15–36) సంవత్సరాల వారు పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. పరుగు పందెం, కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రీడలలో పురుషులకు స్త్రీలకు వేరువేరుగా క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంస పత్రం, మెమెంటోతో పాటు జిల్లాస్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో జరుగు క్రీడాంశాలకు పంపనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులైన క్రీడాకారులు పురుషులు, స్త్రీలు వేర్వేరుగా మీ యొక్క టీం మరియు వ్యక్తిగత వివరాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వద్ద ఈ నెల 14 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. సెల్: 94408 35348 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మరియు ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

***నకిరేకల్, మే 10, ప్రభాతవార్త:***


నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల గ్రామ జూనియర్ కార్యదర్శులు మరియు ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు నిర్వహిస్తున్న ర్యాలీ మరియు శాంతియుత నిరవదిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పక్షాన కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని వారికి సంపూర్ణ మద్దుతు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ జూనియర్ కార్యదర్శులు మరియు ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులు తమను క్రమబద్ధీకరించాలని తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత 13రోజులుగా శాంతియుతంగా నిరవదిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మరి తిరిగి వారికే నోటీసులు ఇవ్వడం చాలా దుర్మార్గమైన చర్యని ఇప్పటికైనా ప్రభుత్వం వారి డిమాండ్లను తీర్చి వారిని క్రమబద్ధీకరించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీంద్రరెడ్డి, ఎండి



యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక నక్షత్, నల్లగొండ మహేష్, నల్లగొండ సాయి, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ కరపత్రం విడుదల

***నాగార్జునసాగర్, మే10, ప్రభాతవార్త:***



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఈనెల 12తేది నుండి 18వ తేది వరకు ఎంసికెఆర్ యువజన ఆర్కే ఆధ్వర్యంలో జరగనున్న నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాన్ని బుధవారం రోజు హిల్ కాలనీలో నందికొండ మున్సిపల్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామకృష్ణ, నాగ శిరీష మోహన్‌నాయక్, ఆదాస్ నాగరాణి విక్రమ్, రమావత్ మంగతా నాయక్, హీరేకర్ రమేష్‌జీ, అయిబ్, టోర్నమెంట్ నిర్వాహకులు సైదాచారి, భాస్కర్, శివకుమార్, వర్షిత్, సాయి, శివ, నహీద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాలలో టౌన్ ఫస్ట్ సాధించిన న్యూ విజన్ విద్యార్థులు

***నకిరేకల్, మే 10, ప్రభాతవార్త:***



2023 పదవ తరగతి ఫలితాల్లో నకిరేకల్ పట్టణంలో స్థానిక న్యూ విజన్ పాఠశాలకు చెందిన ఆర్ అంజలి 10/10 జిపిఏ సాధించి నకిరేకల్ టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి అశోక్ కుమార్ తెలియజేశారు. అలాగే దృవిత రెడ్డి 9.8 జిపిఏ అలాగే 25 మంది విద్యార్థులకు 9 కిపైగా జిపిఏ సాధించడం జరిగింది. అలాగే తమ పాఠశాలలోని మొత్తం 46 మంది విద్యార్థులకు గాను 46 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. నకిరేకల్ టౌన్‌ఫస్ట్ సాధించడం ద్వారా అకాడమిక్‌లో మరియు ఫౌండేషన్‌లో తామే నెంబర్ వన్ అని మరోసారి న్యూ విజన్ విద్యార్థులు మరియు యాజమాన్యం ఉపాధ్యాయులు నిరూపించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ తెలిపారు.

# 100శాతం ఫలితాలతో విజయకేతనం ఎగురవేసిన సాగర్ బిసి గురుకుల విద్యార్థులు

***నాగార్జునసాగర్, మే10, ప్రభాతవార్త:***




నాగార్జునసాగర్ మహాత్మాజ్యోతిబా పూలె తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతతో విజయకేతనం ఎగరవేశారు. విద్యార్థులు జిపిఏ 10 ఒకరు, 9.5 జిపిఎ 19, 9.0 జిపిఎ23 ఉత్తీర్ణతను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో ఉత్తీర్ణతలో 100శాతం సాధించినందుకు గర్వపడుతున్నామన్నారు. ఈ ఉత్తీర్ణత సాధించడానికి పాటుపడిన పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెత ప్రకారం చిన్ననాటి నుండి విద్యార్థులను అన్ని రకాల మెలకువలతో తీర్చిదిద్దడం ద్వారానే ఈ విజయం సాధించడానికి అవకాశం కలిసి వచ్చిందన్నారు. మహాత్మాజ్యోతిబా పూలె తెలంగాణ గురుకుల పాఠశాల ఉత్తీర్ణతలో రాబోయే పది కాలాలపాటు చిరస్థాయిగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటిపి హేమలత పాఠశాల సిబ్బంది పాఠశాల బోధనేతర సిబ్బంది పాల్గొని సంతోషం వెలుబుచ్చి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఈనెల 14న పబ్బతి అభయాంజనేయ స్వామి జయంతి

***నాగార్జునసాగర్, మే10, ప్రభాతవార్త:***

ఈనెల 14వ తేదిన ఆదివారము పైలాన్ కాలనీలో శ్రీపబ్బతి అభయాంజనేయస్వామి జయంతి ఉత్సవాలు దేవాలయంలో ఘనంగా జరుగనున్నాయని ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీర్వాదం పొందాలని అర్చకులు ఉప్పల శ్రీపాదశాస్త్రి తెలిపారు. స్వామివారి జయంతి రోజున తెల్లవారుజామునుండే ప్రత్యేక పూజలు కార్యక్రమాలు స్వామివారికి జరగనున్నాయని తెలిపారు. ఉదయం 10 గంటలకు గణపతి పూజ, పుణ్యాహావచనము,



అభిషేకము, సహస్రనామము పూజ, గోత్రనామర్చనలు జరుగును. కావున భక్తులు అందరూ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందగలరని అర్చకులు కోరారు. శ్రీ పబ్బతి అభయాంజనేయస్వామి సన్నిధి, కొత్త బ్రిడ్జిరోడ్, తాతరావు హోటల్ దగ్గర, పైలాన్ కాలనీ మరిన్నీ వివరాలకు ఆలయ అర్చకులు ఉప్పల శ్రీపాదుశాస్త్రి ఫోన్ నెంబరు 9441009215 సంప్రదించాలని కోరారు.

## ఆత్మకూరు మండలం ఎస్ఎస్సీ ఉత్తీర్ణత 42.52 శాతం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు (ఎం) మండలంలో 10వ తరగతి విద్యార్థులు బాలురు -109 మంది, బాలికలు -105 మంది మొత్తం 214 మంది విద్యార్థులు హాజరవ్వగా ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు బాలురు 34, 57 బాలికలు ఉత్తీర్ణత పొందారు. ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు (ఎం)కు చెందిన వై.సారికరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెర్లకు చెందిన ఏలూరి రజినీలు 9.0/ 10 జీపీఏకు సాధించారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో శివదుర్గాప్రసాద్, వంగపల్లి శివానీలు 8.7 జీపీఏ సాధించారు. తృతీయ స్థానంలో యం.కీర్తన, యం.హేమంత్, ఎన్.అమూల్యలు 8.5 జీపీఏ సాధించి నిలిచారని మండల విద్యాశాఖాధికారి వి.శ్రీధర్ తెలిపారు.

## 10 ఫలితాలలో సెయింట్ ఆన్స్ పాఠశాలకు ఫస్ట్ ర్యాంకు

మోత్కూరు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు మండల వ్యాప్తంగా ఫస్ట్ ర్యాంకు సాధించారని పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియజేశారు. పాఠశాలలో చదివిన విద్యార్థినిలు జేబ 9.7/10 జీపీఏ, సాంర 9.5/10 జీపీఏ మార్కులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పసల మరియన్న, కరస్పాండెంట్ పసల విజయ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను సత్కరించారు.

## ప్రాథమిక ఉన్నత పాఠశాలల భవనాల నిర్మాణ పనుల ప్రారంభం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ పోగుల ఆంజనేయులు, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్‌లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ భవనాలను టెండర్ ద్వారా ఎంపిక చేసిన కాంట్రాక్టర్లచే నిర్మాణ పనులను మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ పరిధిలో గల రాంశెట్టి పెల్లి అంగన్వాడీ కేంద్రం నూతన భవన పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, టీఎస్‌డబ్ల్యూ ఈఐడిసి, డిఈ శివకుమార్, డీఈ గిరిధర్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఓ.వెంకటేశ్వర్లు, ఏఈ తులసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొమిరెల్లి కమలమ్మకు ఘన నివాళి

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని దాసిరెడ్డిగూడెంకు చెందిన కొమిరెల్లి కమలమ్మ అనారోగ్యానికి గురై మంగళవారం రాత్రి మృతి చెందడంతో బుధవారం స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సురకంటి వెంకట్‌రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, సోలిపురం రాంరెడ్డి, మామిల్ల రత్నయ్య, మాద శంకర్, ఐటిపాముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తిని సన్మానించిన ఇస్మాయిల్‌పల్లి వాసులు

కట్టంగూర్, మే 10 ప్రభాతవార్త



బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు రెండో మోటారు ట్రయల్ రన్ విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని ఇస్మాయిల్‌పల్లికి చెందిన పలువురు గ్రామస్తులు బుధవారం నకిరేకల్ శాస నసభ్యులు చిరుమర్తి లింగయ్య నార్కట్‌పల్లి క్యాంపు కార్యాల

## పదవ తరగతి ఫలితాల్లో సాధన హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

భువనగిరి ప్రభాతవార్త:




పదవ తరగతి ఫలితాల్లో భువనగిరి పట్టణానికి చెందిన సాధన హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. గోస్కొండ కీర్తన 10 పాయింట్లు సాధించగా ఎస్.మనస్విని 9.7, ఏ.త్రినీల్‌రెడ్డి 9.5, ఎం.సౌమ్య 9.3 పాయింట్లు సాధించారు. విద్యార్థులు సాధించిన విజయం పట్ల పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి, ప్రన్సిపాల్ జిట్టా సంగీత ఆనంద వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కేక్ కట్ చేసి బాణాసంచ పేల్చి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఆనందాన్ని పంచుకున్నారు. 100% ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల యాజమాన్యం సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.రవి, అకాడమిక్ డైరెక్టర్ వెంకటరెడ్డి, సైన్స్ టీచర్ సిహెచ్.భవాని తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిందే

గుండాల ప్రభాతవార్త:



గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మెలో పాల్గొన్న కార్మికులకు సంఘీభావం తెలిపి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. 51 జీవోను రద్దు పరిచి మల్టీ పర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం చట్టం అమలు చేసి ప్రభుత్వం నేరుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు 10 లక్ష ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బూడిద రాములు, బత్తుల శ్రీను, రామకృష్ణ, మతిన్, భాను, మల్లయ్య, యాదయ్య, ఇంద్రమ్మ, అనిత, రేణుక, గంజి వెంకటేశం, శేఖర్, అయోధ్య ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : జడ్పీటిసి

కట్టంగూర్, మే 10 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నల్లకుంటబోళ్ళ గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీటిసి బలరామ్ ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ పేదలు కంటి సమస్యతో బాధపడవద్దన్న సంకల్పంతోనే సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి ప్రతి పల్లెకు, ప్రతిఇంటికి పరీక్షలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, సర్పంచి పొన్నబోయిన లింగమ్మశ్రీను, గ్రామశాఖ అధ్యక్షులు రామచంద్రు, రఘుపతి, పెద్ద లింగయ్య,బండి జానయ్య, అంతటి శ్రీనివాస్,రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులు, కొండల్ పాల్గొన్నారు.

## కట్టంగూర్ మండల పిఆర్‌టియూటిఎస్ నూతన కార్యవర్గం

కట్టంగూర్, మే 10 ప్రభాతవార్త



పిఆర్‌టియూ(టిఎస్) కట్టంగూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల గౌరవాధ్యక్షులు గుండగోని వీరుగౌడ్ తెలిపారు. ఈమేరకు ఆయన వివరాలను వెల్లడిస్తూ పిఆర్‌టియూ(టిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారెడ్డి అంజిరెడ్డి, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కృష్ణారెడ్డి, కొడిదల శంకర్‌ల సమక్షంలో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల కమిటీ నూతన అధ్యక్షులుగా కొండ శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల నారాయణ, గౌరవాధ్యక్షులుగా గుండగోని వీరుగౌడ్‌తోపాటు ఇతర మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు కొండ శంకర్‌గౌడ్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు, జిల్లా, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు.

వైడీడీ ఫోటో -1

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

గుండాల ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయం వద్ద గుండాల, పెద్దపడిశాల, వస్తా కొండూరు గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కోషన్ సభ్యులు ఎండి.ఖలీల్, మండల కో ఆప్షన్ సభ్యులు షర్ఫుద్దీన్‌ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోల్కొండ రాములు, ఎంపీటీసీ కుంచాల సుశీల, గుండాల గ్రామ సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, నాయకులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, మాదరబోయిన రాంమల్లు, అన్నెపర్తి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శులకు డెడ్ లైన్ పెట్టడం సరికాదు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగిన పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించాలని బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపుమేరకు స్థానిక అడ్డగూడూరు ఎంపీడీఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 ఏప్రిల్ నుండి వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్నారు. నోటిఫికేషన్ ప్రకారం వీరి ప్రొఫెషన్ కాలం ఏప్రిల్ 22కే పూర్తయింది. అయినా మరొక సంవత్సరం పెంచుతూ ప్రభుత్వం జీవో తీసుకువచ్చింది. ఈ గడువు కూడా 11 ఏప్రిల్ 2023తో ముగిస్తున్నది. తెలంగాణలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, వ్యవస్థ ఉండకూడదని మీరు వీరి నాలుగేళ్ల ప్రవేశం గడువు పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరం అని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని చేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ గ్రామాలకు అనేక వార్డులు కూడా వీరు తీసుకొచ్చారు. అలాగే స్థానిక సంస్థల్లో



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకమైనది. న్యాయమైన డిమాండ్లకు సానుకూలంగా స్పందించి వారి సమ్మెను కూడా విరమించేలాగా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీగా కోరుతున్నాం. ఏదైతే ప్రభుత్వం ప్రకటించినటువంటి డెడ్ లైన్ నిబంధనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు, కుతాటి నరేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్లుగా నిలచిన రఘునాధపురం విద్యార్థులు

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని రఘునాధపురం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాల్లో మొదటి, రెండు స్థానాలలో మండల టాపర్లుగా నిలిచారు. మచ్చ సిరి చందన 9.8 జీపీఏ, బోగ వైష్ణవి 9.7 జిపిఏలతో టాపర్లుగా స్థానం దక్కించుకున్నారు. రఘునాధపురం ఉన్నత పాఠశాలలో 63 మంది విద్యార్థులకు గాను 55 మంది ఉత్తీర్ణులు కాగా 87% ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 422 మంది 15 ఉన్నత పాఠశాలల నుండి పరీక్షకు హాజరు కాగా రఘునాధపురంకు ఉత్తమ ర్యాంకులు దక్కాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గాయం బాల్‌రెడ్డి ఉపాధ్యాయ బృందంను స్థానిక మండల ప్రతినిధులు, నాయకులు జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. గత 15 సంవత్సరాలుగా రఘునాధపురం ప్రభుత్వ పాఠశాల ఉత్తమ ఫలితాలను సాధిస్తూ జిల్లా స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు పొందడంతో పాటు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతూ స్థానాన్ని అలాగే కొనసాగించడం విశేషం.

## రాజాపేటలో 76% ఎస్ఎస్‌సిలో ఉత్తీర్ణత

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలో 2023 విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సి ఉత్తీర్ణత 76% నమోదయింది. బుధవారం ఫలితాలు వెల్లడించిన తర్వాత విద్యాశాఖ అధికారి జంగిటి కృష్ణ వివరాలు తెలిపారు. 12 ప్రభుత్వ పాఠశాలలు, రెండు ప్రైవేటు, ఒకటి గురుకుల పాఠశాల మొత్తం 15 పాఠశాలలో 422 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 330 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల స్థాయిలలో విద్యార్థినులే అధికంగా టాపర్‌లుగా నిలిచారు. నమిల ఉన్నత పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. రాజాపేట బాలుర ఉన్నత పాఠవాల 92 శాతం, బేగం నుట 89%, బొందుగుల 62%, చల్లూరు 85%, దూది వెంకటాపురం 85%, కుర్రారం 86%, పాముకుంట 69%, పారుపల్లి 88%, రఘునాధపురం 87%, రాజాపేట 64%, సింగారం 45%, మాంటిసోరి 79%, జకారియా 62%, గరుకుల 87% ఉత్తీర్ణత సాధించింది. టాపర్లుగా ఆయా పాఠశాలలో రాజపేట బాలికలలో హారిక 8 జీపీఏ, బేగంపేట ఉదయశ్రీ 8.5 జీపీఏ, బొందుగుల జాహ్నవి 9.2 జీపీఏ, చల్లూరు శ్రీవాణి 9 జీపీఏ, దూది వెంటాపురం శివప్రియ 9 జీపీఏ, కుర్రారం వల్లూరి శ్వేత 8.2 జిపిఏ, నమిల శివకుమార్ 8.3 జీపీఏ, పాముకుంట కాసిం 8.7 జీపీఏ, పారుపల్లి స్పందన 7.3 జీపీఏ, రఘునాధపురం సిరి చందన 9.8 జీపీఏ, రాజాపేట బాలురు గాడి పల్లి ఐశ్వర్య 9.2 జీపీఏ, సింగారం శివాని 7 జీపీఏ, మాంటిసోరి పెంట శ్రావణి 9.7, చలివేదుల అమృత హాసిని 9.7, ఎక్కల దేవి భువనేశ్వర్ భట్‌లు 9.7 జీపీఏ, జకారియా సుస్మిత 8.3 జీపీఏ, గురుకుల పాఠశాల శరన్ నాయక్ 9.5 జీపీఏలు సాధించారు.

## రేణిగుంట నుండి పాయాత్రగా కొండగట్టుకు

**-కోరిన కోర్కెలు తీరడంతో ఆరోసారి మాలవిరమణతో కొక్కొండ సిద్ధులు**

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని రేణిగుంట గ్రామానికి చెందిన హనుమాన్ మాల ధారణ భక్తులు కొక్కొండ సిద్ధులు, బొద్దుల శరత్‌లు బుధవారం పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరారు. ఉదయం రేణిగుంట గ్రామంలో ఆంజనేయ స్వామివారి వద్ద ప్రత్యేక పూజలు చేసి రాజాపేట మీదుగా పాదయాత్ర కొనసాగింది. ప్రతి సంవత్సరం కోరిన కోరికలు తీరడంతో ఆరోసారి తన పాదయాత్రను కొనసాగిస్తున్నట్లు కొక్కొండ సిద్ధులు తెలిపారు. రెండోసారి పాదయాత్రగా కొండగట్టుకు వెళ్తున్నట్లు మరో మలాధారణ భక్తుడు శరత్ చెప్పారు. ఈనెల 14వ తేదీ హనుమాన్ జయంతి రోజు కొండగట్టుకు చేరుకొని మాలవిరమణ చేసి స్వామి వారిని దర్శించుకుని దీక్ష పూర్తి చేయనున్నట్లు వారు చెప్పారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో సత్తా చాటిన గురుకుల పాఠశాల

రాజాపేట ప్రభాతవార్త:

ఎస్ఎస్‌సి 2023 ఫలితాలలో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, రాజాపేట విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. బుధవారం ప్రిన్సిపాల్ చారి వివరాలు తెలిపారు. పరీక్షకు హాజరైన 75 మంది విద్యార్థులకు 65 మంది అనగా 87% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. వీరిలో జి.చరణ్‌నాయక్ 9.5, టి.చక్రి 9.3, బి.మణిశంకర్ 9.2, ఏ.నిఖిల్ 9.2 జీపీఏ సాధించడం జరిగిందని వివరించారు. ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అందుఏకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల ప్రపధానోపాధ్యాయుడు సిహెచ్.నరసింహాచారి అభినందించారు.

## చల్లూరు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద తిరుగువారం పండుగ

రాజాపేట ప్రభాతవార్త:



మండంలోని చల్లూరు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద బుధవారం తిరుగువారం పండుగ సాంప్రదాయంగా నిర్వహించారు. గత బుధవారం సమ్మక్క సారలమ్మ గద్దెలను ప్రతిష్టించగా తిరుగువారం పండుగను గ్రామస్తులు, అన్ని కులాలకు చెందిన వారు పాల్గొని నిర్వహించారు. సర్పంచ్ వంచ వీరారెడ్డి, ఇతర గ్రామపెద్దలు, ప్రముఖులు, ఇతర ప్రతినిధులు, నాయకులు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. సమ్మక్క సారలమ్మలకు బోనాలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం సామూహికంగా భోజనాలు చేశారు. గ్రామప్రజలు, మండల ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మొక్కుకున్నారు

## పది ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలో బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక గాయత్రి పాఠశాల విద్యార్థిని శివనందినికి 9.8/10 మార్కులు, పవిత్రాత్మ పాఠశాల విద్యార్థినులు అనుషమాలిక 9.8 మార్కులు, సాయి వర్శిత 9.8 మార్కులు సాధించారు. స్థానిక డెల్టా పాఠశాలలో అక్షయ 9.8 మార్కులు సాధించారు. మండంలోని లోతుకుంట మోడల్ పాఠశాలలోని విద్యార్థి దుద్దారపు లింగస్వామి 9.7 మార్కులు సాధించినట్లు స్థానిక ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాలల ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

## ముస్లీంల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డికి వినతి

వలిగొండ ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ముస్లింలు తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో ఇందూరు విద్యా సంస్థల అధినేత రేపాక ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ముస్లింలకు షాదీఖాన నిర్మించాలని, ఈద్గా స్థలాలకు ప్రహరిగొడ నిర్మించాలని, ముస్లీంలకు శ్మశాన వాటిక నిర్మించాలని కోరడంతో ఏమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల్ పాషా, సమ్మద్, షరీఫ్, దాదా, హఫీజ్, ఆఫ్రోజ్, ఫక్రొద్దీన్, ముఝాఫర్, వలి, అజాం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎంపిడిఓ గీతారెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి మాట్లాడుతూ.. పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తామని, ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను చర్చలకు పిలిచి, వారి డిమాండ్లపై సానుకూలంగా స్పందించి సమ్మెను విరమింపజేయాలని అన్నారు. ప్రభుత్వం కార్యదర్శులకు నోటీసులు జారీ చేసి బెదిరింపు ధోరణికి పాల్పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్యూరి రామచందర్, గర్దాసు నరసింహ, ధ్యానబోయిన యాదగిరి, రేకల లక్ష్మీనారాయణ; దండం నర్సిరెడ్డి, తండా వెంకటేష్, జరుగుమల్ల శ్రీకాంత్, చేగురి మల్లయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని బేగంపేట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పంప కరుణాకర్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లాగల శ్రీలత, మాజీ ఎంపిటిసి భోగ హరినాధ్, మూల బలరాం, తోట మల్లేశం, డాక్టర్లు భరత్‌కుమార్, శ్రీకాంత్, పిఎంఓ ప్రతిభా భారతి, హెల్త్ సూపర్వైజర్ మంజులత, బీబీఓ మంజులత, ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్లు పెంట లక్ష్మి, బిచ్చల బాలలక్ష్మి, వలిమెల బాలలక్ష్మి పాల్గొన్నారు.

## తాటి కోల్ గ్రామ శివారులో చిరుతపులి కలకలం

### ...బయాందోళనలో ప్రజలు

దేవరకొండ,10మే,(ప్రభాతవార్త):



అడవులు తగ్గిపోవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి అడుగు పెడుతున్నాయి. ఆహారంకోసం ,దాహం తీర్చుకోవడంకోసమో వన్యప్రాణులు జనారణ్యంలోకి వస్తున్నాయి. మండలంలోని తాటికోల్ గ్రామ పంచాయితి శివారులో గొల్లపల్లి వద్ద మంగళవారం సాయంత్రం చిరుతపులి సంచారం కలకలం రేపింది.వేరుశనగ వంట కోస్తున్న రైతులు చిరుతను చూసి ఒక్కసారిగా భయాందోళనతో గుండెఆగినంత పని అయ్యిందని రైతులు తెలిపారు. చిరుత రైతులను ఏమీ చేయకుండా పక్కనే ఉన్న 5ఎకరాల అటవిభూమిలో దట్టంగా ఉన్న చెట్లలోకి వెళ్లినట్లు రైతులు, కూలీలు తెలిపారు. వ్యవసాయ పనులుచేసుకోవడానికి వెళ్లాలంటే భయంగా ఉందని అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుని పులి జాడ కనిపెట్టాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

## ఉప సర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాసం

శాలిగౌరారం 10 (ప్రభాతవార్త)

ఉప సర్పంచ్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మాణం బుధవారం నెగ్గింది. శాలిగౌరారం మండలం జాలోనిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఆర్డిఓ జయచంద్రారెడ్డి సమక్షంలో గ్రామ సర్పంచ్ ఖాసింబీ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. గతంలో ఉప సర్పంచ్ కదారి మాధవిపై అవిశ్వాస ప్రవేశపెడితే ప్రైవేట్ ప్రకటిస్తూ సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు బుధవారం ఆర్డిఓ సమక్షంలో ఉప సర్పంచ్ కదారి మాధవిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సర్పంచ్‌తో పాటు ఏడు వార్డు సభ్యులు హాజరుకాగా ఉప సర్పంచ్ కదారి మాధవి వార్డు సభ్యురాలు హుస్సేన్ బీ గైర్హాజరయ్యారు. ఉప సర్పంచ్ కదారి మాధవిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం గురించి అధికారులు వార్డు సభ్యులకు వివరించారు. అందులో ఉప సర్పంచ్ పదవి నుండి కదారి మాధవిని



తొలగించాలని ఏడుగురు వార్డు సభ్యులు తీర్మానం చేస్తూ చేతులు పైకి ఎత్తారు. మెజార్టీ సభ్యులు తీర్మానం మేరకు ఉప సర్పంచ్‌గా కొనసాగించిన కదారి మాధవిని పదవి నుంచి తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామ సభ్యుల తీర్మాన అంశాలను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఆర్డిఓ తెలిపారు. నూతన ఉప సర్పంచ్ ఎన్నికల కోసం మరో తేది ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ లక్ష్మయ్య, ఎంపిఓ సుధాకర్ పాల్గొన్నారు.

## కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

శాలిగౌరారం 10 (ప్రభాతవార్త)

ఐకెపి కొనేగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వేగవంతం చేయాలని ఆర్‌డిఓ జయచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటాలైన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లు దగ్గర కూడా తొందరగా దిగుమతి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఐదు రోజుల్లో మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వల్లాల గ్రామంలోని సాయి బాలాజీ రైస్ మిల్లును సందర్శించడం జరిగింది. అక్కడ యజమాన్యంతో మాట్లాడి త్వరితగతిన



అన్‌లోడింగ్ పద్దతిని పూర్తి చేయాలని తెలియజేశారు. అంతే కాకుండా లారీల కొరత ఉండడంతో అక్కడ రైతులతో మాట్లాడి ట్రాక్టర్లను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపిఎం జానకి, పిఏసిఎస్ ఇన్‌చార్జి సురేష్, ఆర్ఐ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

నిడమనూరు, మే 10 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను బుధవారం జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై వె ంటనే స్పందిస్తూ భాదితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేసులను త్వరితగతిన పూర్తి చేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలన్నారు. ఆమె వెంట మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, హాలియా




సీఐ గాంధీనాయక్, నిడమనూరు ఎస్ఐ శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

నిడమనూరు, మే 10 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు నేడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో 89 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై నూరు శాతం ఫలితాలు సాధించారు. ఇప్పటి వరకు 8 బ్యాచ్‌లు పదవ తరగతి పూర్తి చేసుకోగా వరుసగా ఐదవసారి నూరు శాతం ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత తెలిపారు. పాఠశాలకు చెందిన సుంకోజు అ క్షిత 9.8, కొండోజు ప్రసన్న 9.8, వేదశ్రీ 9.7, అలేఖ్య 9.7, నందిని 9.7 జీపీఏ సాధించారు. 12 మంది విద్యార్థులు 9.5 జీపీఎ, 12 మంది విద్యార్థులు 9.3 జీపీఎ, 8 మంది విద్యార్థులు 9.2 జీపీఎ, ఏడుగురు విద్యార్థులు 9 జీపీఎ సాధించారు. 44 మంది విద్యార్థులు 9 జీపీఎ కంటే ఎక్కువ సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె అభినందించారు.

## పల్లె రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన నారబోయిన రవి ముదిరాజ్

మునుగోడు, మే 10 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాసాబ్ ట్యాంకు సంక్షేమ భవన్‌లో రవికుమార్‌ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ప్రజలు, గీత కార్మికులకు ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## పది ఫలితాల్లో మెరిసిన మాడ్గులపల్లి జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థి 10/10జిపిఎ సాధించిన సాయి

### ముందంజలో చెర్వుపల్లి, వెనుకబడిన తోపుచర్ల

మాడ్గులపల్లి, మే 10 (ప్రభాతవార్త)

బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభను చూపారు. మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన పి.సాయి 10/10జిపిఎ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అదే పాఠశాలకు చెందిన ఇ.త్రిష 9.5 జిపిఎతో ద్వితీయ స్థానంలో నిలవలగా చెర్వుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.గణేష్ 9.2జిపిఎ తృతీయ స్థానంలో నిలిచాడు. మండల వ్యాప్తంగా 196మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో 155మంది ఉత్తీర్ణత సాధించగా 39మంది ఫెయిల్ అయ్యారు. మండల వ్యాప్తంగా 79శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఉత్తీర్ణతలో మండలంలోని చెర్వుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూటికి నూరుశాతం ఫలితాలు సాధించి ముందంజలో ఉండగా తోపుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 12మంది విద్యార్థులకు గాను కేవలం 5గురు మాత్రమే ఉత్తీర్ణత సాధించగా 7గురు ఫెయిల్ కావడంతో 41.66శాతం ఉత్తీర్ణతతో వెనుకంజలో నిలిచింది.

## ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

నార్కట్‌పల్లి, మే 10 (ప్రభాతవార్త)

మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామంలో ఈ నెల 12 నుండి 14 వరకు శ్రీ గణపతి , నవగ్రహ సహిత శ్రీశ్రీ సీతారామాచంద్ర స్వామి, యంత్ర విగ్రహ స్థిర ప్రతిష్ఠా మహోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామస్తులు, మండల వాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో కోరారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### మండల వ్యాప్తంగా 163మంది ఉత్తీర్ణత, 96మంది ఫెయిల్

వేములపల్లి, మే 10 (ప్రభాతవార్త)

బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటి సత్తాచూపారు. వేములపల్లి మండల వ్యాప్తంగా తెలుగు మీడియంలో 107, ఇంగ్లీష్ మీడియంలో 154మంది విద్యార్థులు హాజరయాయరు. వీరిలో తెలుగు మీడియంలో 75మంది , ఇంగ్లీస్ మీడియంలో 88మంది మొత్తం 163మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా తెలుగు మీడియంలో 32మంది, ఇంగ్లీష్ మీడియంలో 66మంది, మొత్తం 98మంది విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగింది. తెలుగు మీడియంలో మండలంలోని ఆమనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కోల ప్రియాంక 8.3జిపిఎ సాధించి మండల టాపర్‌గా నిలవగా, రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన పురాణపు పాలయ్య 8.2జిపిఎతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఇంగ్లీష్ మీడియంలో రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అలగుంట్ల శ్రీవాణి 9.2జిపిఎ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. కుక్కడం కెజిబివికి చెందిన వి.మనీషా 8.7 జిపిఎతో ద్వితీయ స్థానంలో నిలిచింది. మండల వ్యాప్తంగా తెలుగు మీడియంలో 70శాతం, ఇంగ్లీష్ మీడియంలో 56.77శాతం ఉత్తీర్ణత నమోదైంది.

## సత్తాచాటిన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలు



చౌటుప్పల్, మే 10 (ప్రభాతవార్త)

చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థినీలు ఎస్సెస్సీ వార్షిక ఫలితాల్లో సత్తా చాటారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో పాఠశాలలోని 82 మంది విద్యార్థినీలకు 82 మంది ప్రతిభ కనపర్చి ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఏడుగురు 10 జిపిఎతో ఉత్తమ ప్రతిభ కనపర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజమ్మ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలను ఆమె అభినందించారు. అదే విధంగా చౌటుప్పల్ మండలంలోని 16 జెడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 462 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరు కాగా 309 మంది ఉత్తీర్ణత సాధించి 66.88 ఉతీ ్ణర్ణత శాతం సాధించినట్లు ఇంచార్జీ ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు.

# ప్రజల తిరుగుబాటుతో వెలుగులోకి వచ్చిన రేషన్ డీలర్ బాగోతం

## అధికారుల కనుసైగల్లోనే అక్రమాలు జరుగుతున్నట్లు ప్రజల ఆరోపణ

నూతనకల్ 10 (ప్రభాతవార్త)

ప్రజా పంపిణీ వ్యవస్థ డీలర్ల పాలిట బంగారు బాతుగా మారింది. ప్రజలకు ఒకవైపు పంపిణీ చేస్తూనే తక్కువ తూకం పేరుతో ప్రజల నుండి తిరిగి బియ్యాన్ని తీసుకోని అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్ సంఘటన బుధవారం మండల పరిధిలోని యడవెల్లిలో అధికారుల తనిఖీలో వెలుగు చూసింది. బాధితులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎడవెల్లి గ్రామానికి చెందిన ప్రజా పంపిణీ రేషన్ డీలర్ తిరుమలయ్య గ్రామంలోని నిరుపేదలకు, వితంతువులకు, అంత్యోదయ కార్డు దారులకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యం 43 క్వింటాల పై చిలుకు బియ్యం మొత్తంను పంపిణీ చేయాల్సి ఉండగా కార్డు దారునికి ఒక్కొక్కరికి 6 కేజీల బియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా అంతర్జాలంలో మాత్రం ఉన్నది ఉన్నట్లుగా నమోదు చేసుకోని తూకం వేసిన అనంతరం ఒక్కో కార్డు దారుని 6 కేజీల బియ్యం నుండి ఒక కేజీ బియ్యాన్ని వాపసు తీసుకుంటున్నట్లు లబ్ధిదారులు తెలిపారు. లబ్ధిదారులు ఇదేంటని ప్రశ్నించగా నాకు రావాల్సిన బియ్యం తక్కువగా వచ్చాయని అందుకే వాపసు తీసుకుంటున్నట్లు డీలర్ తెలపడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా వారి నుండి వసూలు చేసిన బియ్యాన్ని ప్రైవేట్ దుకాణదారులకు 2 నుండి 3 వేల రూపాయలకు అమ్ముకోని ఆ డీలర్ సొమ్ము చేసుకుంటున్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. అధికారులకు గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు సివిల్ సప్లై ఆర్ఐ హసన్ మహ్మద్ గ్రామానికి వచ్చి విచారణ నిర్వహించారు. ఈ విచారణలో గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు వాస్తవమేనని రుజువైనట్లు వారు తెలిపారు. అనంతరం డీలర్‌ను విచారించగా ఇచ్చిన 6 కేజీల బియ్యం నుండి కేజీ బియ్యం వాపస్ తీసుకున్నట్లు డీలర్ అంగీకరించారు.



**తిలా పాపం తలా పిడికెడు :**

ఎడవెల్లి గ్రామంలో డీలర్ మాదిరిగానే ఆయా గ్రామాలలోని డీలర్లు అవకతవకలకు పాల్పడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్కువ రేట్లకు బియ్యాన్ని లబ్దిదారుల నుండి కొనుగోలు చేసి బయట దుకాణాలలో ఎక్కువ రేట్లకు విక్రయిస్తూ ధనార్జనకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రేషన్ దుకాణాల్లో ఇలాంటి తంతులు జరుగుతున్నట్లు అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ చేతివాటంతో అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**రేషన్ డీలర్ అవినీతికి పాల్పడింది వాస్తవమే : సివిల్ సప్లై ఆర్ఐ హసన్ మహమ్మద్**

ఎడవెల్లి గ్రామ రేషన్ డీలర్ తిరుమలయ్యపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించిన సివిల్ సప్లై అధికారిని వివరణ కోరగా రేషన్ డీలర్ అవినీతికి పాల్పడింది వాస్తవమేనని లబ్దిదారుల నుండి ఇచ్చిన 6 కేజీల బియ్యం నుండి ఒక కేజీ బియ్యం వాపస్ తీసుకోవడం వాస్తవమేనని రుజువైనట్లు తెలిపారు. ఈ నివేదికలను ఉన్నతాధికారులకు తెలియపరిచి అవకతవకలకు పాల్పడిన రేషన్ డీలర్‌పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# నేర జీవితాన్ని వీడి కొత్త జీవితంలోకి అడుగు వేయండి

## -సత్ప్రవర్తనతో జీవించే వారికి పోలీస్ సహకారం ఉంటుంది

## -10 ఏళ్ల వరకు ఇటువంటి నేరాలకు పాల్పడిన వారి మీద క్రైమ్ సీట్లు తొలగిస్తాం

## రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్

భువనగిరి (ప్రభాతవార్త):

మార్పు కోసం ముందడుగు పేరుతో నేరచరిత్రగల వారిలో మార్పు కోసం బుధవారం సిసిఎస్ భువనగిరి పోలీస్ శాఖ వైఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సదస్సు ను నిర్వహించారు. రాచకొండ డీసీపీ క్రైమ్స్ మధుకర్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు సుమారు 400ల మంది నేరచరిత్ర గలవారు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సదస్సులో రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఐపీఎస్ ప్రసంగిస్తూ గతంలో నేరాలకు పాల్పడిన వారు నేరములు వీడి ప్రస్తుత సమాజంతో నవజీవనాన్ని గడుపుతూ హుందాగా జీవించాల్సిన అవసరాన్ని చెప్పారు. పాత నేరస్తులతో మార్పు తీసుకురావడానికి సిసిఎస్ పోలీస్ వారు చేస్తున్న ఈ ప్రయత్నం ఎంతోఓ అభినందనీయం అని, ఈ కార్యక్రమం ద్వారా పాత నేరస్తులు పరివర్తన చెంది నూతన



జీవితం మొదలు పెట్టడానికి అవకాశం ఉంటుందని, వారు కొత్త జీవితము మొదలు పెట్టడానికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఇటువంటి గొప్ప ప్రయత్నం మొదలు పెట్టిన క్రైమ్ డీసీపీ మధుకర్ స్వామిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. నేరస్తులు తొందరపాటులో నేరాలు చేసినా సరే తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. గతాన్ని





మరిచిపోయి మారిన మనసుతో ముందడుగు వేయాలని, అందులో వారి కుటుంబ పాత్ర చాలా ముఖ్యమని పేర్కొన్నారు. జైలులో గడిపే వారికంటే నేరాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పౌరులుగా ఉండే వారికి కుటుంబంతో సంతోషంగా గడిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సదస్సుకు హాజరైన పాత నేరస్తులు పోలీస్ శాఖ వారు తమలో మార్పు కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంపై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మధుకర్ స్వామి, డీసీపీ యాదాద్రి రాజేష్‌చంద్ర ఐపీఎస్, అదనపు డీసీపీ క్రైమ్ లక్ష్మి, ఏసీపీ వెంకటరెడ్డి, నర్సింహరెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, లా అండ్ ఆర్డర్ భువనగిరి జిల్లా సీఐలు, ఎస్ఐలు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, గ్రీన్ ల్యాండ్ చైర్మన్, డాక్టర్ విద్యా భూషణ్, లక్ష్మీకుమారి, రాజ్‌కుమార్, రఘునాథరెడ్డి, భువనగిరి ఇన్స్పెక్టర్ సైదయ్య, ఇన్స్పెక్టర్ దేవేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మే 10 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయ పాఠశాల విజయ కేతనం

సూర్యాపేట, మే 10, (ప్రభాతవార్త):



జిల్లా కేంద్రంలోని జయ స్కూల్స్ పదో తరగతి ఫలితాల్లో విజయ ఢంకా మోగించింది. 10/10 ను 47 మంది విద్యార్థులు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. జయ పాఠశాల నుండి 10 వ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 283 మంది విద్యార్థులలో 47 మంది విద్యార్థులు 10 సీజీపీఏ సాధించారు. 41 మంది 9.8 సీజీపీఏ, 27 మంది 9.7 సీజీపీఏ, 31 మంది 9.5 సీజీపీఏతో మొత్తం 217 మంది విద్యార్థులు 9 లేదా అంతకంటే ఎక్కువ సీజీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. ప్రతిభను కనబరచిన విద్యార్థినీ విద్యార్థులకు, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కి సహకార అందించిన తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ డైరెక్టర్లు బింగి, జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

# పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి

హాలియా, (ప్రభాతవార్త). మే 10:

పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు ఆదేశించారు. బుధవారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని హాలియా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు గురించి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటుల ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని, కేసులను త్వరితగతిని పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పని చేయాలన్నారు. ఎండా కాలంలో ఎక్కువగా దొంగతనాలు జరిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని, ప్రమాదాల నివారణ కొరకు ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు , ఓవర్ స్పీడ్ పరిమితికి మించి ప్రయాణించే వాహనాలపైన స్పెషల్ డ్రైవర్లు నిర్వహిస్తూ ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతా , ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కల్పించాలని తెలియజేశారు. డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి అపదలో ఉనననటన వారిని తక్షణమే ఆదుకోవాలని తెలిపారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందని నమ్మకం , భరోసా కల్పించాలని పోలీస్ ఉన్నతాధికారులకు, సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ వెంకగిరి, హాలియా సీఐ గాంధీనాయక్, ఎస్.ఐ. క్రాంతికుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.